ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 25.01.2026 | సంపుటి :12 సంచిక : 186 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## సైట్ విజిట్ నిబంధన
# కొత్తది కాదు



### 2018లో కోలిండియానే పెట్టింది
### సింగరేణి 2014 నుంచి ఇప్పటి వరకు అన్ని టెండర్లపై విచారణకు సిద్ధం

- సంస్థపై దుష్ప్రచారం చేస్తూ కట్టుకథలు అల్లుతున్నారు
- ఎవరి ప్రయోజనం కోసం..ఎవరు చేస్తున్నారు?
- ఒకరు కథనం..మరోకరు లేఖ...ఇంకొకరు విచారణ
- వీరికి ఉన్న సంబంధం ఏమిటో ప్రజలకు తెలియాలి
- సింగరేణిపై కిషన్ రెడ్డి విచారణను స్వాగతిస్తున్నాం
- అన్ని వ్యవహారాలపై విచారణ జరగాలి
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి):సింగరేణి పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. సింగరేణి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా కొందరు రాతలు రాస్తున్నారని, ఈ నినాదాల వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి? అంటూ ప్రశ్నలు సంధించారు. అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థపై నిందలు మోపుతూ, కార్మికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీ స్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహించారు. శనివారం నాడు ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిపై కట్టుకథలు ప్రచారం చేస్తు న్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై కావాలనే దుష్ప్రచారం చేస్తు న్నారని అన్నారు. 'ఒకరు కథనం రాశారు, మరొకరు లేఖ రాశారు, ఇంకొకరు విచారణకు ఆదేశించారు, ఈ ముగ్గురికీ ఉన్న సంబంధం ఏంటి' అని డి ప్యూటీ సీఎం ప్రశ్నించారు. సింగరేణి అటానమస్ సంస్థ అని, అన్ని నిర్ణయా లు వారే తీసుకుంటారని భట్టి తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రావడం, విచారణ జరిపించడాన్న స్వాగతిస్తున్నామని చెప్పారు. సింగరేణిలో తాను వచ్చాకే సైట్ విజిట్ నిబంధన వచ్చిందని ప్రచారం చేస్తున్నారని, నిజాలు బయటకు రావాలని,

మిగతా 2లో..

## నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ
రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు

2లో..

### టెండర్లు రద్దు చేయడమంటే..
## అవినీతి జరిగినట్లే
అసలు విషయాలు భట్టి ఎందుకు దాస్తున్నారు?: హరీశ్

## టీ హబ్‌ను స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలి : సీఎం రేవంత్



- ఇందులో ఇతర ప్రభుత్వ కారాల్యయాలు ఉండకూడదు
- అలాంటి ఆలోచనలుంటే విరమించుకోవాలి
- అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్(జనంసాక్షి):టీ హబ్‌ను స్టార్టప్ కేంద్రంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తలపై సీఎం వెంటనే స్పందించారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఫోన్ చేసి మాట్లాడారు. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను అందుబాటులో

మిగతా 2లో..

### 'ధరణి'ని అడ్డం పెట్టుకున్న భూకబ్జాకోరులను
# వదిలిపెట్టం

### అందరి బాగోతాలను బయటపెడతాం
### ఫోరెన్సిక్ ఆడిట్‌తో సిద్దిపేట, సిరిసిల్లల్లో అక్రమాల గుర్తింపు

- త్వరలో 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్.. పోర్టల్ లొసుగుల వల్లే అక్రమాలు
- ధరణి పోర్టల్ అక్రమాలపై ఉన్నతస్థాయి కమిటీ నివేదిక: మంత్రి పొంగులేటి



హైదరాబాద్(జనంసాక్షి):ధరణి పోర్టల్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొట్టినవారిని, రిజిస్ట్రేషన్‌ల చలానా సొమ్మును కాజేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెటుకొని గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రభుత్వ భూములను కాజేశారని, దీనిపై సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థతో పైలట్ కింద ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనేక అవినీతి అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక నివేదికలో స్పష్టమైందని ఆయన తెలిపారు. ఈ ఫోరెన్సిక్ నివేదికను పరిశీలించిన తర్వాత మిగిలిన 31 జిల్లాల్లో కూడా ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని ప్రకటించారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని అక్రమాలకు పాల్పడిన సంఘటనలపై ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. విచారణలో ఎదురైన అంశాలు,ఎవరి పాత్ర ఎంత? తెరవెనుక ఎవరైనా ఉన్నారా? రెవెన్యూ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? వంటి

మిగతా 2లో..



### చిన్నారులు, దివ్యాంగులు తప్పిపోతే..
## రిస్ట్ బ్యాండ్ అప్పగిస్తుంది

- ఆసియా ఖండంలో అతిపెద్ద జాతరలో పోలీసుల సరికొత్త పథకం
- డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా సీటీఎంఎస్ ప్రారంభం

హైదరాబాద్(జనంసాక్షి):ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరలో భక్తుల వెంట వచ్చే చిన్న పిల్లలు, దివ్యాంగులు ఒకవేళ తప్పిపోతే వారి ఆచూకీని తక్షణమే కనిపెట్టి, సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు 'చిల్డ్రన్ ట్రాకింగ్ అండ్ మానిటరింగ్ సిస్టమ్' (సిటిఎంఎస్)

మిగతా 2లో..

### ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటీ?

- అలా అయితే అసలు దోషులెవరు?
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయి
- కేసీఆర్, కేటీఆర్ నా ఛాలెంజ్‌కు సిద్ధమా?
- కేంద్రమంత్రి బండి సంజయ్ సవాల్

2లో..

## బండికి కేటీఆర్ లీగల్ నోటీసులు



- తనపై డ్రగ్స్ ఆరోపణలు చేసిన అర్వింద్‌కూ..
- ఇరువురూ ఐదు రోజుల్లోపు స్పందించకుంటే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరిక

హైదరాబాద్(జనంసాక్షి): కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీ అర్వింద్‌కు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తనపై చేసిన ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదు రోజుల్లోపు స్పందించకుంటే చట్టప్రకారం చర్యలు తప్పవని పేర్కొన్నారు. నోటీసులకు స్పందించకుంటే సివిల్, క్రిమినల్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తాను డ్రగ్స్ తీసుకున్నట్లు అర్వింద్ వ్యాఖ్యలు, ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు సంజయ్ చేసిన ఆరోపణలు ఆక్షేపనీయమని కేటీఆర్ పేర్కొన్నారు.

## నాంపల్లిలో భారీ ప్రమాదం

- ఫర్నిచర్ దుకాణంలో చెలరేగిన మంటలు
- ఘటనా స్థలంలో చిక్కుకున్న ఆరుగురు
- కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్
- సెల్లార్‌లో ఫర్నీచర్ స్టాక్ నిల్వలు
- అందుకే మంటలు ఆర్పడానికి ఇబ్బందులు: ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ మాన్

2లో..



## గంజాయి గ్యాంగ్ ఘాతుకం
ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టిన దుండగులు

2లో..

### బెంగాల్‌లో 'సర్'పై ఎందుకంత తొందర?
నోబెల్ గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్

## భారత్-ఇరాన్ బంధం బలమైనది

- వందల ఏళ్లుగా కొనసాగుతూ వస్తోంది
- అంతర్జాతీయ సంస్థలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి: ఇరాన్


టెహ్రాన్(జనంసాక్షి):భారత్-ఇరాన్‌ల మధ్య బంధం వందల ఏళ్ల నాటిదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ భారత ప్రతినిధి అబ్దుల్ మాజిద్ హకీమ్ ఇలాహీ పేర్కొన్నారు. భారత్ భాగస్వామిగా ఉన్న చాబహార్ పోర్టు పురోగతిపై పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఇరాన్‌పై ఆంక్షలు విధించడమేకాకుండా అణు కేంద్రాలపై నిఘా పెట్టిన కొన్ని

మిగతా 2లో..



## భారత్‌పై 25 శాతం సుంకాలు తగ్గొచ్చు!

### అమెరికా మంత్రి హింట్



వాషింగ్టన్(జనంసాక్షి):భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ సూచనప్రాయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అదనపు సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమెరికాకు భారత ఎగుమతులపై 50 శాతం సుంకాలు అమలవుతున్నాయి. స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.."రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకాలు విధించాం. అయితే రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించుకుంది. అది భారీ విజయం. ఇప్పటికీ టారిఫ్‌లు అమల్లో ఉన్నాయి. వాటిని తొలగించడానికి ఒక మార్గం ఉందని నేను అనుకుంటున్నాను" అని సుంకాల తొలగింపు

మిగతా 2లో..

## సంస్కరణల దేశంగా భారత్ ఎదుగుతోంది

### రోజ్‌గార్ మేళాలో మోదీ



న్యూఢిల్లీ(జనంసాక్షి):సంస్కరణల దేశంగా భారత్ ఎదుగుతోందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఇందుకోసం పలు దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటోందన్నారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం పలు అవకాశాలు సృష్టిస్తోందన్నారు. రోజ్‌గార్ మేళా సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను

మిగతా 2లో..

## ఈసీ 'ఓటు చోరీ'లో భాగస్వామి

- ఎస్ఐఆర్ అంటే ఓట్ల ఏరివేతే
- బీజేపీ ఓడిపోయే చోట ఓటర్లు మాయం
- ఒకే వ్యక్తి పేరుతో వేల అభ్యంతరాలు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

2లో..






## నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

హైదరాబాద్(జనంసాక్షి):నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందం ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు సేకరిస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది. కాగా.. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటించి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

## టెండర్లు రద్దు చేయడమంటే.. అవినీతి జరిగినట్లే

హైదరాబాద్(జనంసాక్షి):బొగ్గు కుంభకోణం విషయంలో అవినీతి ఆరోపణలు రావడంతో నైనీ టెండర్ రద్దు చేశారంటే, స్కాం జరిగినట్లేనని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు.నైనీ వ్యవహారంలో మంత్రి భట్టి మసిబూసి మారేడు కాయ చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో సోలార్ స్కాం చేసిన ఆరోపణలపై మౌనం ఎందుకు వహిస్తున్నారని ఆరోపించారు. శనివారం హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతానని విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక, విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనమని, అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేసారు. నేను సూటిగా అడుగుతున్నా. ఏ స్కాం జరగకుంటే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు? నిన్న బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్క మాట కూడా ప్రెస్ మీట్ లో మాట్లాడలేదని నిలదీశారు. నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు? సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను బిఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్దాలు అయిపోవు. జరిగిన స్కాంలు, స్కీంలుగా మారిపోవని స్పష్టం చేశారు. సైట్ విజిట్ నిబంధనను 2018లోనే మొదలైందని చెప్పి, దానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉదాహరణలుగా చెప్పి ఏం చెప్పదలుచుకున్నారు? అది తప్పు కాకుంటే నైనీ ఎందుకు రద్దు చేసినట్లు? ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలో కూడా అమలు చేసామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలని అన్నారు. భట్టి గారూ. మీరంటే నాకు చాలా గౌరవం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జీ లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సీబీఐ మాత్రమే చేయగలవు అన్న ఉద్దేశ్యంతోనే లేఖ రాసాను. మీరు నిజంగా రేవంత్ రెడ్డి, అతని బావమరిది కుంభకోణం మీద నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తాను అని హామీ ఇస్తే మీకూ లేఖ రాయడానికి సిద్ధమని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
**ప్రాథమిక ప్రకటన**
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, పురపాలక పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖ వారి మెమో నెంబర్ 5622/పిఎల్‌జి.ఐ(2)/2019, తేది 13.06.2019 చూడుము)

గెజిట్ నెం.09/2026 తేది:24-01-2026
జిల్లా కలెక్టర్ ఫైల్ నెం.బి/46/2025 తేది:19-01-2026
ఫైల్ నెం. బి/102/2025 తేది:14-01-2026

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో విస్తీర్ణం 63 గజముల భూమి ప్రజా ప్రయోజనార్థము లింక్ రోడ్డు నిర్మాణములో భాగముగా రోడ్డు కోసం దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ఇట్టి భూసేకరణ గూర్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, పురపాలక పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖ వారి మెమో నెంబర్ 5622/పిఎల్‌జి.ఐ(2)/2019, తేది 13.06.2019 ప్రకారము భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం, (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (నెం.21/2017)లోని సెక్షన్ 10ఏ (ఇ) ప్రకారము చాప్టర్ III ఏ ప్రకారము ఈ ప్రాజెక్టు జరుపు భూసేకరణకు చాప్టర్ IIలోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక, చాప్టర్ III లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములను మినహాయించనైనది. కావున ఈ క్రింది యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో విస్తీర్ణం 63 గజాల భూమి యొక్క వివరములు ఈ క్రింది చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూల్
గ్రామం: భువనగిరి మండలం: భువనగిరి
జిల్లా:యాదాద్రి భువనగిరి

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | యాజ మాన్య రకము | భూమి రకము | సేక రించు విస్తీర్ణం | పట్టాదారు పేరు | అనుభవ దారు పేరు | [illegible] |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 8 | 10 |
| 1 | గ్రామ కంఠం | - | - | 63 గజములు | గట్టు అన సూర్య భర్త వెంకటయ్య | గట్టు అన సూర్య భర్త వెంకటయ్య | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పనివేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు రాజస్వ మండలాధికారి, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, రాజస్వ మండలాధికారి, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టదానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు / తాకట్టు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 60 (అరవై) దినముల లోపు జిల్లా కలెక్టరు / అధీకృత అధికారి గారికి వారి అభ్యంతములు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

| సం/- | సం/- | సం/- |
|---|---|---|
| భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండలాధికారి భువనగిరి | అదనపు కలెక్టర్ (రెవిన్యూ) యాదాద్రి భువనగిరి | జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి |

DIPR RO.No.1080/LA/PP/Advt/Pub/2025-26

# సైట్ విజిట్ నిబంధన కొత్తది కాదు

ప్రజలకు తెలియాలని చెప్పుకొచ్చారు. 2018లోనే సైట్ విజిట్ నిబంధనను కోల్ ఇండియా తీసుకొచ్చిందని, 2021లో ఎన్ఎండీసీ కూడా అమలు చేసిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 2023లో సింగరేణిలోనూ సైట్ విజిట్ కండీషన్ అమల్లోకి వచ్చిందని, సీఎంపీడీఐ డాక్యుమెంట్‌లో సైట్ విజిట్ తప్పనిసరని ఉందని చెప్పారు. 2018, 2021లో డిప్యూటీ సీఎం భట్టి లేడని, కాంగ్రెస్ లేదని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు కేంద్ర, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ అమలు చేస్తున్నాయన్నారు. రైల్వే, హిందుస్థాన్ కాపర్స్, గుజరాత్ ఇండస్ట్రీస్ పవర్ కంపెనీ, మహారాష్ట్ర ప్రభుత్వ టెండర్లలోనూ ఈ నిబంధన ఉందని భట్టి పేర్కొన్నారు. సైట్ విజిట్ ఎక్కడా లేదన్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతో రాసిన ఓ కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని, అపోహలు పెరుగుతాయని వెంటనే టెండర్లు రద్దు చేశామని భట్టి తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లకు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని, దేశంలో ఏ మైనింగ్ యాక్టివిటీలోనూ డీజిల్ సప్లయ్ చేసే పరిస్థితి లేదని చెప్పారు. 2022లో నైనీ బ్లాక్ టెండర్లలో డీజిల్ విధానం మార్చారని వెల్లడించారు. సింగరేణి 25 టెండర్లలో 20 బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 టెండర్లే జరిగాయని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్‌కు సంబంధించిన ఎవరికీ టెండర్లు రాలేదని అన్నారు. సృజన్‌రెడ్డితో సీఎంకు సంబంధాలున్నాయన్న వార్తల్లో నిజం లేదన్నారు. సృజన్‌రెడ్డి కంపెనీ శోధ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అని, ఎండీ దీప్తి రెడ్డి కందాల కూతురు అని, సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడని భట్టి వివరించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అసలు ఏం కావాలని, కేంద్రానికి ఎందుకు లేఖలు రాస్తున్నారని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్లపై విచారణ జరపాలని తనకు లేఖ రాయాలన్నారు. తాడిచర్ల నుంచి నైనీ వరకు అన్నింటిపై దర్యాప్తు చేద్దామని అన్నారు. సీఎం రేవంత్ రాగానే చర్చించి విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. తాను ఆస్తులు కూడబెట్టుకోవడానికి రాజకీయాల్లో రాలేదని, బొగ్గు బావుల్లో ఏ రాబందులను వాలనివ్వనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని మంత్రి వివరించారు. తెలంగాణ కు ఆత్మ సింగరేణి అని అన్నారు. అలాంటి సింగరేణిపై కట్టుకథలు.. కొన్ని లేఖలు.. కొన్ని రివ్యూలు వచ్చాయని మండిపడ్డారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగులు.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు 20 వేల మంది నీ మానసికంగా దెబ్బతీసేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పెట్టుబడులు రాకుండా.. కట్టుకథల విషపు రాతలు.. తొలిపలుకు రాతలు.. తప్పుడు ప్రచారం.. రాష్ట్ర ప్రభుత్వం పై కావాలని కథనాలు రాస్తున్నారు. రోజుకో కథ వండి వారిస్తున్నారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన ఆస్తుల్ని కాపాడాల్సినటువంటి వ్యక్తిగా వీటన్నింటిని చూస్తూ ఉంటే ఏ రాబందులు ఏ గద్దలు ఏ దోపిడి దారుల ప్రయోజనాల కోసమో ఈ కథనాలన్నీ వస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి రాతలతో తెలంగాణకు సంబంధించినటువంటి అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ పైన నిందలు మోపే క్రమంలో ఈ రాష్ట్రానికి సింగరేణికి నష్టం చేస్తున్నారన్న సంగతి మర్చిపోవద్దని గుర్తు చేశారు. సింగరేణి నిర్ణయం మంత్రుల దగ్గరికి రాదు.. అటానమస్ సంస్థ ఇది. మంత్రి మండలి దగ్గరకు కూడా రాదు.. ఇంగితం ఉన్న.. విజ్ఞానం ఉన్న వారు ఇలా రాయరు అని తెలిపారు. పారదర్శకంగా ఉండాలి అనుకోవడమే కాదు.. పారదర్శకంగా ఉండాలి అని వెంటనే టెండర్ రద్దు చేయాలి అని చెప్పానని అన్నారు. హరీష్ లేఖ రాయడం.. కిషన్ రెడ్డి విచారణ చేపట్టడం.. మంచిది అయ్యిందన్నారు. కిషన్ రెడ్డి చర్యలను స్వాగతిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం.. అడ్డగోలుగా ప్రచారం చేసే వాళ్ల బతుకు బయట పడాలని అనుకున్నానని అన్నారు.గత డాక్యుమెంట్ల ఆధారంగానే సింగరేణి టెండర్లు పిలిచింది.. నిజం ఇలా ఉంటే.. భట్టి విక్రమార్క చేసినట్టుగా కథనాన్ని వండి వార్చారని మండిపడ్డారు.

## టీ హబ్‌ను స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలి

ఉన్న ఇతర ప్రభుత్వ భవనాలకు మార్చాలని సూచించారు. టీ హబ్‌ను ప్రత్యేక స్టార్టప్‌ల కేంద్రంగానే గుర్తించాలని చెప్పారు. ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్ క్యాటలిస్ట్‌గా స్టార్టప్‌లకు కేంద్రంగా ఏర్పాటు చేసిన టీ హబ్ లో ఇతర ఆఫీసులు ఉండకూడదని, అలాంటి ఆలోచనలుంటే విరమించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## నాంపల్లిలో భారీ ప్రమాదం

హైదరాబాద్(జనంసాక్షి):నాంపల్లిలోని ఓ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బచాస్ ఫర్నిచర్ క్యాసిల్‌లో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. నాలుగు అంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో అగ్నిప్రమాదం జరిగింది. 10 ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఘటనాస్థలానికి భారీ క్రేన్లు చేరుకున్నాయి. అగ్ని ప్రమాదంలో మొత్తం ఆరుగురు చిక్కుకున్నట్టు భావిస్తున్నారు. ఈ భవనంలో మూడు కుటుంబాలు పనిచేస్తాయి. సెల్లార్‌లో వాచ్‌మెన్ కుటుంబంలోని ఇద్దరు పిల్లలు, మరో కుటుంబంలోని నలుగురు చిక్కుకున్నట్టు సమాచారం. పిల్లల తల్లిదండ్రులు యాదమ, లక్ష్మి బయటకు వెళ్లిన సమయంలో ప్రమాదం జరిగింది. అఖిల్ (11), ప్రణీత్(7) ఆచూకీ తెలియాల్సి ఉంది. భవనంలో చిక్కుకున్న వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. భవనం పరిసర ప్రాంతవాసులను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతుండడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అగ్ని ప్రమాదం జరిగిన భవనంలోకి రోబోను పంపి ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్, అగ్నిమాపక శాఖ డీజీ ఘటనా స్థలిని పరిశీలించి సహాయక చర్యలు పర్యవేక్షించారు.

## భారత్-ఇరాన్ బంధం బలమైనది

అంతర్జాతీయ సంస్థలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయని అన్నారు. భారత్‌కు చెందిన ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలు వెల్లడించారు. "భారత్-ఇరాన్ మధ్య మంచి సంబంధాలు, సహకారం ఉండాలని సుప్రీం లీడర్ కోరుకుంటున్నారు. ఇతర దేశాల ఆంక్షల వల్ల భారత్ ఎప్పుడూ ప్రభావితం కాలేదు. చాబహార్ పోర్టులో బాగా పనిచేస్తారని ఆశిస్తున్నానన్నారు

## సంస్కరణల దేశంగా భారత్ ఎదుగుతోంది

నిర్వహించారు. మోదీ వర్చువల్‌గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో 61 వేల మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్ గార్ మేళా కార్యక్రమం.. నేడు ఓ సంస్థగా మారింది. ఈ ప్లాట్‌ఫాం ద్వారా లక్షల మంది ఉద్యోగాలు పొందారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా భారత్ ఎదుగుతోందన్నారు

## భారత్‌పై 25 శాతం సుంకాలు తగ్గొచ్చు..!

గురించి పరోక్షంగా వెల్లడించారు.కొన్నిరోజుల క్రితం అమెరికా వాణిజ్యమంత్రి హ్వావార్డ్ లుట్నిక్ మాట్లాడుతూ.. భారత్‌తో వాణిజ్య ఒప్పందం కార్యరూపం దాల్చకపోవడానికి విధానపరమైన అడ్డంకులు కారణం కాదన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోదీ నేరుగా మాట్లాడేందుకు నిరాకరించడమే కారణం అని చెప్పారు.

## చిన్నారులు, దివ్యాంగులు తప్పిపోతే..రిస్ట్ బ్యాండ్ అప్పగిస్తుంది

రిస్ట్ బ్యాండ్లు అద్భుతంగా పనిచేస్తాయని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సహకారంతో రూపొందించిన ఈ వినూత్న క్యూఆర్ కోడ్ ఆధారిత రిస్ట్ బ్యాండ్లను, సంబంధిత పోస్టర్లను ఆయన లాంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.....ఈ నెల 28 నుంచి 31 వరకు ములుగు జిల్లాలో అత్యంత వైభవంగా జరిగే మేడారం జాతరకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని వివరించారు. ఇంతటి భారీ రద్దీలో చిన్న పిల్లలు, వయోవృద్ధులు, దివ్యాంగులు తప్పిపోయే అవకాశం ఉందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వారి భద్రతను పటిష్టం చేయడానికే ఈ సాంకేతికతను తీసుకొచ్చామని తెలిపారు. ఎస్ఐబి ఐ జి పి బి.సుమతి గత ఒకటిన్నర నెలలుగా కష్టపడి ఈ విధానాన్ని సిద్ధం చేశారని, దీనిని రూపొందించడంలో వొడాఫోన్ యాజమాన్యం అందించిన సహకారం అభినందనీయమని కొనియాడారు. మహిళా భద్రత విభాగం డిజిపి చారుసిన్హా పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని జాతరలో పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. భవిష్యత్తులో మహా కుంభమేళా వంటి ఇతర భారీ ఉత్సవాల్లో కూడా ఈ విధానాన్ని వినియోగించుకోవచ్చని డిజిపి అభిప్రాయపడ్డారు. దీనివల్ల తక్షణమే వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, సురక్షితంగా అప్పగించే అవకాశం ఉంటుంది. అనంతరం వారు కుటుంబంతో కలిసిన ఫోటోను కూడా సిస్టమ్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ కార్యక్రమం కోసం మొత్తం 25,000 రిస్ట్ బ్యాండ్లను అందుబాటులో ఉంచారు. ఇవి ఈ నెల 27 నుంచి 31 వరకు 24 గంటల పాటు పనిచేసే 11 కేంద్రాల్లో లభిస్తాయి. హన్మకొండ హయగ్రీవాచారి గ్రౌండ్, హైదరాబాద్‌లోని ఉప్పల్ బస్ స్టేషన్, ఎంజీబీఎస్, కరీంనగర్, పరకాల, పెద్దపల్లి, మంథని, ఏటూరునాగారం, కాటారం బస్ స్టేషన్లతో పాటు వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. స్థానిక పోలీసు సిబ్బంది, మహిళా భద్రత విభాగం, టీజీఎస్ఆర్టీసీ సిబ్బంది సమన్వయంతో ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఎవరైనా క్యూఆర్ కోడ్ బ్యాండ్ ధరించిన వ్యక్తి ఒంటరిగా కనిపిస్తే వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని డిజిపి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిజిపి లు మహేష్ ఎం. భగవత్, చారుసిన్హా, డి.ఎస్. చౌహాన్, ఐజిపిలు చంద్రశేఖర్ రెడ్డి, బి.సుమతి, డాక్టర్ గజరావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటీ?

హైదరాబాద్(జనంసాక్షి): కేటీఆర్, హరీశ్‌రావు సహా అందరినీ సాక్షులుగా పిలిస్తే... అసలు ఫోన్ ట్యాపింగ్ దోషులెవరని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ దొంగలను సాక్షులుగా పిలవడమేంటన్నారు. సిట్ విచారణను ప్రత్యక్షంగా, పరోక్షంగా మంత్రులు ప్రభావితం చేసినట్లేనని.. ఇప్పటికైనా సిట్‌కు స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఒత్తిడికి లొంగితే సిట్ అధికారులకు ఉన్న క్రెడిబిలిటీ పోతుందన్నారు. కేటీఆర్‌లో ఇంకా అహంకారం తగ్గలేదని, ఫోన్ ట్యాపింగ్ చేయలేదని చెబుతున్న కేసీఆర్, కేటీఆర్ నా ఛాలెంజ్‌కు సిద్ధమా? అని సవాల్ విసిరారు. దేవుడి ఆలయం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ప్రమాణం చేసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. మావోయిస్టుల జాబితాలో హీరోయిన్లు, వ్యాపారులతోపాటు బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్ నెంబర్లను చేర్చింది నిజం కాదా? అన్నారు. ఆఖరికి కేసీఆర్ బిడ్డ, అల్లుడి ఫోన్లను కూడా ఆ జాబితాలో చేర్చి ఫోన్ ట్యాపింగ్ చేయించలేదా?అని నిలదీశారు. హైదరాబాద్ నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో బండి సంజయ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. సింగరేణి సంస్థను కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు.

## ధరణిని అడ్డం పెట్టుకున్న భూకబ్జాకోరులను వదలిపెట్టం

అంశాలపై కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ ప్రాథమిక నివేదికను పరిశీలించి మరికొన్ని సలహాలు సూచనలు చేస్తూ మరింత లోతైన విచారణ జరిపి తుది నివేదికను సమర్పించాలని సూచించారు. ధరణి పోర్టల్ ప్రారంభమైనప్పటినుంచి 35వేల లావాదేవీలు జరిగాయని ఇందులో ప్రాథమికంగా 4,848 లావాదేవీల్లో లోటుపాట్లు జరిగినట్లు గుర్తించడం జరిగిందని అయితే విచారణ తర్వాత 1109 డాక్యుమెంట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి చెల్లింపు జరగలేదని కమిటీ సభ్యులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం అనాలోచితంగా ఎలాంటి ముందుచూపు లేకుండా ఒక కుట్రపూరితంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమాలకు పాల్పడితే భూభారతి పోర్టల్ ద్వారా ఆడిట్ నిర్వహించి అక్రమాలను గుర్తించి తక్షణమే ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టామని తెలిపారు. ఇందుకు సంబంధించి తొమ్మిది జిల్లాల్లోని 35 మండలాల్లో అక్రమాలకు పాల్పడిన 48 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ప్రతిపక్షంలో ఉన్న ఓ నాయకుడు వెయ్యి కోట్ల అవినీతి అని, మరో నాయకుడు పదివేల కోట్లు అని ఇంకొక్కరు భూభారతి పోర్టల్ అవినీతిమయమని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇదిలావుంటే ఇప్పటికే మొదటి విడతలో నాలుగు వేల మంది శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు జారీ చేయగా ఆదివారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో మరో రెండు వేల మందికి లైసెన్సులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్లతో రాష్ట్రంలో నక్షా లేని 373 గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, ఇంటిలిజెన్స్ అదనపు డిజి విజయ్‌కుమార్ ,ఉన్నతస్థా యి కమిటీ సభ్యులు డిఐజీ ఎమ్. సుభాషిని, సిఎమ్ఆర్‌వో మకరంద్, ఎసీబీ ఎస్పీ సింధు శర్మ, సైబర్ క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, ఎన్ఐసి ప్రతినిధి శ్రీనివాస్ , హోంశాఖ సలహాదారు పి. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్‌లో 'సర్'పై ఎందుకంత తొందర?

న్యూఢిల్లీ(జనంసాక్షి):పశ్చిమ బెంగాల్‌లో నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై నోబెల్ గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ ఆందోళన వ్యక్తంచేశారు. కొన్నినెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియను హడావుడిగా నిర్వహించడం సరికాదన్నారు. ఈ మేరకు ఆయన జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు."ఇలాంటి ప్రక్రియలు చాలా జాగ్రత్తగా, తగిన సమయం తీసుకొని నిర్వహించాలి. అయితే బెంగాల్ విషయంలో అలా జరగడం లేదని భావిస్తున్నాను. కొన్నిసార్లు ఎన్నికల సంఘం అధికారులకే తగిన సమయం లేదని భావిస్తున్నా. గ్రామీణ ప్రాంతాల్లో జన్మించిన చాలామంది భారత పౌరుల వలే నాక్కూడా జన్మ ధ్రువీకరణ పత్రం లేదు. ఓటర్‌గా నా అర్హతను నిరూపించుకోవడానికి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి వచ్చింది. నా సమస్య తీరింది. అయితే అందరూ ఇంతవేగంగా స్పందించలేకపోతే.. వారి సంగతి ఏంటి..? నా సొంత నియోజకవర్గం శాంతి నికేతన్‌లో నాకున్న ఓటు హక్కు గురించి అధికారులు ప్రశ్నించారు. ఇతర వివరాలు అడిగారు. ఇవన్నీ ఇప్పటికే రికార్డుల్లో భద్రపరిచి ఉన్నాయికదా..?" అని ప్రశ్నించారు. ఇదిలాఉంటే.. సర్ విచారణకు హాజరుకావాలని అమర్త్యసేన్‌కు ఈసీ నోటీసులు ఇవ్వడంపై విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. "ఆయన ఒక నోబెల్ గ్రహీత. దేశం గర్వించదగ్గ ఆయనను విచారణకు ఎలా పిలుస్తారు?" అని తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఈ సర్‌ను కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే.

## ఈసీ 'ఓటు చోరీ'లో భాగస్వామి

- బీజేపీ ఓడిపోయే చోట ఓటర్లు మాయం
- ఒకే వ్యక్తి పేరుతో వేల అభ్యంతరాలు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత ఎన్నికల సంఘం ఇకపై ప్రజాస్వామ్యానికి రక్షకుడు కాదని, అది 'ఓటు చోరీ' కుట్రలో కీలక భాగస్వామిగా మారిపోయిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రమైన ఆరోపణలు చేశారు. గుజరాత్‌లో జరుగుతున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'(ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తిగా ఒక పథకం ప్రకారం జరుగుతున్న ఓట్ల చోరీ అని ఆయన మండిపడ్డారు. శనివారం ఆయన 'ఎక్స్' వేదికగా ఈసీ తీరును ఎండగట్టారు. రాజ్యాంగం కల్పించిన 'ఒక వ్యక్తి – ఒక ఓటు' అనే హక్కును నాశనం చేయడానికి ఈసీని ఒక ఆయుధంగా వాడుకుంటున్నారని, ప్రజలు కాకుండా బీజేపీనే ఎవరు అధికారంలో ఉండాలో నిర్ణయించేలా వ్యవస్థను తయారు చేస్తున్నారని రాహుల్ ధ్వజమెత్తారు.రాహుల్ గాంధీ ఆరోపణల ప్రకారం, "గుజరాత్‌లో ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణ కోసం 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' చేపట్టింది. కానీ ఇది ఒక సాధారణ పరిపాలనా ప్రక్రియ కాదు" అని రాహుల్ అంటున్నారు. "ఇదొక వ్యూహాత్మకమైన, వ్యవస్థీకృతమైన నేరం. ఎక్కడైతే ఎస్ఐఆర్ జరుగుతుందో, అక్కడల్లా ఓట్ల చోరీ జరుగుతోంది. బీజేపీకి ఓటమి భయం ఉన్న ప్రతిచోటా, అక్కడి ఓటర్లను వ్యవస్థ నుంచే మాయం చేస్తున్నారు. గుజరాత్, రాజస్థాన్ సహా ఎస్ఐఆర్ అమలవుతున్న ప్రతి రాష్ట్రంలోనూ ఇదే బ్లూప్రింట్ అమలు చేస్తున్నారు" అని అన్నారు.

## గంజాయి గ్యాంగ్ ఘాతుకం

నిజామాబాద్(జనంసాక్షి): నిజామాబాద్ నగర శివారులో గంజాయి గ్యాంగ్ హల్‌చల్ చేసింది. శుక్రవారం అర్ధరాత్రి తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ సిబ్బందిని కారుతో ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ గాజుల సౌమ్య తీవ్రంగా గాయపడ్డారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఆమె కిడ్నీలు దెబ్బతిన్నట్లు వైద్యులు తెలిపారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటన అనంతరం పోలీసులు వాహనాన్ని వెంబడించి ఇద్దరు గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను నిర్మల్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. కానిస్టేబుల్ సౌమ్యను ఆస్పత్రిలో కలెక్టర్ ఇలా త్రిపాఠి పరామర్శించారు. మరోవైపు నిజామాబాద్ ఆబ్కారీశాఖ ఎస్‌హెచ్‌వో కార్యాలయం ముందు కానిస్టేబుళ్లు ధర్నా చేపట్టారు. గంజాయి ముఠా దాడిలో గాయపడిన సౌమ్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## చైనాతో దోస్తీకి కెనడా మూల్యం చెల్లించుకుంటుంది: ట్రంప్

వాషింగ్టన్(జనంసాక్షి): మిసైల్ రక్షణ వ్యవస్థ గోల్డెన్ డోమ్ ఏర్పాటు ప్రతిపాదనలను కెనడా వ్యతిరేకిస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు కెనడా చైనాకు బలైపోతుందని వ్యాఖ్యానించారు. చైనాతో దౌత్య, వాణిజ్య బంధాల బలోపేతానికి కెనడా ప్రయత్నిస్తున్న తరుణంలో ట్రంప్ ఈ హెచ్చరిక చేయడం గమనార్హం. గ్రీన్‌లాండ్‌కు రక్షణగా గోల్డెన్ డోమ్ ఏర్పాటును కెనడా వ్యతిరేకిస్తోంది. కెనడాకూ ఈ వ్యవస్థతో రక్షణ లభించే అవకాశం ఉన్నా అడ్డుకుంటోంది. ఇది చాలదన్నట్టు వారు చైనాతో వాణిజ్యానికి మొగ్గుచూపుతున్నారు. ఒప్పందం కుదిరిన మొదటి సంవత్సరం లోనే వారు చైనాకు ఆహారమైపోతారని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారు. అమెరికా భద్రతకు గ్రీన్‌లాండ్ కీలకంగా మారిందని చెబుతున్న ట్రంప్ అక్కడకు కూడా గోల్డెన్ డోమ్ రక్షణను విస్తరిస్తామని చెబుతున్నారు. అయితే, కెనడా మాత్రం ట్రంప్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తోంది. గోల్డెన్ డోమ్ ప్రతిపాదన తమ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించేలా ఉందని అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. చైనాతో వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు కూడా కెనడా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కెనడా, అమెరికాల మధ్య కొంత కాలంగా అసలేమాత్రం పొసగని విషయం తెలిసిందే. ఇక దావోస్ వేదికగా జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాల్లో ఇరు దేశాల మధ్య ఎడం మరింత పెరిగింది. ట్రంప్ సారథ్యంలోని అమెరికా ప్రభుత్వ తీరును కెనడా ప్రధాని కార్నీ ఎండగట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ నియమాలకు కాలం చెల్లినట్టు కనిపిస్తోందని అన్నారు. దీంతో, ట్రంప్ కూడా అంతేఘాటుగా స్పందించారు. ఇంతకాలం అమెరికా ఇచ్చే అనేక ఉచితాలను అనుభవించిన కెనడా కాస్తంత కృతజ్ఞతతో మసులుకోవాలని అన్నారు. కానీ వారిలో కృతజ్ఞత కనిపించట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తను ప్రతిపాదించిన గో÷–డలెన్ డోమ్‌తో కెనడాకు కూడా రక్షణ లభిస్తుందని అన్నారు. మిసైల్ దాడుల నుంచి రక్షణ కోసం అమెరికా ప్రభుత్వం గతేడాది తొలిసారిగా ఈ రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ శాఖ
కలెక్టర్ గారి కార్యాలయం, రాజన్న సిరిసిల్ల
**ఫారం-VI**
**(ప్రాథమిక నోటిఫికేషన్)**
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013)
(కేంద్ర చట్టం 30/2013 యొక్క సెక్షన్ 11(1) రూల్ (19) సబ్ సెక్షన్ (1) అనుసరించి)

నెం.జి2/120/2026 తేది: 21-1-2026

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయిని పల్లి మండలం, కొదురుపాక గ్రామ పరిధిలో మొత్తం విస్తీర్ణము (0.14) గుంటలు / 1694 చ.గజములు గల భూమిని దిగువన ఉన్న షెడ్యూలు నందు పేర్కొనబడ్డాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా ప్రయోజనాల కోసం మధ్య మానేరు నిర్మాణ నిమిత్తం అవసర నిమిత్తం భూసేకరణ చేయనైనది.

RFCTLA R&R చట్టం 2013 లోని 6 & 10ఎ సెక్షన్ 2 ప్రకారం అధ్యాయం II & అధ్యాయం III మినహాయింపబడ్డాయి. కాబట్టి రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం, కొదురుపాక గ్రామ పరిధిలో మొత్తం విస్తీర్ణము (0.14) గుంటలు / 1694 చ.గజములు గల భూమిని పైన తెలిపిన ప్రాజెక్టు నిర్మాణ నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేయబడుచున్నది.

కావున రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, కొదురుపాక గ్రామ పరిధి విస్తీర్ణం (0.14) గుంటలు / 1694 చ.గజములు) భూమి యొక్క వివరములు ఈ క్రింది చూపిన వాటిని భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూలు
గ్రామము: కొదురుపాక మండలము: బోయినిపల్లి జిల్లా: రాజన్న సిరిసిల్ల

| క్రమ సంఖ్య | సర్వే నెం | భూమి రకం (ఖుష్కి/తరి) భూమి విధం (పట్టా/ప్రభుత్వ /ఇనాం) | భూసేకరణ చేయు విస్తీర్ణం | అనుభవదారు పేరు తండ్రి/ భర్త పేరుతో సహా | ఇతర వివరములు (నిర్మాణములు, చెట్లు వగైరా |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | 1/బి | పట్టా/ఖుష్కి | (0.14 గుంటలు/ 1694 చ.గజములు) | **పహాణీ ప్రకారము** బొమ్మెన ఆగయ్య@ ఆగమ్ రావు **పోడి క్రమము** బొమ్మెన రామవ్వ భర్త ఆగయ్య@ ఆగమ్ రావు | - |

కావున భూసేకరణ చట్టము 2013 (నెం. 30/2013) లోని సెక్షన్ 11(1) ప్రకారం భూ యజమానులందరికి తెలియజేయుటకు గాను ఇట్టి ప్రకటన జారీ చేయనైనది. భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, రాజన్న సిరిసిల్ల గారు మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) విభాగం- VII, ఎఫ్.ఎఫ్.సి/ ఎం.ఎం.ఆర్. మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ళ సుజల స్రవంతి ప్రాజెక్టు, రాజన్న సిరిసిల్ల గారి కార్యాలయములందు ఉంచబడనైనది. ఇట్టి సంబంధిత వ్యక్తులు, ఏదైన పని దినములందు కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 12 ననుసరించి తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్, రాజన్న సిరిసిల్ల గారు, భూసేకరణ అధికారి / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), విభాగం- VII, ఎఫ్.ఎఫ్.ఎ/ ఎం.ఎం.ఆర్. మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ళ సుజల స్రవంతి ప్రాజెక్టు, రాజన్న సిరిసిల్ల గారి వారి తరపున వారి సిబ్బంది గాని సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి సేకరణకు ప్రతిపాదించిన భూములందు జిల్లా కలెక్టరు, రాజన్న సిరిసిల్ల గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

ప్రతిపాదిత భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని మరియు నష్టపరిహారము సంప్రదింపుల ద్వారా పరిష్కారము కొరకు ప్రభావితమైన / ప్రయోజనము గల వ్యక్తులందరూ సదరు చట్టములోని సెక్షన్ (15) ననుసరించి, ఇట్టి ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి (60) దినములలోగా జిల్లా కలెక్టర్, రాజన్న సిరిసిల్ల / అధీకృత అధికారికి గారికి లిఖిత పూర్వకముగా దాఖలు చేసుకోవచ్చును.

| సం/- | సం/- | సం/- |
|---|---|---|
| ప్రత్యేక ఉప కలెక్టర్ (అ.భూ) భూసేకరణ విభాగం-VII ఎఫ్.ఎఫ్.సి/ ఎం.ఎం.ఆర్ మరియు డా: బి.ఆర్. అంబేద్కర్ (పి.సి.ఎస్.ఎస్.పి) రాజన్న సిరిసిల్ల | జిల్లా అదనపు కలెక్టర్, రాజన్న సిరిసిల్ల | జిల్లా కలెక్టర్ కలెక్టర్, రాజన్న సిరిసిల్ల |

DIPR RO.No.1075/LA/PP/Advt/Pub/2025-26

# తెలంగాణ జాగృతి సింహ గర్జన

- స్థానిక ఎన్నికల బరిలో దిగేలా మాస్టర్ ప్లాన్
- ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తుపై పోటీ



**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** రాజకీయంగా బలపడడానికి అసవరమైన రీతిలో జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇందుకు అవసరమైన విధంగా పునాదులు వేయాలని చూస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎన్నికల్లో నిలబడాలన్న దిశగా వ్యూహం వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి నేతలు స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి దిగనున్నారు. మున్సిపాలిటీల తోపాటు జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లోనూ సింహం గుర్తుతో పోటీ చేయాలని తెలంగాణ జాగృతి నాయకత్వం నిర్ణయించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సంప్రదింపులు పూర్తి చేసిన తెలంగాణ జాగృతి నాయకత్వం.. ఆ పార్టీకి చెందిన సింహం గుర్తుతో ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన చర్చల్లో ఈ అంశంపై ఏఐఎఫ్‌బీ పార్టీ, తెలంగాణ జాగృతి మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇప్పటికే రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం పెంచారు. అయితే, పార్టీ రిజిస్ట్రేషన్ పూర్తి కావడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా. ఈలోపు రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలతోపాటు జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లోనూ ఏఐఎఫ్‌బీ సింహం గుర్తుతో బరిలోకి దిగాలని జాగృతి నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ జాగృతి నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆమె వల్ల ప్రధానంగా నష్టపోయేది బిఆర్‌ఎస్ పార్టీయే. ఇది కాంగ్రెస్‌కు లాభించగలదు. అలాగే బిజెపికి కొంత దెబ్బతినగలదని అంటున్నారు.

# పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- రాష్ట్రంలో మహిళా సంఘాలకు రూ.25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు
- జయశంకర్ జిల్లాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం అని, ప్రతి పేదవానికి మేలు జరగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ కూడలిలో రూ.6 కోట్లతో చేపట్టనున్న ముఖ్యకూడళ్ల అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం భారత్ ఫంక్షన్ హాలులో మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ, వడ్డీలేని రుణాలు, చేనేత రుణాలు మాఫీ ఉత్తర్వులను అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాల పాటు పేదలకు ఇళ్లు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడా వెనుకడుగు వేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రూ.25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంపిణీ చేశామని, చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని తెలిపారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణేనని, రూ.13 వేల కోట్లతో ఈ పథకం అమలవుతోందన్నారు. రైతులకు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తూ ఇప్పటివరకు రూ.3,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని నిక్కచ్చిగా చెల్లిస్తున్నారని అభినందించారు. పార్లమెంట్ సభ్యురాలు డా కడియం కావ్య మాట్లాడుతూ గోదాములకు శంకుస్థాపన చేయడం సంతోషకరమని, రైతులు పండించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు ప్రభుత్వం గోదాములు మంజూరు చేసిందన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి రోడ్లు, రైల్వే, ఆలయాలు, విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. చిరు వ్యాపారుల కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.6 కోట్లతో శంకుస్థాపన చేశామని, భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు రూ.500 కోట్లు, భూపాలపల్లి నుండి గుడెప్పాడు వరకు నాలుగు లైన్ల రోడ్డుకు రూ.664 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. విద్యాభివృద్ధి కోసం రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, చిట్యాల.మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీదేవి, ఆర్డీవో హరికృష్ణ, డీఆర్‌డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు. మొగుళ్లపల్లి మండలం పాత ఇస్సిపేట గ్రామంలో రూ.13 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మార్కెట్ గోదాం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ప్రైవేట్ కంపెనీలు లక్ష్యాల మేరకు పనిచేయాలని, నిర్దేశిత లక్ష్యాలు నెరవేర్చకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతాంగానికి ఇప్పటివరకు లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. 21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రైతులకు 3 వేల కోట్లు సన్నరకం ధాన్యానికి బోనస్ చెల్లించినట్లు తెలిపారు. 16 వేల కోట్ల వ్యయంతో ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ గోదాం నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళ స్వయం సహాయక సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్, డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, డీఆర్‌డీఓ బాలకృష్ణ, డిఎఓ బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్, ఎమ్మార్వో సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, సర్పంచులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రదేశ్‌లో బాలికపై మతమార్పిడికి ఒత్తిడి

- ఐదుగురు ముస్లిం బాలికలపై కేసు నమోదు

**లక్నో, జనవరి24 (జనంసాక్షి) :** ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లా బిలారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు మైనర్ ముస్లిం బాలికలపై కేసు నమోదు అయింది. హిందూ బాలికను బురఖా ధరించమని బలవంతం చేసినట్లు, అలాగే ఆమెను మతం మారాలని ఒత్తిడి చేసినట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కాగా, ఈ ఘటన గత డిసెంబర్ 12వ తేదీన చోటు చేసుకున్నప్పటికీ, ఇటీవలే వెలుగులోకి వచ్చింది. బాధితురాలి అన్న దక్ష్ చౌదరి (16) బిలారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు వచ్చింది. ఐదుగురు బాలికలు చదువుతున్న పాఠశాలతో పాటు ఒకే ట్యూషన్ క్లాస్‌లో హాజరయ్యేవారు.. దీంతో వారు ఆమెను బురఖా ధరించమని, ఇతర మతం స్వీకరించమని ఒత్తిడి చేసినట్లు ఆరోపించారు. ఈ కేసు ఉత్తరప్రదేశ్ మతమార్పిడి నిరోధక చట్టంలోని సెక్షన్ 3, సెక్షన్ 5(1) కింద నమోదు అయింది. ఈ చట్టం ప్రకారం మోసం, బలవంతం, బెదిరింపు, అనుచిత ప్రభావం లేదా ఆకర్షణ ద్వారా జరిగే మతమార్పిడిని నేరంగా పరిగణిస్తుంది. ఇక, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ మత మార్పిడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయింది. వీడియోలో ఇరుకైన వీధిలో హిందూ బాలిక బురఖా ధరించగా, మిగతా బాలికలు ఆమె దుస్తులపై బురఖాను సరిచేస్తూ కనిపిస్తున్నారు. వారు రెస్టారెంట్ వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. తన అన్న చూసేస్తాడేమో అన్న భయంతో బాధితురాలు బురఖా ధరించిందని పోలీసులు తెలిపారు. గ్రామీణ ఎస్పీ కున్వర్ ఆకాశ్ సింగ్ మాట్లాడుతూ.. ఫిర్యాదు అందగానే కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. నిందితుల ఉద్దేశం, ఘటన వెనుక ఉన్న కారణాలను లోతుగా పరిశీలిస్తున్నామని చెప్పారు. అయితే, ఈ చట్టం ప్రకారం మైనర్లకు సంబంధించిన మతమార్పిడి కేసుల్లో దోషులుగా తేలితే కనీసం ఐదేళ్ల నుంచి 14 ఏళ్ల వరకు కఠిన శిక్ష విధించవచ్చని హెచ్చరించారు. నిందితులందరూ మైనర్లు కావడంతో వారిని వెంటనే అదుపులోకి తీసుకోలేదని.. ఈ ఘటనపై బలవంతంగా చేశారా అనే అంశంపై విచారణ కొనసాగుతోందని తెలిపారు.

# భండారు విజయ మంచి స్త్రీవాద రచయిత

- బీసీ కమిషన్ తొలి చైర్మెన్, రచయిత బీఎస్ రాములు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** భండారు విజయ మంచి స్త్రీవాద రచయిత అని బీసీ కమిషన్ తొలి చైర్మెన్, రచయిత బీఎస్ రాములు అన్నారు. హైదరాబాద్ విమెన్ రైటర్స్, హస్మిత ప్రచురణ సంస్థలు కలిసి తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలులో తేది 23.1.2026 సాయంత్రం 5గం.లకు నిర్వహించిన భండారు విజయ సంపాదకత్వం వహించిన 'పరిష్కృత' (కథా సంకలనం) మరియు వారి స్వీయ కథా సంపుటి 'సహజాత' పరిచయ సభను ప్రారంభిస్తూ వరంగల్ అరసం అధ్యక్షులు, శ్రీ నిధి వేదిక మీదకు ప్రముఖులను ఆహ్వానించి భండారు విజయ గురించి, ఆమె స్త్రీ వాద రచనల గురించి, రాబోయే రచనల గురించి పరిచయం చేసారు. సభా అధ్యక్షులు బీసీ కమిషన్ తొలి చైర్మెన్, శతాధిక రచయిత బిఎస్ రాములు మాట్లాడుతూ తాను కథలు రాస్తూ, ఇతర రచయితలతో వర్క్ షాప్‌లు నిర్వహించి, వారిచే 'పరిష్కృత ' లాంటి కథా సంకలనాలను తీసుకుని వస్తున్న భండారు విజయ మంచి స్త్రీవాద రచయిత అని కొనియాడారు. కథకులు కథలు రాసేటప్పుడు పాటించాల్సిన కొన్ని నియమాలు ఉంటాయని, వాటిని తను "కథల బడి" పుస్తక రూపంలో మూడు దశబ్దాల క్రితమే రాసి ప్రచురించానని, ఆ పుస్తకం ప్రతి రచయిత చదివినట్లయితే కథలు రాయడంలో మెలుకువలు పాటించే అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఏనుగు నర్సింహారెడ్డి మాట్లాడుతూ స్త్రీవాదం భూమికగా చేసుకుని భండారు విజయ రచనలు చేస్తు, ఇతరులతో రాయిస్తున్న మంచి రచయిత. తాను గతంలో అనిశెట్టి రజితతో కల్సి తెలంగాణ ప్రాంత విశిష్టతను తెలియచేసే 'జిగర్' అనే అరుదైన కవిత్వ సంకలనం తీసుకుని వచ్చారు. ఎంతో శ్రమకోర్చి, తెలంగాణ కు అద్భుతమైన చేర్పును తెచ్చిన ఆ పుస్తకంలో నా కవిత్వం కూడా వుంది అన్నారు. తన మిత్రురాలు కీ శే. అనిశెట్టి రజితకు అంకితం ఇస్తూ తన కథా సంపుటి 'సహజాత'ను తేవడం ఆమెను స్మరించుకోవడం గొప్ప విషయం అన్నారు. తను రచనలు చేస్తు, ఇతర రచయితల కథలతో కథా సంకలనాలు తీసుకుని వస్తూ స్త్రీవాదాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకుని వెళ్తున్నారని అన్నారు. వారికి భాషా సంస్కృతి క శాఖ నుండి అభినందనలు తెలియచేసారు. 'సహజాత' కథా సంపుటిని పరిచయం చేస్తూ, ప్రముఖ సాహిత్య విమర్శకురాలు, రచయిత పి.జ్యోతి మాట్లాడుతూ ఈ సంపుటిలో వున్న 21 కథలు వస్తు పరంగా భిన్నమైనవని చెబుతూ ప్రతి కథ ఒక కొత్త చూపును అందిస్తుందని అన్నారు. కథలు విక్టిమైజడ్ మోడ్‌లో వున్నాయని, సమస్య పరిష్కారాలు ఐడియాలిస్టిక్‌గా, సైకోతెరిపి, కౌన్సిలింగ్ పద్దతిలో వున్నాయని అన్నారు. కథల్లో మనకు యాదార్థవాదం, ఆదర్శవాదం కలిపి రాయడం జరిగిందని అన్నారు. కథల్లో వర్ణనలు, పోయేటిక్ ఎక్స్ప్రెషన్ మూడ్ లోకి తీసుకెళ్తాయ్యని, కథల్లో వస్తు పరంగా శిల్ప పరంగా అద్భుతంగా వున్నాయని అన్నారు. ఐవీఎఫ్ పద్ధతిలో సంతానం కనడం, సింగల్ మహిళలు మై ఛాయాస్ అంటూ పిల్లల్ని కనడం విప్లవాత్మకమైన ఆలోచనలు రేకెత్తిస్తాయని అన్నారు. కులాంతర వివాహాలు, అందులోని సమస్యలు అద్భుతంగా ప్రెజెంట్ చేసారు. ఎన్ఆర్ఐ పెండ్లిళ్ల విఫలత్వాలను తెలియజేసారు.

ఇదే పుస్తకం మీద ప్రముఖ దళిత రచయిత జూపాక సుభద్ర మాట్లాడుతూ ఇందులోని అన్ని కథలు "సర్వే జన సుఖినో భవంతు" లా ముగుస్తాయని, కుటుంబాలు, వాటి పరిసరాలు , తెలంగాణ ఉద్యమంలోని సంఘటనలు, ట్రాన్స్ కమ్యూనిటీకి సంబంధిన కథలను చాలాబాగా రాసిందని అన్నారు. స్త్రీవాదంతో కథలు రాస్తూ, అదే వాదాన్ని తాను ఆచరిస్తున్నట్లు నటించే పురుష రచయితలు, తమ ఇళ్లల్లో స్త్రీలను ఎలా అణచివేస్తారో చెప్పే కథ చాలా బాగుంది. ఇందులో వున్న 21 కథలు మనల్ని చదివిస్తాయని, ముఖ్యంగా యువత ఈ కథలు తప్పకుండా చదవాలని కోరుతూ ఈ కథల్లో సీతామహాలక్ష్మి, దేవుడమ్మ తనకు బాగా నచ్చాయని చెప్పారు.

రెండో పుస్తకం 'పరిష్కృత'ను పరిచయం చేస్తూ ప్రముఖ రచయిత, కార్టునిష్టు నెల్లుట్ల రమాదేవి "కాలాలు మారుతున్న స్త్రీల సమస్యలు" అలాగే వున్నాయని, ఇందులో కనిపించే సమస్యలు కొన్నయితే కనబడనివి అనేకమని అన్నారు. గృహహింస అంశం మీద ఇందులో 16 కథలున్నాయని, అందులో దేనికవి భిన్నమైన సమస్యను తెలియచేస్తాయని చెప్పారు. తెలంగాణ సాహిత్య అకాడమీ తరపున రచయిత భండారు విజయను శాలువతో సత్కరించారు. మరో గ్రంథాలయ ఉద్యమ బస్ యాత్ర ఫిబ్రవరి 1వతేది ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ నుండి మొదలై తేది 3 ఫిబ్రవరి ఆంధ్రప్రదేశ్ అమరావతిలో ముగించే ఈ యాత్ర కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.

# పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర రిహార్సల్స్

**హైదరాబాద్, జనవరి24 (జనంసాక్షి) :** ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో, నగరంలోని పరేడ్ గ్రౌండ్‌లో రిహార్సల్స్‌ను అధికారులు నిర్వహించారు. ఈ రిహార్సల్స్‌లో త్రివిధ దళాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పరేడ్ విన్యాసాలను అభ్యసించారు. పరేడ్‌లో భాగంగా మార్చ్‌పాస్ట్, గౌరవ వందనం, ఇతర సాంప్రదాయ కార్యక్రమాలను క్రమబద్ధంగా సాధన చేశారు. భద్రతా ఏర్పాట్లను మల్కాజిగిరి కమిషనర్ అవినాష్ మహంతి పరిశీలించారు. వేడుకలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఈ రిహార్సల్స్ ఎంతో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

# ఇంటర్వ్యూకు పిలిచి లైంగిక వేధింపులు

- ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్‌పై ఫిర్యాదు


**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** ఇంటర్వ్యూకి పిలిచి యువతిపై ఓ కరస్పాండెంట్ లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఫతేనగర్ లోని ఓ ప్రైవేట్ స్కూల్ లో చోటుచేసుకుంది. ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఫతేనగర్‌లో ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూ కి ఓ యువతి ఈనెల 21న వెళ్లింది. ఆమెకు నెలకు రూ.22 వేల జీతం ఇస్తానని, ఫోన్ కాల్స్ అటెండ్ చేయాలని, విజిటర్లతో మాట్లాడాలని స్కూల్ కరెస్పాండెంట్ చెప్పాడు. తన పీఏగా కూడా ఉండాలని చెప్తూ.. అసభ్యకరంగా ప్రవర్తించినట్లు యువతి పోలీసులకు తెలిపింది. గదికి గొళ్ళెం పెట్టి లైంగికంగా వేధించాడని బాధితురాలు ఫిర్యాదు చేసింది. మొబైల్‌లో రికార్డ్ చేయడానికి ప్రయత్నించగా.. ఫోన్ లాక్కున్నాడని యువతి ఫిర్యాదులో పేర్కొంది. ఘటనపై కేసు నమోదు చేసిన సనత్ నగర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# వేధింపులను తప్పపడితే నోటీసులా?

- ప్రజా సమస్యలు, దౌర్జన్యాలపై గొంతెత్తుతూనే ఉంటా
- సిట్ పోలీసుల నోటీసులపై బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కేటీఆర్, హరీష్‌రావులను గంటల తరబడి దర్యాప్తు పేరిట వేధించడాన్ని తప్పుబడితే తనకు సిట్ నోటీసులు అందించడంపై బీఆర్‌ఎస్ నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో ఖండించిన 12 గంటల లోపే రాత్రి 12 గంటలకు ఇంటికి వచ్చి సిట్ పోలీసులు నోటీసులు ఇచ్చి రెండు రోజుల్లో ఆధారాలతో సహా రిప్లై ఇవ్వకపోతే సివిల్, క్రిమినల్ చర్యలకు సిద్ధం కావాలని వార్నింగ్ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, దౌర్జన్యాలపై గొంతెత్తడం నా హక్కు అని వెల్లడించారు. పోలీసుల వార్నింగ్‌లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ కూడా వ్యక్తిగత దూషణలు, చిల్లర భాషను వాడనని, వాస్తవాలు దాచనని తెలిపారు. దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం కూడా ఆపనని వెల్లడించారు. రేవంత్ రెడ్డి ట్యాపింగ్ జరగడం మామూలే అని ఢిల్లీలో చెప్పినట్లుగా కూడా వార్తలున్నాయి. అలాంటప్పుడు సిట్ దర్యాప్తు ఎందుకు? అని ప్రశ్నించారు. సిట్ ఛీఫ్ సజ్జనార్‌పై ఆంధ్ర ప్రదేశ్ లో నమోదైన కేసుల మీద మరో సిట్ వేయాలి అని డిమాండ్ చేసినట్లుగా నోటీసులో ఉందని , ఇది వాస్తవ విరుద్ధమని అన్నారు. ఓటుకు నోటు కేసులో లైవ్ కెమెరాలో నాటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిన తరువాత, ఆంధ్ర ప్రదేశ్ నాయకుల ఫోన్లు తెలంగాణ ప్రభుత్వం, ఇంటలిజెన్స్ అధికారులు ట్యాప్ చేశారని 2015 జూన్ నెలలో ఆంధ్రలో అనేక పోలీసు స్టేషన్లలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై కేసులు నమోదయ్యాయని పత్రికల్లో చాలా వార్తలొచ్చాయి. ఆ సమయంలో ఆంధ్రలో కూడా ఒక సిట్ కూడా ఏర్పాటు అయ్యింది. నాడు తెలంగాణ ఇంటెలిజెన్స్ విభాగం లో అధికారిగా సీపీ సజ్జనార్ పనిచేశారు అన్న అవగాహన తనకుందని అన్నారు. ప్రస్తుత ట్యాపింగ్ వ్యవహారం పై వేసిన రెండో తెలంగాణ సిట్‌కు ఛీఫ్ గా ఉండడం నైతికంగా కరెక్టు కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా మరుగున పడిన విషయాలను ప్రజల ముందుకు తీసుకరావాల్సిన కనీస బాధ్యత తనపై ఉందన్నారు. ఈ విషయం మీకు నచ్చకపోతే వివరణ ఇవ్వాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న పలు కుంభకోణాల మీద సిట్ వేయాలని డిమాండ్ చేశానని వివరించారు. తాను సజ్జనార్‌తో సహా ఏ అధికారి, ఏ రాజకీయ నాయకుడి వ్యక్తిత్వ హననానికి పాల్పడలేదని వెల్లడించారు. గత రెండేళ్లుగా కేటీఆర్, హరీష్ రావు, మరెందరో బీఆర్‌ఎస్ నాయకులపై రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనలో తీవ్రమైన వ్యక్తిత్వ హననానికి గురయ్యారని పేర్కొన్నారు. ఆ విషయంలో నిందితులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న ట్యాపింగ్ పై చేసిన ఫిర్యాదు చేస్తే పోలీసులు ఇంతవరకు రేవంత్ రెడ్డికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. కనీసం తనకు అక్నాలె÷-జడ్మెంటు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. కేవలం బీఆర్‌ఎస్ నాయకులకు మాత్రమే నోటీసుల మీద నోటీసులు రావడం, మీడియా లీకులు, జర్నలిస్టుల, సోషల్ మీడియా ఆక్టివిస్టుల విచ్చలవిడి అరెస్టులు దేనికి సంకేతమని నిలదీశారు. నాలుగు గోడల మధ్య జరగాల్సిన దర్యాప్తుపై గాంధీభవన్ లో కాంగ్రెస్ నాయకులు ప్రతిరోజూ లైవ్ కామెంటరీ ఇవ్వడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
25 జనవరి 2026

# సంక్షోభంలో భారత ఆర్థిక వ్యవస్థ

భారతదేశ ఆర్థికవ్యవస్థలో పలు బలహీనతలను సవరించకుండా, పెరుగుతున్న స్థూల జాతీయాభివృద్ధి ఫలాలు అందరికీ చెందేలా చర్యలు తీసుకోకుండా, దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తోందని చాటుకోవడం ఆత్మవంచనే అవుతుంది.

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అసమానతల భారత్!**

మూడున్నర దశాబ్దాల క్రితం నాటి ప్రధాని పీవీ నరసింహారావు కొన్ని -అనివార్య పరిస్థితుల్లో దేశంలో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల వల్ల ఆ తదుపరి వచ్చిన ప్రపంచీకరణ పుణ్యమా అని, పేదలకూ సంపన్నులకూ మధ్య పూర్చలేనంత వ్యత్యాసం ఏర్పడింది .ఆర్థిక సంస్కరణల వల్ల సృష్టించబడే సంపద అట్టడుగున ఉన్న పేదల వరకూ వేడుతుందనీ దానిని ట్రికిల్ డౌన్ ఎఫెక్ట్ అంటారనీ అప్పట్లో కొందరు ఆర్థికవేత్తలు, పాలకులు ఊదరగొట్టారు. అయితే, సంస్కరణల పేరుతో సాగిన ప్రైవేటీకరణ కారణంగా సృష్టించబడిన సంపదలో అధిక భాగం, పై స్థాయికి చేరింది. నామమాత్రపు భాగం మాత్రమే కిందికి చేరుతుంది. ఫలితంగా, ఆర్థిక అసమానతలు అంతకు ముందెన్నడూ లేనంతగా పెరిగిపోయి, నేడు అది భూమ్యాకాశాలకు మధ్య ఉన్నంత అంతరంగా మారి పోయింది. అందుకనే రాజకీయ నాయకులు కొందరు ఒకప్పుడు ఊతపదంలా ఉపయోగించిన ట్రికిల్ డౌన్ ఎఫెక్ట్ గురించి ఇప్పుడు మాట్లాడటం మానేశారు.

ట్రికల్ డౌన్ ఎఫెక్ట్ ఏ విదంగా తలక్రిందులైందంటే నేను దేశంలో 10శాతం ప్రజల వద్ద 77 శాతం దేశ సంపద పోగుపడింది. కింది స్థాయిలో ఉన్న 50 శాతం మంది ప్రజల వద్ద నాసుమాత్రంగా 4.1శాతం సంపద మాత్రమే ఉంది. అక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం 2022-23 ఆర్థిక సంవత్సరంలో 22.3 శాతం జాతీయ ఆదాయాన్ని 1 శాతం మంది ఎగదేశీంకుపోయారు. ఇది ఒకప్పటి రాచరిక వ్యవస్థలో అసమానతల కంటే ఎక్కువ. ఇంకా విపులంగా చెప్పాలంటే, ప్రముఖ అమెరికన్ పత్రిక 'ఫోర్బ్' కథనం ప్రకారం, 1991లో భారతదేశంలో ఒకే ఒక్క బిలియనీర్ ఉన్నారు. 3 దశబ్దాల కాలంలో అమలైన సంస్కరణల ఫలితంగా, బిలియనీర్ల సంఖ్య 162 కు చేరుకొంది. ఈ 162 మంది నయా కుబేరుల సంపద ఎకాఎకిన జాతీయాదాయం పెరుగుదలలో 25 శాతంగా ఉంది. ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడాన్ని ఎవ్వరూ తప్పు పట్టవలసిన పనిలేదు. కానీ, వాటి ప్రయోజనాల్ని కొందరు పారిశ్రామికవేత్తలు పొందుతున్న తీరు.

బైపాస్ రోడ్డు వేయడం ప్రభుత్వాల నుంచి ఏటువంటి సబ్సిడీలు అందక పోవడం తదితర కారణాల వల్ల, స్వయం ఉపాది పొందుతున్న వీధి వ్యాపారులు లక్షల సంఖ్యలో రోడ్డున పడ్డారు. మరోపక్క వ్యవసాయ రంగంలోని చిన్న, సన్నకారు, రైతులు వ్యవసాయం గిట్టుబాటుకాక, సాగుకు స్వస్తి పలికినట్లు, వీరి సంఖ్య దేశ వ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలుగా ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉపాధి లేమి, పేదరికం, అప్పుల కారణంగా దేశంలో బలవన్నరణాలకు పాల్పడుతున్న వారి సంఖ్య కూడా అంతకంతకూ పెరిగిపోతోంది. నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డుల ప్రకారం ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో నిరుద్యోగులు, కూలీలు, స్వయం ఉపాది పొందుతున్నవారు ఎక్కువగా ఉన్నారు. ఇటీవలి కాలంలో పిల్లల్ని పెంచలేక, వారిని చంపి తాము ఆత్మహత్యలకు పాల్పడుతున్న తల్లులు, తండ్రుల సంఖ్య పెరగడం అందర్నీ ఆందోళనకు గురిచేస్తోంది. దేశంలో ఒకవైపు బిలియనీర్ల సంఖ్యతో పాటు, మరోవైపు ఇలా ఆత్మహత్యల సంఖ్య పెరుగుతూ పోవడం దేశ ఆర్థిక రంగంలోని వైరుధ్యాలకు అద్దం పడుతోంది.

ఆర్థిక అసమానతలు లేకుండా ప్రపంచంలోని ఏ దేశమూ ఉండవన్న మాట నిజమే. అగ్రరాజ్యాలుగా చెప్పుకుంటున్న అమెరికా, ఫ్రాన్స్ ,జపాన్, జర్మనీ వంటి దేశాల్లో కూడా ఆర్థిక అసమానతలు ఉన్నాయి. కానీ, ఆ దేశాల్లో సామాన్య ప్రజలకు అందుబాటులో మెరుగైన ప్రభుత్వ విద్య, వైద్యం ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అందరూ పనిచేయడానికి ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అక్కడ దాదాపు 90శాతం మంది ప్రజలకు ఏదో ఒక రంగంలో నైపుణ్యం ఉన్నది. అక్కడి సంపన్నులపై ఒక శాతం సంపద పన్ను అధనంగా వేస్తున్నారు. ఇక్కడ మాదిరిగా కార్పొరేట్ పన్నుల్లో రాయితీలు ఇవ్వడం, ఉద్యోగాల కల్పన పేరుతో భూముల్ని తేరగా ఇచ్చే విధానాలు లేవు. పైగా ఆ దేశాల నుంచి నల్లధనం తగించడం దుర్గభం.

మన దేశ ఆర్థిక వ్యవస్థలో అంతర్గతంగా ఇమిడి ఉన్న పలు బలహీనతలను సవరించకుండా, పెరుగుతున్న స్థూల జాతీయాభివృద్ధి ఫలాలు అందరికీ చెందేలా చర్యలు తీసుకోకుండా, భారత్ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తోందని చాటుకోవడం ఆత్మ వంచనే అవుతుంది.

'కరి మింగిన వెలగపండు పైకి గుండ్రంగా గాను, పెద్దదిగాను కనిపిస్తుంది. కానీ లోపల మాత్రం అంతా గొల్లే ! మన దేశ ఆర్థిక వ్యవస్థ కూడా అలాగే ఉందన్నది వాస్తవం.

**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్. 9849328496.**

# భారత దేశ రూపాయి పతనం

## ఆర్థిక వ్యవస్థపై ప్రాణాత్మక ప్రభావం!



భారత దేశ రూపాయి విలువ క్షీణత గత దశాబ్దంలో క్రమంగా తీవ్రతరం అవుతూ వచ్చింది. 2013 సంవత్సరంలో అమెరికా కరెన్సీతో పోలిస్తే రూపాయి విలువ సుమారు రూ.68 స్థాయికి చేరిన సందర్భం దేశ ఆర్థిక స్థిరత్వంపై తీవ్రమైన ఆందోళనను కలిగించింది. ఆ తరువాత కొన్ని ఆర్థిక సంస్కరణలు అమలులోకి వచ్చినప్పటికీ 2020 తరువాత రూపాయి పరిస్థితి మళ్లీ బలహీన దశలోకి ప్రవేశించింది. 2022 సంవత్సరంలో రూపాయి విలువ తొలిసారిగా 80 స్థాయిని దాటడం భారత ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక మలుపుగా మారింది. ఈ పరిణామం లోతైన నిర్మాణాత్మక సమస్యలను స్పష్టంగా బయటపెట్టింది.

2023 సంవత్సరంలో రూపాయి విలువ సగటుగా రూ.82 నుండి రూ.83 మధ్య కదలాడింది. అదే కాలంలో దిగుమతుల వ్యయం పెరగడం చమురు ధరల ఒత్తిడి అధికమవడం విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ పెరగడం వంటి అంశాలు రూపాయిపై నిరంతర ఒత్తిడిని కలిగించాయి. 2024 సంవత్సరంలో రూపాయి విలువ మరింత దిగజారి రూ.84 నుండి రూ.85 స్థాయికి చేరింది. 2025 చివరి నాటికి 2026 ప్రారంభంలో రూపాయి విలువ కొన్ని సందర్భాలలో రూ.88 నుండి రూ.90 స్థాయిని తాకింది. ఈ స్థాయి రూపాయి చరిత్రలో అత్యంత బలహీన దశలలో ఒకటిగా పరిగణించబడుతోంది.

రూపాయి విలువ పతనం భారత ప్రజల కొనుగోలు శక్తిపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపింది. 2019 నుండి 2024 మధ్యకాలంలో వినియోగ వస్తువుల ధరలు సగటుగా 25% నుండి 35% వరకు పెరిగినట్లు వివిధ ఆర్థిక అధ్యయనాలు సూచిస్తున్నాయి. అదే సమయంలో ఆదాయ వృద్ధి రేటు 8% నుండి 10% మధ్య పరిమితమైంది. ఆదాయ పెరుగుదల వ్యయ పెరుగుదలతో సరిపోలకపోవడం ప్రజల కొనుగోలు సామర్థ్యాన్ని గణనీయంగా తగ్గించింది. మధ్యతరగతి కుటుంబాలలో పొదుపు రేటు 2012 సంవత్సరంలో ఉన్న 34% స్థాయి నుండి 2024 నాటికి 29% కంటే తక్కువ స్థాయికి పడిపోయింది.

రూపాయి బలహీనత దిగుమతి ఆధారిత ద్రవ్యోల్బణాన్ని వేగవంతం చేసింది. భారత దేశం తన చమురు అవసరాలలో సుమారు 85% దిగుమతి చేసుకుంటోంది. రూపాయి విలువ ప్రతి 5% తగ్గినప్పుడు ఇంధన దిగుమతి వ్యయం సుమారు 7% నుండి 8% వరకు పెరుగుతున్నట్లు ఆర్థిక విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితి రవాణా వ్యయాలు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు పారిశ్రామిక ఉత్పత్తుల ధరలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఫలితంగా వినియోగ ధరల పెరుగుదల రేటు 2022 నుండి 2024 మధ్య 6% కంటే ఎక్కువ స్థాయిలో కొనసాగింది.

ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై కూడా రూపాయి పతనం గణనీయమైన ఒత్తిడిని కలిగించింది. 2023 నుండి 2025 మధ్యకాలంలో దిగుమతి సంబంధిత సబ్సిడీలపై వ్యయం పెరిగింది. 2021 సంవత్సరంలో జాతీయ ఆదాయంలో 6.7%గా ఉన్న ఆర్థిక లోటు 2024 సంవత్సరంలో 5.9% స్థాయికి చేరినప్పటికీ రూపాయి బలహీనత కారణంగా మళ్లీ ఒత్తిడికి లోనయ్యే పరిస్థితి ఏర్పడింది. విదేశీ కరెన్సీలో తీసుకున్న ప్రభుత్వ రుణాల తిరుగుబాటు వ్యయం రూపాయి పతనంతో 10% నుండి 15% వరకు పెరిగిన సందర్భాలు నమోదయ్యాయి.


ప్రైవేట్ రంగం రూపాయి విలువ తగ్గుదల వల్ల మరింత సున్నితమై న ప్రభావాన్ని ఎదుర్కొంది. విదేశీ రుణాలపై ఆధారపడిన సంస్థల లాభ మార్జిన్లు 2022 నుండి 2024 మధ్య 5% నుండి 12% వరకు తగ్గినట్లు కార్పొరేట్ ఆర్థిక నివేదికలు సూచిస్తున్నాయి. పెట్టుబడి విస్తరణ ప్రణాళికలు వాయిదా పడటం ఉపాధి సృష్టి మందగించడానికి దారి తీసింది. ఈ పరిణామం ఆర్థిక వృద్ధి గమనాన్ని బలహీనపరిచింది.

ఎగుమతుల విషయంలో రూపాయి బలహీనత కొంత ప్రయోజనాన్ని ఇచ్చినప్పటికీ ఆ ప్రయోజనం పరిమితంగానే మిగిలింది. భారత ఎగుమతులలో సుమారు 60% దిగుమతి ముడి సరుకులపై ఆధారపడిన రంగాలవల్ల రూపాయి పతనం ముడి సరుకుల వ్యయాన్ని పెంచింది. అందువల్ల ఎగుమతుల వృద్ధి రేటు 2022 నుండి 2024 మధ్య సగటుగా 4% నుండి 6% మధ్యనే కొనసాగింది.

రూపాయి పతనం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్రమైన ప్రభావాన్ని చూపింది. ఎరువులు డీజిల్ వ్యవసాయ యంత్రాలు అధికంగా దిగుమతి ఆధారితమైనవి కావడంతో వ్యవసాయ వ్యయం 2022 నుండి 2024 మధ్య సుమారు 18% పెరిగింది. అదే కాలంలో వ్యవసాయ ఉత్పత్తులకు లభించిన ధరల పెరుగుదల 10% కంటే తక్కువ స్థాయిలోనే నిలిచింది. ఈ వ్యత్యాసం రైతుల కొనుగోలు శక్తిని బలహీనపరిచింది.

రూపాయి విలువ క్షీణత దీర్ఘకాలంలో సామాజిక ఆర్థిక అసమానతలను పెంచే ప్రమాదాన్ని కలిగి ఉంది. ఉన్నత ఆదాయ వర్గాలు ఆస్తులు పెట్టుబడుల ద్వారా కొంత స్థిరత్వాన్ని సాధించగలిగినప్పటికీ మధ్యతరగతి దిగువ ఆదాయ వర్గాలు నేరుగా ధరల భారాన్ని మోసుకుంటున్నాయి. 2018 సంవత్సరంలో సగటు కుటుంబ ఆదాయంలో వినియోగ వ్యయం సుమారు 60% స్థాయిలో ఉండగా 2024 నాటికి అది 70%కు పైగా చేరింది. ఈ మార్పు పొదుపు సామర్థ్యం తీవ్రంగా తగ్గినదానికి స్పష్టమైన సూచన. వినియోగం తగ్గినప్పుడు ఉత్పత్తి రంగం మందగిస్తుంది. ఉత్పత్తి మందగించి నప్పుడు ఉపాధి అవకాశాలు క్షీణిస్తాయి. ఉపాధి తగ్గినప్పుడు ఆదాయాలు స్థిరంగా ఉండిపోతాయి లేదా తగ్గుతాయి. ఈ శ్రేణి ప్రభావం ఆర్థిక వ్యవస్థను ఒక దుష్పరిణామ చక్రంలోకి నెట్టింది. ఈ పరిస్థితి కొనసాగితే ఆర్థిక వృద్ధి గణాంకాల పరిమితిలోనే నిలిచిపోయే ప్రమాదం ఉంది.

విదేశీ పెట్టుబడుల పరంగా రూపాయి అస్థిరత ఒక ప్రతికూల సంకేతంగా మారింది. 2021 సంవత్సరంలో విదేశీ పెట్టుబడుల ప్రవాహం జాతీయ ఆదాయంలో సుమారు 2.5% స్థాయిలో ఉండగా 2023 సంవత్సరంలో అది 1.8% కంటే తక్కువ స్థాయికి పడిపోయింది. ఈ తగ్గుదల కరెన్సీ స్థిరత్వం ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తోంది.




భవిష్యత్ దశలో రూపాయి విలువ దిశ అంతర్జాతీయ చమురు ధరలు విదేశీ పెట్టుబడి ప్రవాహాలు దేశీయ తయారీ సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. చమురు ధరలు బ్యారెల్‌కు రూ.7500 సమీప స్థాయిలో కొనసాగితే రూపాయి విలువపై మరింత ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉంది. విదేశీ పెట్టుబడుల ప్రవాహం మెరుగుపడకపోతే 2026 నుండి 2027 మధ్యకాలంలో రూపాయి విలువ రూ.92 నుండి రూ.95 స్థాయికి చేరే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భారత రిజర్వ్ బ్యాంక్ జోక్యాలు తాత్కాలిక స్థిరత్వాన్ని అందించినప్పటికీ దీర్ఘకాలిక పరిష్కారాలకు నిర్మాణాత్మక సంస్కరణలు అవసరం. దిగుమతి ఆధారాన్ని తగ్గించడం దేశీయ తయారీ సామర్థ్యాన్ని విస్తరించడం శక్తి రంగంలో స్వయం సమృద్ధి సాధించడం రూపాయి బలాన్ని కాపాడేందుకు కీలక మార్గాలుగా మారాయి. 2030 నాటికి చమురు దిగుమతి ఆధారాన్ని 85% నుండి 70% స్థాయికి తగ్గించగలిగితే రూపాయి స్థిరత్వానికి అనుకూల వాతావరణం ఏర్పడే అవకాశం ఉంటుంది.


చివరగా చెప్పవలసిన విషయం రూపాయి విలువ పతనం ఒక సంఖ్యాత్మక పరిణామంగా మాత్రమే చూడలేము. ఇది ప్రజల జీవన ప్రమాణాలు సామాజిక స్థిరత్వం ఆర్థిక భవిష్యత్‌పై ప్రభావం చూపుతున్న గంభీర సంకేతం. ఈ సంకేతాన్ని సకాలంలో గుర్తించి సరైన విధాన చర్యలు తీసుకోకపోతే ఆర్థిక వృద్ధి ప్రజల జీవన ప్రమాణాల నుండి మరింత దూరమయ్యే ప్రమాదం ఉంది. రూపాయి స్థిరత్వం ప్రజల కొనుగోలు శక్తి పునరుద్ధరణకు ఆర్థిక సమతుల్యత సాధనకు దీర్ఘకాలిక అభివృద్ధికి మౌలిక ఆధారంగా మారింది.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
కాకతీయ విశ్వవిద్యాలయం

# పెళ్లిళ్లు ఎందుకు ప్రదర్శనాలయ్యాయి?





పెళ్లి అనేది ఒకప్పుడు రెండు కుటుంబాల కలయిక. ఆ కలయికలో ఆనందం ఉండేది, ఆప్యాయత ఉండేది, కన్నీళ్లు ఉండేవి అవి సంతోషపు కన్నీళ్లు. కానీ ఈ రోజుల్లో పెళ్లిళ్లు ఆనందం కంటే ఎక్కువగా ప్రదర్శనల సముదాయం అయ్యాయి. ఒకప్పుడు పెళ్లి అంటే దేవాలయ గుడారంలో నలుగురితో జరిగిన పవిత్ర వేడుక. ఇప్పుడు పెళ్లి అంటే స్టేజ్, కెమెరాలు, డిజె, లైటింగ్స్, డెకరేషన్లు, డ్రమాటిక్ ఎంట్రీలు, విపరీతమైన ఖర్చులు. ప్రేమ కన్నా ప్రదర్శన ఎక్కువ. సంబంధం కన్నా పోటీ ఎక్కువ.

ఎవరైనా పెళ్లి అని చెప్పగానే మొదటి ప్రశ్న: "ఫంక్షన్ హాల్ ఎక్కడ? మెనూ కవమిటి? లైవ్ బ్యాండ్ ఉందా? ఎన్ని ఐటెంలు వడ్డిస్తారు?" సంబంధం గురించి ఎవరూ ప్రశ్నించరు. పెళ్లి తర్వాత ఆ ఇద్దరి జీవితాలు ఎలా ఉండాలి అన్న ప్రశ్న ఎవరూ అడగరు. పెళ్లి రోజు బాగా కనిపిస్తుందా అన్నదే ప్రధాన పరామర్శ.

పెళ్లిళ్లు ఒకప్పుడు కుటుంబాల చేతులతో కట్టిన వేడుకలు. ఇప్పుడు ఈ వేడుక ఒక పెద్ద ప్రొడక్షన్ గా మారిపోయింది. ఈవెంట్ మేనేజ్మెంట్ టీంలు, ఫోటోగ్రా ఫర్లు, కోవీడియోగ్రాఫర్లు, డిజైనర్లు, మెనూ స్పెషలిస్టులు ఇవన్నీ కలిసి పెళ్లిని ఒక సినిమా సెట్లా తయారు చేస్తున్నారు. వధూవరులు కథానాయకులు, తల్లిదండ్రులు నిర్మాతలు, బంధువులు ప్రేక్షకులు. ఆ పెళ్లి ఎంత ఖరీదుగా జరిగినా దాని తర్వాతి జీవితంలో ప్రేమ ఉండాలంటే ఒక చిన్న చిరునవ్వే చాలుతుంది. కానీ ఆ చిరునవ్వుకు విలువ ఇవ్వడానికి మనం ఈ ప్రదర్శనలో సమయం కూడా పెట్టడం లేదు.

పెళ్లిళ్లలో ప్రదర్శన పెరగడం అంటే వ్యాపారం పెరగడం. కానీ ప్రేమ పెరగడం కాదు. వందలాది ఫోటోలు, వేల వీడియోలు, సోషల్ మీడియా రీల్స్ ఇవన్నీ పెళ్లిని మరచిపోలేని అనుభూతిగా చూపుతున్నాయి. కానీ వాస్తవంలో అలా ఉందా? రెండు రోజుల మెరుపుల తర్వాత జీవితమంతా నిశ్శబ్దం. ఆ నిశ్శబ్దం మీద వెలుగులు వేయడానికి రీల్స్ చేయలేం. ఒకప్పుడు పెళ్లి ఓర్పుతో సాగేది, ఇప్పుడు పెళ్లి ఓవరాక్షన్తో సాగుతోంది.

పెళ్లి తేదీ ముందు తల్లిదండ్రులు ఆందోళన పడేది "పిల్లలు ఒకరికి ఒకరు నచ్చుతారా?" అని. ఇప్పుడు వాళ్ళ ఆందోళన: "అతిథులకు మంచి పేరు వస్తుందా?" ఒక తరం ప్రేమ కోసం పెళ్లిళ్లు చేసుకుంది. ఇప్పుటి తరం పెళ్లి కోసం ప్రేమను చేస్తోంది అని చెప్పడమే నిజానికి దగ్గర.

ఒక పెట్టిన పెళ్లికి ఒకప్పుడు రెండు వంటకాలే సరిపోతుండేవి. ఇప్పుడు నలభై ఐటెంలు పెట్టినా "ఇంకోటి మిస్ అయింది" అనేవారు. నిజానికి ఈ ఆహారం మన కడుపు కోసం కాదు మన అహంకారం కోసం. మన పరువు కోసం. మన పోటీ కోసం. అప్పుడు ప్రశ్న రావాలి: పరువు పెరగడం మంచి విషయమో, లేక మనసు పెరగడం మంచి విషయమో? కారణం, పరువు పెరగడానికి పెట్టే డబ్బు ఒక రాత్రి కథ. కానీ మనసు పెరగడం జీవితాంతం ఆనందం.

పెళ్లి అనే పండుగ మనం మెల్లగా మిఠాయిలతో ముంచేసి. మెరుపులతో కప్పి, డబ్బు వర్షం కురిపించి అది ఒక భారంగా మార్చేశాం. ఎందుకంటే ఈ ఖర్చులన్నీ చివరకు భారమే. పెళ్లి కోసం అప్పులు తెచ్చుకుంటున్న కుటుంబాలు ఈ సమాజంలో వేల సంఖ్యలో ఉన్నాయి. వధువు తండ్రి మౌనం ఎందుకు? అతని భుజాల మీద ఉన్న అప్పు బరువు. వరుడి కుటుంబం ఆశలు ఎందుకు అంత ఎక్కువ? ఈ సమాజం అతనిని ఆ దిశగా నడిపించింది. పెళ్లి అనే పవిత్రమైన బంధం ఇప్పుడు చిల్లర లెక్కల బంధంగా మారిపోవడం మనిషితనానికి అవమానం కాదు?

కెమెరాలో చూపే నవ్వులు నిజంగా చూపే నవ్వులేనా? అవి ప్రకాశవంత మైన లైటింగ్ కోసం చేసిన ఫోర్స్ స్మైల్స్ కాదు? వధూవరుల జీవితంలో తొలి రోజు ఈ ప్రదర్శనలతో నిండిపో వడం వాళ్ళ భవిష్యత్తు లో నిజమైన సంభాషణలు మొదలుకావ డానికే సమయం ఉండటం లేదు. ఆ ఇద్దరూ ఒక్కరినొక్కరు తెలుసుకునే ధైర్యం కన్నా, సోషల్ మీడియా కోసం ఫోటోల సంఖ్య ఎక్కువ. ఈ రియాలిటీని చూస్తే ఒక్క ప్రశ్న మన మనసులో పుడుతుంది: ఈ సమాజం పెళ్లిళ్లను పూర్తిగా కోల్పోయిందా? కాదు. మనము కోల్పోయింది పెళ్లి అర్థం. మనము పెంచుకున్నది పెళ్లి రూపం. ఒకప్పుడు పెళ్లి అంటే మంగళసూత్రం బిగించే శబ్దం. ఇప్పుడు పెళ్లి అంటే ఫైరువర్క్స్ శబ్దం. ఒకప్పుడు పెళ్లి అంటే శుభం. ఇప్పుడు పెళ్లి అంటే "షో". మనిషి నిజంగా ఏమీ కోరకపోవచ్చు. అతడికి కావలసింది ప్రేమ, అర్థం చేసుకోవడం, తోడు. కానీ మనం ఇచ్చేది లైట్లు, ఖర్చులు, అలంకరణలు. జీవితం ప్రారంభమయ్యే రోజునే నిజమైన ప్రేమ శీజవతీంష్ఘుంశీష అయిపోయేంత ప్రదర్శన పెరిగింది. పెళ్లిళ్లు మళ్ళీ ప్రేమ పండుగలుగా మారాలంటే ఈ సమాజం ముందుగా తన అహంకారాన్ని దింపుకోవాలి. సంబంధాలు కొనుగోలు లిస్టులు కావు. మానవత్వం ఫోటో ఆల్బం కాదు. జీవితం ప్రదర్శన కాదు. పెళ్లి రోజున ఎంత ఖర్చు చేశామన్నది కాదండి పెళ్లి తర్వాత జీవితంలో ఎంత ప్రేమ పెట్టామన్నదే అసలు ప్రమాణం. పెళ్లి నేల మీద చేసే పద్ధతి కాదు గుండె లోపల చేసే ఒప్పందం. అది ప్రదర్శన వేదిక కాదు. అది జీవిత ప్రయాణం మొదటి అడుగు. ఆ అడుగు నిజమైనదిగా ఉండాలి ఆ శబ్దం సమాజానికి వినిపించకపోయినా వధూవరుల గుండెల్లో ప్రతిధ్వనించాలి.




**డా. సూర్యదేవర రామకృష్ణ**
**9490754169**

# నిర్లక్ష్యపు నీడలలో శాతవాహనుల తొలి రాజధాని

**జనవరి 25... జాతీయ పర్యాటక దినం**

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించి నంత వరకు , శాత వాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అను కుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లానే వారి మూల పురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. నాటి జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ .ల, నేటి జిల్లా కేంద్రమైన జగిత్యాలకు 27కి.మీల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గ టూరు మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాలలోని పుట్ట కోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాల కులైన శాతవాహనుల తొలి రాజులకు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణా లలో వర్ణించ బడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను, కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎవి ట్రాఫిక్ అని సెంటు (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరిశర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో, ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడ గలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన "మహా తలవర, మహా సేనాధిపతి పతిస" అను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేద్రముగా ఏలిన చివరి శుంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగో బదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వరాజుల నాణెము లు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుస గా పాలించినట్లు తార్కాణం ఇచ్చు చున్నదని పురావస్తు శాఖ మాజీ డైరక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శా స్త్రీ సోదాహరణంగా నిరూపించారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపిలోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా, కోటిలింగాల శాతవాహ నుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు, ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస్తగతం చేశారు. వానిలో "రజో శాతవాహ, రజోసాతకం నిస" అని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజం గా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెములను బట్టి శాతవాహన వంశ మూల పురుష డైన శాతవాహనుడు ఆంధ్రగోపులను, శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాత వాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో భాగమై, ఆంధ్ర భృత్య లుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకు న్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు , రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణ య్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వర్ణించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతి లోని గోదా వరి వర్ణన ఆధారంగా , లభ్యమై నట్లు ముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని తెలియు చున్నది. కోటి లింగాల సమీపమున గల గుట్ట జైన మునులకావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. సమీపాన క్రీ.పూ. రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భ గృహాలకు ఉమ్మడి మంటపముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖగర్భ గృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగరూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదా వరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమలున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటక శాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్రకు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటి లింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవుతున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపు టంచున పయనిసున్నది. స్థానికుల, దాతల చేయూత, ధర్మకర్తల మండళ్ళ కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచుకుంది. పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భా లలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన - నీటి మూటలు గానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు, చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్టడంపై, నిర్ణయాత్మక కార్యక్ర మాలను చేపట్టడంలో ఆలసత్వా న్నే ప్రదర్శించారు. ఈ కారణంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాచీన చరిత్రకు సాక్షీ భూతంగా నిలిచిన కోటిలింగాల నేడు కాలగర్భంలో కలిసి పోయే ప్రమాదంలో ఉంది. శ్రీపాద పాజెక్టు నిర్మాణ చర్యలలో భాగంగా చారిత్రక గ్రామానికి వరద ముప్పు భయభ్రాంతులకు గురి చేస్తున్నది. దీనితో ఈ గ్రామ చరిత్ర పుటల నుంచి కనుమరుగు అయ్యే ప్రమాదమూ లేకపోలేదు. ఈ విషయాన్ని ఆలస్యంగానైనా గ్రహించిన జిల్లా మేధావి వర్గం, కోటి లింగాలను పరిరక్షించే చర్యలు గైకొనాలవి గత ప్రభుత్వానికి విన్నవించింది. రాష్ట్ర రాజధాని నుండి సైతం ఈ అంశంపై అవగాహన కలిగిన దివంగత ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్ రావు, మల్లేపల్లి లక్ష్మయ్య, ఆచార్య జయధీర్ తిరుమల రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజిరెడ్డి, ఐకాస కన్వీనర్ కోదండరాం, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు కవిత, కుర్రా జితేంద్ర బాబు, జైకిషన్, కవి గాయకులు దేశపతి శ్రీనివాస్ లాంటి మేధావులను రప్పించి, కోటిలింగాల పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించి, తద్వారా గత ప్రభుత్వం దృష్టి ఆకర్షించి, పరిరక్షిం చే ప్రయత్నం చేసింది. అపురూప నాణేలు లభ్యమైన కోటిలింగాల గ్రామం ఖాళీ అయితే, త్రవ్వకాలకు మరింత సానుకూలత ఉండగలదనే ప్రతిపాదన అందుకున్న రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ చెన్నారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి, కోర్ కమిటీ నిర్ణయాన్ని అనుసరించి తవ్వకాలు జరిపేలా కృషి సల్పగల మని ప్రకటించి నామ మాత్రపు తవ్వకాలు చేపట్టి చేతులెత్తేయడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు గురికాకుండా ఆలంపూర్ లో నిర్మించినట్లు, కోటిలింగాల పరిర క్షణ గోడలు నిర్మించాలనే ప్రతిపా దన చాలా కాలంగా కాగితాలకే పరిమిత మైంది. గతంలో నాటి సంబంధిత మంత్రి పొన్నాల లక్ష్మయ్య వద్ద ప్రతిపాదనలు ఉన్నా, పట్టించు కోలేదు. తెరాస ప్రభుత్వ సంబంధిత కార్యదర్శి వెంకటేశం దర్శించి, తగు చర్యలు తీసుకునేందుకు సానుకూలత వ్యక్తం చేశారు. ఇలా ఉంటే తెరాస ప్రభుత్వంలో నాటి మంత్రి, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ చొరవ కృషి, కృత నిశ్చయం ఫలితంగా, పర్యాటక శోభను సంతరింప చేయాలనే తపన కారణంగా, 2018 జనవరి 6వ తేదీన నాటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్, చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ల చేతుల మీదుగా రెండు బోట్లను ప్రారంభించారు. 50 సీట్ల కెపాసిటీతో "శాతకర్ణి", 25 సీట్లు కెపాసిటీ గల "పులోమావి" తో పాటు 4 సీటర్ల స్పీడ్ బోట్ ను ప్రారంభించా రు. పర్యాటక సంబంధంగా ఎంతో చేయాల్సి ఉంది. రాష్ట్ర చరిత్రతో విడదీయ రాని సహస్రా బ్దుల సంబంధాన్ని కలిగిన అపు రూప చారిత్రక బంధాన్ని తత్సం బంధ ఆధారాలను పరిరక్షిం చి, గోదావరి వద్ద రక్షణ గోడ నిర్మిం చి, కోటిలింగాల ఉనికిని కరు మరుగు కాకుండా ఉండగలం దులకు ప్రత్యేక చర్యలు చేపట్టా ల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉన్నాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# విద్యార్థి జీవితంలో చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం

- క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వానికి దోహదం
- పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 26న బహుమతులు
- అక్షర పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ కృష్ణగౌడ్




**తాండూరు, జనవరి 24 (జనంసాక్షి) :** విద్యార్థి జీవితంలో చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అక్షర పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని అక్షర పాఠశాల లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని నిర్వహించిన మూడు రోజుల వార్షిక క్రీడోత్సవాలు ఇంటర్ నేషనల్ స్పోర్ట్స్ మిట్ అత్యంత వైభవంగా, క్రీడాస్ఫూర్తితో మరియు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ క్రీడా సంబరాలు పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ అక్షర పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నదని ఈ క్రీడోత్సవాలు మరోసారి చాటి చెప్పాయి. ప్రారంభోత్సవం తేదీ 22వార్షిక క్రీడోత్సవాలకు 22వ తేదీన ఘనమైన ప్రారంభం లభించింది. పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ కృష్ణ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని, క్రమశిక్షణను, నాయకత్వ గుణాలను అలవరుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు చేసిన మార్చ్ పాస్ట్ కార్యక్రమం అందరినీ విశేషంగా ఆకట్టుకుని క్రీడాస్ఫూర్తిని మరింత ఉద్దీపింపజేసింది.

### పోటీల వివరాలు..

మూడు రోజుల పాటు పాఠశాల మైదానంలో క్రీడా సందడి నెలకొంది. విద్యార్థులను హౌస్?ల వారీగా విభజించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కబడ్డీ, ఖో–ఖో జట్లుగా ఆడే ఆటలు 100 మీటర్ల పరుగు, రిలే రేస్ లాంగ్ జంప్, షాట్ పుట్ వంటి అథ్లెటిక్స్ హోరాహోరీగా సాగాయి. అలాగే చిన్నారుల కోసం లెమన్ అండ్ స్పూన్, సాక్ రేస్ వంటి సరదా ఆటలను నిర్వహించగా, పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

### ముగింపు వేడుకలు..

చివరి రోజైన 24వ తేదీ సాయంత్రం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫారెస్ట్ రేంజ్ అధికారులు శ్రీదేవి సరస్వతి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలు విద్యార్థుల జీవితాన్ని క్రమశిక్షణతో తీర్చిదిద్దుతాయని, భవిష్యత్‌లో వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి క్రీడాస్ఫూర్తి ఎంతో దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఫైర్ స్టేషన్ అధికారి గడ్డం జలంధర్ రెడ్డి, అసిస్టెంట్ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీధర్, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ అభిలాష్ రెడ్డిలు హాజరై విజేతలకు పతకాలు, ట్రోఫీలు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు.

### పాఠశాల యాజమాన్యం, నాయకత్వం

ఈ క్రీడోత్సవాల విజయానికి పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ కృష్ణ గౌడ్ ప్రత్యేక పర్యవేక్షణ అందించారు. విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా పాఠశాల ముందుకు సాగుతున్నదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా పాఠశాల డైరెక్టర్లు ప్రవీణ్, యూనస్, రవీందర్, శ్రీకాంత్, శోభా రాణిఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సంపూర్ణ సహకారం అందించారు.

### బహుమతి ప్రదానం...

జనవరి 26న మూడు రోజుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున అధికారికంగా బహుమతుల ప్రదానం చేయనున్నట్లు పాఠశాల యాజమాన్యం వెల్లడించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన హౌస్?కు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీ అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పీ.ఈ.టీలు విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ పిల్లలు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొంటూ ప్రతిభ కనబరచడం చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. అక్షర పాఠశాలలో నిర్వహించిన ఈ మూడు రోజుల వార్షిక క్రీడా సంబరాలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ, శారీరక–మానసిక వికాసానికి బలమైన పునాది వేసేలా అత్యంత విజయవంతంగా ముగిశాయి.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**వెల్దండ, జనవరి 24 (జనంసాక్షి) :** ఆయుష్మాన్ భారత్ సేవల అమలుపై కలెక్టర్ ఆరా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓపీ నమోదు విభాగం, ల్యాబొరేటరీ, ఇన్‌పేషెంట్ వార్డు సహా ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని ఆదేశించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ పథకం కింద అందిస్తున్న వైద్య సేవల అమలు తీరుపై ఆరా తీశారు. రోగులకు వైద్యం సక్రమంగా అందుతున్నదీ, అవసరమైన సదుపాయాలు ఉన్నాయా అనే విషయాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన నూతనంగా నిర్మిస్తున్న భవనాలను కలెక్టర్ పరిశీలించి వెంటనే పూర్తి చేసి ఆసుపత్రిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ డీఎంహెచ్వోను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాడని ప్రభుత్వాసుపత్రి వైద్యుల ప్రథమ కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎంహెచ? డాక్టర్ రవి కుమార్, డిప్యూటీ డిఎంహెచ? బీమా నాయక్, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్, డాక్టర్ సింధు, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్, ఆర్ ఐ శంకర్ నాయక్, వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి హాజరైన కొమ్మూరి



**చేర్యాల, జనవరి 24 (జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆకునూరు గ్రామంలో లబ్దిదారులకు మంజూరైన ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో గృహ ప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదల కళ నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పూరి గుడిసె లేని గ్రామంగా తీర్చి దిద్దుతూ ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆకునూర్ గ్రామ సర్పంచ్ కొమ్మురవి, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్, రాంపూర్ సర్పంచ్ శెట్టే కొమురయ్య, ఆత్మకమిటి డైరెక్టర్ జంబుల వెంకట్ రెడ్డి, ఆకునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, నాయకులు బోయిని రాజు, శెవల్ల రాజయ్య, కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ తోల్ల రాజేశ్వరి, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులకు శిక్షణ



**మేడ్చల్ మల్కాజిగిరి, జనవరి 24 (జనం సాక్షి) :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులు, అదనపు రిటర్నింగ్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారుల విధులు, బాధ్యతలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నామినేషన్ల పరిశీలన విధానం, పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. అలాగే పోస్టల్ బ్యాలెట్?లు, బ్యాలెట్ పేపర్లు జారీ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలు, పోలింగ్?కు ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ అనంతరం చేపట్టాల్సిన చర్యలపై వివరంగా శిక్షణ ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు చేయవలసిన ఖర్చుల వివరాలు, ఖర్చుల ఖాతాల నిర్వహణ, ఖర్చుల పర్యవేక్షణ అంశాలపై కూడా అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం జరిగే ఓట్ల లెక్కింపు విధానం, ఫలితాల ప్రకటనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి సాంబశివరావు, శిక్షణ మరియు మానవ వనరుల నిర్వహణ నోడల్ అధికారి విజయకుమారి, మాస్టర్ ట్రైనర్స్ మురళీకృష్ణ, వేణు కుమార్, వెంకటేష్, అలాగే ఎన్నికల నిర్వహణలో పాల్గొననున్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్ర ప్రతిభను చాటాలి



**శేరిలింగంపల్లి, జనవరి 24 (జనంసాక్షి) :** రాజస్థాన్‌లో త్వరలో జరగనున్న మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రతిభను చాటాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం రంగారెడ్డి జిల్లా ఆథ్లెట్లకు ఆయన ట్రాక్ సూట్ల అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజస్థాన్ ఆజ్మీర్ లో జనవరి 30 నుండి ఫిబ్రవరి 4 వ తేది వరకు నిర్వహించే జాతీయస్థాయి మాస్టార్ అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర నుండి ప్రాతినిధ్యం వహించే రంగారెడ్డి మాస్టర్స్ అథ్లెట్లు తమ సత్తా చాటాలని ఆయన ఆకాంక్షించారు. గత కొద్ది రోజులుగా పిజెఆర్ స్టేడియంలో జిల్లా అట్లెట్లంతా ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారని, వారు కనబరుస్తున్న కఠోర శ్రమ, తదనగుణ శిక్షణద్వారా ఫలితాలు ఉత్తమంగా ఉంటాయని తాను విశ్వసిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షుధు నూనె సురేందర్. ప్రధాన కార్యదర్శి దర్మపురి స్వాతి గౌడ్, ట్రెజరర్ శివలీల రెడ్డి, చిరంజీవులు, పురుషోత్తం, రామారావు నిరూప్ రెడ్డి, నాగలక్ష్మి, సుష్మీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, జనవరి 24 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి తాండూరు నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్, యాలాల్, తాండూరు, పెద్దేముల్, కోట్పల్లి మండలాలతోపాటు, తాండూరు పట్టణానికి చెందిన 200 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 75,00,000/– (డెబ్బై ఐదు లక్షల) విలువ గల సీఎంఆర?ఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**బొంరాస్‌పేట, జనవరి 24 (జనం సాక్షి) :** గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బురాన్పూర్, మేడిచెట్టుతండాలో నూతన గ్రామపంచాయతీ భవనాలను కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు సుదర్శన్ రెడ్డి, రవి నాయక్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం దుద్యాల మండలం చిల్ముల్ మైలారం గ్రామంలో ఉపరితల జల భాండాగారానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో వెంకన్ గౌడ్, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు జయకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, ఆయా గ్రామాల ఉపసర్పంచులు సంగమేశ్వర్, సోనా రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ నాయక్, భీమయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శులు యాదయ్య, తార్య నాయక్ ,ఆయా గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీపరులైన వ్యక్తులను ఎన్నికలలో ఎన్నుకోండి

- సీనియర్ న్యాయవాది కే గోపి శంకర్ యాదవ్

**హయత్‌నగర్, జనవరి 24 (జనం సాక్షి) :** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ సి సి ల ఆధ్వర్యంలో 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం ను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రంగారెడ్డి జిల్లా కోర్ట్ సీనియర్ న్యాయవాది కే గోపి శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. కళాశాల ప్రిన్సిపల్ వి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యానికి ఓటరు వెన్నెముక లాంటివాడని, ఎన్నికల సంఘం దేశంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరినీ ఓటు నమోదు చేసుకొనుటకు, నిజాయితీగా ఎన్నికల్లో ఓటు వేయటకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని వారు వివరించారు. కె గోపి శంకర్ యాదవ్ మాట్లాడుతూ దేశ ఎన్నికల నిర్వహణలో వివిధ రకాల ప్రభావాలలో డబ్బు యొక్క ప్రాధాన్యత రోజు రోజుకు పెరిగిపోతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు నిజాయితీపరులైనటువంటి వ్యక్తులను ఎన్నికలలో గెలిపించుటకు నిరంతరం ప్రయత్నం చేయాలని వారు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడు తమ ఓటును నమోదు చేసుకొనుటకు ఎన్నికల సంఘం సంవత్సరం పొడవునా అవకాశం కల్పిస్తుందని, విద్యార్థినీ విద్యార్థులు ఓటు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిర, అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి నరసింహా, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి శ్రీపతి నాయుడు, రాజనీతి శాస్త్ర




విభాగానికి చెందిన డాక్టర్ వి నాగరాజ్ యాదవ్, డాక్టర్ ఈ యాదగిరి రెడ్డి, ప్రొఫెసర్ నాగేంద్ర, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శారదా దేవి, ఎన్ సి సి ఏఎన? డాక్టర్ ధనరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత, లైబ్రేరియన్ డాక్టర్ ఆనంద్ దుర్గ ప్రసాద్, డాక్టర్ గీత నాయక్, డాక్టర్ పులి రమాదేవి, డాక్టర్ హవేజ్ డాక్టర్, శ్రీపాద గంగాధర్, మల్లేష్, డాక్టర్ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**హయత్‌నగర్, జనవరి 24 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనే డిమాండ్ తో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆటోనగర్ లోని టీసీఐ కంపెనీ యాజమాన్యానికి, ఐలా మేనేజర్ కు సిఐటియు నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు. ఆటోనగర్ క్లస్టర్ లోని నవత ట్రాన్స్పోర్ట్, హుండాయ్ కార్స్, అశోక్ లేలాండ్, టాటా మోటార్స్, జాస్పర్, మహీంద్రా కార్ సర్వీస్, మేనేజర్లకు సమ్మె నోటీసులను అందచేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సిఐటియు మాజీ ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, హయత్ నగర్ సర్కిల్ సిఐటియు కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య, సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ముశము నరహరి, సిఐటియు నాయకులు బూరెల్లి భాస్కర్, దయానంద్, సుదీర్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# దండకారణ్య మావోయిస్టు నేతలు అరెస్ట్

**అచ్చంపేట, జనవరి 24 (జనం సాక్షి) :** చత్తీస్‌గడ్ ప్రాంతానికి సంబంధించిన దండకారణ్య సెంట్రల్ కమిటీ సెక్రటరీ కేంద్ర సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి మీసాల సాల్మన్ అలియా సంతోష్, నాగరాజు మిల్ట్రీ ఇన్స్పెక్టర్ టీం కమాండర్ స్వగ్రామం గుంటూర్ డిస్ట్రిక్ట్ కొల్లంపల్లి మండల్ పమిడిపాడు గ్రామం అని అతనిపై 20 లక్షల రివార్డు ఉందని, ఆయన భార్య సంభాటి చతిస్గడ్ రాష్ట్రం సుకుమార్ జిల్లా కిష్టారం సిపిఐ మావోయిస్టు క్యాడర్ డి వి సి ఎం, పి ఎల్ జి ఏ బెటాలియన్ 2 ఈమె పై ఏడు లక్షల రివార్డు ఉందనీ పై ఇద్దరి సెంట్రల్ కమిటీ మావోయిస్టులకు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ప్రాంతానికి చెందిన పౌర హక్కుల సంఘం సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జక్క బాలయ్య, అచ్చంపేట మండలం ఇష్టం తండా గ్రామంలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న అంబయ్య టీచర్ లు మావోయిస్టు కేడర్ కు సంబంధించిన వారిని అలాగే మాజీ మావోయిస్టు రైతు యాదయ్య లు వారికి ఆశ్రమం, సహకారం అందించారని పై ఐదు మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ జి సింగ్ పాటిల్ మీడియా ముందు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ.. కేంద్ర కమిటీ సభ్యుల నుండి ఐదు జిలటిక్స్ లక్షన్నర నగదు ఏకే 47బి 10బుల్లెట్స్ మరో 10 లైవ్ రౌండ్ బుల్లెట్స్, కమ్యూనికేషన్ రేడియో స్వాధీనం చేసుకున్నామన్నారు.

### నల్లములలో మావోయిస్టు ప్రాబల్యం పెంచేందుకు...

చతిస్గడ్ ఏరియాలో మావోయిస్టు ప్రాపర్యం పై కేంద్రభలకాలు ఒత్తిడి చేస్తున్న తరుణంలో సేఫ్ జోన్గా ఎంచుకున్న కొందరు సెంట్రల్ కమిటీ మావోయిస్టులు వివిధ ప్రాంతాలకు వెళ్లారని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రానికి ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు రావడంతో వారికి నల్లమల్ల ప్రాంతంలో ఇక్కడ ఉన్న ఈ ముగ్గురి సహకారం ద్వారా మావోయిస్టు పార్టీ ప్రాభాల్యాన్ని పెంచేందుకు ప్రయత్నం చేశారని, ఈ క్రమంలో వారు గత 45 రోజుల క్రితం చతిస్గడ్ రాష్ట్రం నుండి విడిపోయి తెలంగాణ



రాష్ట్రం నల్లమల్ల ప్రాంతానికి వచ్చారన్నారు. ఈ క్రమంలో ఈనెల 24న 11 :30 గంటలకు అచ్చంపేట సీఐ నాగరాజు అతని టీం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎర్టిగా కార్ టీఎస్ జీరో సెవెన్ ఎఫ్ యు 3992 నెంబర్ గల వాహనంలో ఐదు మంది మన్ననూర్ నుండి అచ్చంపేట ప్రాంతానికి ప్రయాణం చేస్తుండగా గుర్తించారన్నారు. వారిని విచారించగా కేంద్ర కమిటీ సభ్యులు ఇద్దరు ఉన్నట్లు నిర్ధారించామన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదు

- గజ్వేల్ ఇన్చార్జి ప్రతాపరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులు ప్రదర్శించిన ప్రజలు

**తూప్రాన్, జనవరి 24 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని హామీలు అమలు చేయకుండా వారికి ఓటు అడిగి హక్కు లేదని బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి అన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిజెపి కాంగ్రెస్ నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున బిఆర?స్ పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేసిన అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై గజ్వేల్ నియోజకవర్గ బిఆర?స్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర?స్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా వేసి బిఆర?స్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకటస్వామి తూప్రాన్ పర్యటనకు వచ్చినప్పుడు తూప్రాన్ పట్టణం ఏమీ అభివృద్ధి జరగలేదని అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తూప్రాన్ పట్టణానికి చేసిన అభివృద్ధి కాంగ్రెస్ మంత్రి వివేక్ వెంకటస్వామికి కనిపించకపోతే కెసిఆర్ హయాంలో ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకంలో చికిత్స చేయించుకోండి కంటి వెలుగు అద్దాలు ధరించుకొని వస్తే తూప్రాన్ లో జరిగిన అభివృద్ధిని చూపిస్తామన్నారు.

కెసిఆర్ హయాంలో తూప్రాన్ పట్టణాన్ని రెవిన్యూ డివిజన్‌గా మార్చడం, తూప్రాన్ పట్టణంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం, డబుల్ బెడ్ రూంల నిర్మాణం, వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మున్సిపల్ భవనము, రోడ్డు డివైడర్ మధ్యలో సెంట్రల్ లైటింగ్ మీడియన్, ఆర్ అండ్ బి అతిథిగృహం, ప్రతి గల్లీకి సిసి రోడ్లు, పెద్ద చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా మార్చడం, తూప్రాన్ పట్టణ ప్రకృతి వనం, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన స్వచ్ఛమైన త్రాగునీరు ఇవ్వడం, రైతు సంక్షేమం కోసం అధునాతమైన వ్యవసాయ మార్కెట్ యార్డ్ మరియు గోదాముల నిర్మాణం, సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం, తూప్రాన్ పట్టణంలోని జంక్షన్ల సుందరీకరణ, అధునాతన హంగులతో వైకుంఠధామ నిర్మాణం, ఇలా



చెప్పుకుంటూ పోతే చాలా అభివృద్ధి కార్యక్రమాలు దాదాపు 200 కోట్ల రూపాయలకు పైగా కేసీఆర్ తూప్రాన్ పట్టణంలో చేసి తూప్రాన్ మున్సిపాలిటీ యొక్క రూపురేఖలను మార్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు. అది తెలువక వివేక్ వెంకటస్వామి తమ గత చరిత్ర మరిచి అభివృద్ధి జరగలేదని చెప్పడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇప్పటికైనా అబద్ధాలు అసత్యాలు ప్రచారాలు చేయడం మానుకోవాలన్నారు. తూప్రాన్ పర్యటనకు వచ్చినప్పుడు తూప్రాన్ పట్టణ ప్రజలతో అడ్డుకుంటామని మంత్రి వివేక్ వెంకటస్వామిని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు, కళ్యాణ లక్ష్మి తుల బంగారం, విద్యార్థులకు స్కూటీల పంపిణీ, మహిళలకు 2500 రూపాయలు, రైతుబంధు ఇవ్వడంలో, రైతు చేయకపోవడం, రెండు వేల పెన్షన్ 4000 ఇవ్వకపోవడం, రైతులకు సకాలంలో విత్తనాలు ఎరువులు సరఫరా చేయడంలో విఫలం, రైతులకు సాగునీరు అందించడంలో విఫలం, రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడంలో ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో వైఫల్యం చెందిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 70 సంవత్సరాలు పరిపాలన కాలంలో అభివృద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్ హయాంలో అక్కా చెల్లెలు గుక్కెడు నీళ్ల కోసం కిలోమీటర్లు వెళ్లి బిందెలతో నీళ్లు మోస్తే భుజాలు కాయలు కాసేవని గుర్తు చేశారు .నేడు ఆ పరిస్థితి ఉందని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల కరెంటు లేక, ఎరువులు లేక విత్తనాలు లేక, గిట్టుబాటు ధరలు లేక గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు జరిగేవని, నడవడానికి కూడా సరియైన రోడ్డు లేక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది పడ్డ రోజులు వివేక్ వెంకటస్వామి మరిచారని కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి అక్రమాలని కబ్జాలు అని అబద్ధాలు అసత్యాలు అని తెలిపారు ప్రజలు మీరు చెప్పే మాటలను ఎవరు నెంబర్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో తూప్రాన్ లో మీరు చేసిన అభివృద్ధి ఏమిటని మీరు మంజూరు చేసిన నిధులు ఎన్ని అని మంత్రి వివేక్ వెంకటస్వామిని ప్రశ్నించారు. గతంలోని కెసిఆర్ ప్రభుత్వం తూప్రాన్ పట్టణ అభివృద్ధికి 12 కోట్ల రూపాయలు మంజూరు చేసే మీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 12 కోట్ల రూపాయలను రద్దుచేసి తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధిని అడ్డుకున్నది మీ కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల కాలంలో తూప్రాన్ పట్టణంలో అవినీతి నాయకులు టాక్స్ ల పేరిట టాక్స్ రుసుమును పెంచి గృహ నిర్మాణాలు చేసుకున్న వారి నుంచి వసూలు చేసి తూప్రాన్ మున్సిపాలిటీలో భారీ అవినీతి కార్యక్రమాలు చేశారని తెలిపారు. రాబోయే రోజులలో వడ్డీతో కలిపి అన్ని వసూలు చేస్తామని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని ఎన్నికల సందర్భంగా ఇందిరమ్మ చీరలు పంపించేస్తున్నారని విమర్శించారు. గత రెండు సంవత్సరాలలో ఎందుకు పంచలేదని కేవలం ఎన్నికలు వస్తే మాత్రమే రైతుబంధు ఇందిరమ్మ చీరలు, క్రిస్టియన్ గిఫ్ట్ రంజాన్, తోఫాలు ఇలాంటివి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలక్షన్లు వస్తే మాత్రమే గుర్తుకు వస్తాయని ఎ ఎద్దవా చేశారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో చెప్పిన ఆ మీద బాకీ కార్డును ప్రదర్శించారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాత ఓటు అడగడానికి రావాలని డిమాండ్ చేశారు. తూప్రాన్ పట్టణ ప్రజలు చాలా చైతన్యవంతులని మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓటు రూపంలో బొంద పెడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపాలిటీ అబ్జర్వర్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు సతీష్ చారి మాజీ ఎంపిపి హరికృష్ణ, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, అర్జున్ వీరేష్ సులోచన నాయకుల తదితరులు ఉన్నారు. బ్రాహ్మణపల్లి పడాలపల్లి గ్రామానికి చెందిన వందమంది బిఆర్ఎస్ పార్టీలు చేరారు.

## నిర్భయంగా ఓటేస్తాం..ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం..

- న్యాల్‌కల్‌లో ప్రతిజ్ఞ చేసిన అధికారులు, విద్యార్థులు



**న్యాల్‌కల్, జనవరి 24 (జనం సాక్షి) :** ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాల్ కల్ లోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో.. శుక్రవారం రెవెన్యూ అధికారుల బృందం, పలువురు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ప్రజాస్వామ్యంలో ప్రజలకు అత్యంత కీలకమైన హక్కు ఓటు హక్కు అని, ఆ ఓటు హక్కును ఏ మాత్రం దుర్వినియోగం చేయకుండా, ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా, స్వేచ్ఛాయుత, కులం, మతం, వర్గ విభేధాలు లేకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా, నిష్పక్ష పాత్రంగా ఓటు హక్కును వినియోగించు కుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభులు, ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, సిబ్బంది భీమ్ సింగ్, సాయన్న, అశోక్, స్వరూప, రాజేందర్, స్థానిక ప్రభుత్వ కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గానుగట్టు తండా వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, జనవరి 24 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని గానుగట్టు తండాకు వెళ్లే రహదారిలో నూతనంగా మంజూరైన వంతెన నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. వంతెన నిర్మాణానికి రూ. 4 కోట్ల 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంతెన నిర్మాణంతో స్థానిక గ్రామాలకు సులభమైన రవాణా మార్గం సుగమం అవుతుందని అన్నారు. వంతెన నిర్మాణాన్ని కాంట్రాక్టర్ నాణ్యతతో నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్, మండల నాయకులు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**పటాన్చెరు, జనవరి 24 (జనం సాక్షి) :** లేబర్ కోడ్స్ రద్దు కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు గుణపాఠం చెప్తారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, కిర్బి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అతిమేల మానిక్ అన్నారు. పాశమైలారం పారిశ్రామిక వాడలోని కిర్బి యాజమాన్యంకు ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది అనంతరం జరిగిన యూనియన్ సమావేశంలో మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కుల మీద తీవ్రమైన దాడి చేసిందని అన్నారు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసిందని అన్నారు చట్టాలు ఉన్నప్పుడే వాటిని అమలు చేయకుండా యాజమాన్యాలు ఇష్టానుసారంగా శ్రమదోపిడికి పాల్పడ్డాయని అన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వివిఎస్ రాజు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధించుకోగలుగుతాం అని అన్నారు సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆఫీస్ బేరర్స్ తలారి శ్రీనివాస?,డుకొండలు, శంకర్, జైపాల్, సుధాకర్, శ్యామ్ బాబు,మహేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజు రెడ్డి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**వెల్దండ, జనవరి 24 (జనం సాక్షి) :** ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అండగా నిలుస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా.. కంటోనిపల్లి, వెల్దండ గ్రామాలకు చెందిన 110 మంది రైతులకు ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ద్వారా అమలవుతున్న రెయిన్ ఫెడ్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ పథకంలో భాగంగా ప్లాస్టిక్ క్రేట్స్, వర్మి కంపోస్ట్ పెట్టెలను రైతులకు అందజేశారు. అనంతరం గానుగట్టు తండా సమీపంలో రూ. 4.25 కోట్లతో నిర్మించనున్న వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వ్యవసాయంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలైన ఉద్యానవన పంటలు, తేనెటీగల పెంపకం, కోళ్ల పెంపకం, పామ్ ఆయిల్ వంటి రంగాల్లో రాణించాలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని, కల్వకుర్తిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతామని, రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో రూ. 1200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఉద్యానవనాధికారి మహేశ్వరి,మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సర్పంచ్‌లు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మమతా లక్ష్మణ స్వామి, మౌనిక లచ్చిరాం నాయక్, ప్రసాద్ గౌడ్, మాజీ ఎంపిటిసి చల్లా వెంకట్ రెడ్డి,మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



## హద్నూర్ ప్రభుత్వ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం



**న్యాల్‌కల్, జనవరి 24 (జనం సాక్షి) :** ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని" పురస్కరించుకొని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ప్రజాస్వామ్యంలో ప్రజలకు అత్యంత కీలకమైన హక్కు ఓటు హక్కు అని, ఆ ఓటు హక్కును ఏ మాత్రం దుర్వినియోగం చేయకుండా, ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా, స్వేచ్ఛాయుత, కులం, మతం, వర్గ విభేధాలు లేకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా, నిష్పక్ష పాత్రంగా ఓటు హక్కును వినియోగించు కుంటామని ప్రతిజ్ఞ చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సదాలక్ష్మి, కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి కష్టాలకు ఏఈ, డిఈఈలదే పూర్తి బాధ్యత

- ఊర్కొండపేట సర్పంచ్ అబ్దుల్ రషీద్

**ఊర్కొండ జనవరి 24 (జనం సాక్షి) :** గ్రామంలో ప్రజల నీటి కష్టాలకు భగీరథ ఏఈ , డిఈఈ లదే పూర్తి బాధ్యత అని గ్రామంలో మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్ల తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారిందని, ప్రజల నీటి కష్టాలకు సంబంధిత శాఖ అధికారులే బాధ్యత వహించాలని మండలంలోని ఉరుకొండ పేట గ్రామ సర్పంచ్ అబ్దుల్ రషీద్ మండిపడ్డారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు ఊర్కొండపేటలోని దళితవాడ ప్రజలు ఆ నీటి రుచి చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ లక్ష్యం ఇంటింటికీ నీరు అందించడమే అయినా,క్షేత్రస్థాయి అధికారుల వివక్ష వల్ల నిరుపేదలు నివసించే వాడలకు చుక్క నీరు కూడా రావడం లేదని ఆయన విమర్శించారు. శుక్రవారం డిఈఈ గ్రామానికి వచ్చి ఒక వార్డు లోనే సమస్య ఉన్న విదంగా చూడడం కదాని,నీటి సమస్య గ్రామం మొత్తం ఉందని అన్నారు.

### అడ్డగోలు కనెక్షన్లు అధికారుల బాధ్యతారాహిత్యం

క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ లేకుండా ఏఈ, డిఈఈలు అడ్డగోలుగా నీటి కనెక్షన్లు ఇచ్చారని సర్పంచ్ ఆరోపించారు. దీనివల్ల నీటి ఒత్తిడి తగ్గి, దళితవాడలతో పాటు గ్రామంలోని పలు ప్రాంతాలకు సరైన సరఫరా అందడం లేదన్నారు. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్లే ఊర్కొండపేట గ్రామ ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారని ఆయన స్పష్టం చేశారు. గ్రామ సర్పంచ్‌గా సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు మొండిగా వ్యవహరిస్తున్నారు. ప్రజల ప్రాథమిక అవసరమైన నీటి విషయంలో ఏఈ, డిఈఈలు ప్రదర్శిస్తున్న



నిర్లక్ష్యం సహించరానిది వెంటనే దళితవాడలకు, గ్రామమంతటా నీటి సరఫరాను పునరుద్ధరించకుంటే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు,పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం అని అబ్దుల్ రషీద్ హెచ్చరించారు.

## బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేద్దాం

**కొత్తపల్లి, జనవరి 24 (జనం సాక్షి) :** బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ కృష్ణ అన్నారు. నారా యణపేట జిల్లా కొత్తపల్లి మండల పరిధిలోని భూనీడ్ గ్రామం గవర్నమెంట్ హై స్కూల్ లో శనివారం నాడు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివా హానికి చట్టబద్ధమైన వయసు అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్స రాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయా లని సూచించారు. మన మందరం కలిసి నారాయణపేటను బాల్య వివాహరహిత జిల్లాగా మార్చగలమన్నారు. అబ్బాయి అమ్మా యిలు బాగా చదువుకొని పెద్ద కలలు కనే సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో జీవించే జిల్లాగా నారాయణపేట ను మారుద్దాం అని వారితో చెప్పడం జరిగింది. కార్యక్రమం లో హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## “జనం సాక్షి” నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రజా ప్రతినిధులు



**రాయికోడ్, జనవరి 24 (జనం సాక్షి) :** జనం సాక్షి 2026 నూతన క్యాలెండర్ ను పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆవిష్కరించారు. శుక్రవారం మండలంలోని మాందాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అశ్విని సంగమేశ్వర్ పాటిల్, ఉప సర్పంచ్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ శారద బసవరాజ్ పాటిల్, తదితరులు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.


# పంచవటి క్షేత్రంలో కమనీయంగా కళ్యాణోత్సవం

- నేడు రథసప్తమి, రథోత్సవ వేడుకలు
- వందలాది దంపతులు, భక్తులతో షోభిల్లిన ఉత్సవ పుణ్యక్షేత్రం

**న్యాల్‌కల్, జనవరి 24 (జనం సాక్షి) :** శ్రీ సిద్ధి సరస్వతి దేవస్థానం, ఉత్సవ పుణ్యక్షేత్రం, పంచవటి క్షేత్రంలో వసంతోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం రెండవ రోజు శ్రీదేవి, భూదేవి సమేత, శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం, డోలారోహణ మహోత్సవం కమనీయంగా, కనులవిందుగా సాగింది. పంచవటి, పంచవటేశ్వర్ క్షేత్రాల పీఠాధిపతి శ్రీ కాశీనాథ్ బాబా ఆధ్వర్యంలో ఉత్సవ పుణ్యక్షేత్రం వేద పండితులు అయ్యప్ప స్వామి, పదుల సంఖ్యలో అర్చకుల బృందం, వందలాది దంపతులు, భక్తుల సమక్షంలో కళ్యాణోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. మండలంలోని రాఘవాపూర్ – హుమ్నాపూర్ గ్రామాల శివారులో కొలువుదీరిన ఉత్సవ పుణ్యక్షేత్రం పంచవటి ఆధ్యాత్మిక నిలయానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణోత్సవంలో హాజరై దేవీ దేవతలను దర్శించుకున్నారు. ఉదయం 11:30 గంటల నుండి సాయంత్రం వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణోత్సవం వేడుకగా కొనసాగింది.

### నేడు రథసప్తమి, రథోత్సవం

వసంత పంచమి ఉత్సవాల భాగంగా చివరి రోజు ఆదివారం రథసప్తమి, రథోత్సవ కార్యక్రమం కొనసాగనుంది. పంచవటిలోని సూర్య భగవానునికి ప్రత్యేక అభిషేకాలు చేపట్టనున్నారు. సాయంత్రం క్షేత్రం చుట్టూ.. భారీ రథంతో ప్రదక్షణలు నిర్వహించనున్నారు. వసంత పంచమి ఉత్సవాల్లో భాగంగా రాయికోడ్ మండలం, జంగి గ్రామానికి చెందిన పద్మావతి – విట్టల్ దంపతులు, కుటుంబ సమేతంగా తరలివచ్చి మహాయాగాన్ని నిర్వహించారు. గత దశాబ్ద కాలంగా వసంత



పంచమి వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన భక్త జనానికి అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు, పలువురు ప్రముఖులు, అధిక సంఖ్యలో తరలివచ్చి దేవి, దేవతలను దర్శించుకున్నారు.

# అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల గణన

- పులుల అడుగుజాడల గుర్తింపు



**నెరడిగొండ, జనవరి 24 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల గణన కార్యక్రమాన్ని అటవీశాఖ అధికారులు క్షుణ్ణంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జనంసాక్షి విలేకరి అటవీశాఖ అధికారులతో సంప్రదించగా అటవీ పరిధిలో విస్తృతంగా పరిశీలనలు చేపట్టిన అధికారులు,పలు ప్రాంతాల్లో పులుల అడుగుజాడలు (పగ్‌మార్క్స్) గుర్తించినట్లు వెల్లడించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు జీవ వైవిధ్యాన్ని అంచనా వేసే లక్ష్యంతో చేపట్టిన ఈ గణన ప్రక్రియను శాస్త్రీయ పద్ధతుల్లో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అడవుల్లోని జంతువుల సంచారం సంఖ్య నివాస ప్రాంతాలపై సమగ్ర సమాచారం సేకరిస్తున్నామని అటవీశాఖ అధికారులు ఎఫ్ఆర్వో రాథోడ్ ప్రకాష్ పేర్కొన్నారు. ఈ నెల20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు వన్యప్రాణుల గణన కార్యక్రమం కొనసాగుతుందని, ఇందులో భాగంగా ట్రాక్‌లైన్ల పరిశీలన, అడుగుజాడల నమోదు, ఇతర ఆధారాల సేకరణ జరుగుతుందని తెలిపారు. గణన పూర్తయ్యాక తుది నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని వెల్లడించారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని,అటవీ ప్రాంతాల్లోకి అనవసరంగా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

# వీబీ జీ రామ్ జీ అనే కొత్త చట్టాన్ని రద్దు చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** వీబీ జీ రామ్ జీ అనే కొత్త చట్టాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం వీబీ జీ రామ్ జీ కి వ్యతిరేకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో నిర్వహించిన నరేగా బచావో - సంగ్రామ్ గ్రామసభ, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు వంద రోజుల పని కల్పించేందుకు గాను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ప్రవేశపెడితే ప్రస్తుత కేంద్రం ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరును తొలగించడం దారుణమన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మేల్కొని యధావిధిగా పథకాన్ని కొనసాగించాలని వారు కోరారు. అనంతరం పిల్లోనిపల్లి(పుల్లూరిరామయ్యపల్లి)లో బీరప్ప దేవాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తుల సేవలో రాధా టీఎంటీ స్టీల్



**ములుగు మేడారం, జనవరి 24 (జనం సాక్షి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రాధా టిఎంటి స్టీల్ సంస్థ గత మూడు జాతరల నుండి నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కంపెనీ ఎండీ సుమన్ సరాఫ్, డైరెక్టర్ అక్షత్ సరాఫ్ తెలిపారు. ఈ క్రమంలో శనివారం మేడారంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేడారం గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ(సీతక్క) ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమన్ సరాఫ్ మాట్లాడుతూ ఆసియా ఖండం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు హాజరయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో భక్తుల దాహార్తిని తీర్చాలనే లక్ష్యంతో ఉచిత మినరల్ వాటర్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా జనవరి 24 నుండి ఫిబ్రవరి 1 వరకు భక్తులకు ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేస్తామని అన్నారు. అలాగే మేడారం ప్రాంతంతో పాటు జాతరకు వచ్చే ప్రధాన మార్గాలు, కీలక ప్రదేశాల్లో భక్తులకు అవగాహన కల్పించే బోర్డులను సైతం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక వ్యాపారం నిర్వహిస్తున్న సంస్థగా,సమాజ సేవలో భాగస్వామ్యం కావడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా డిపిఓ కొండా వెంకయ్య పలువురు ప్రజాప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులైన కంపెనీ జీఎం వీరేష్ కుమార్, ఏజీఎం నరేష్ గౌడ్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్, కంపెనీ డీలర్ గంగిశెట్టి శ్రీనివాస్, లయన్ నాగరాజు, లయన్ చుంచు రమేష్, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్‌కు వెళ్తున్నానని చెప్పి విద్యార్థి సూసైడ్



**కడెం, జనవరి 24 (జనంసాక్షి) :** హాస్టల్‌కు వెళ్తున్నానని కుటుంబీకులకు చెప్పి విద్యార్థి సూసైడ్ చేసుకున్న ఘటన కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మాసాయిపేట్ గ్రామానికి చెందిన దుర్గం వంశీకృష్ణ (17) బెల్లంపల్లిలోని ఓ హాస్టల్లో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్నాడు. అయితే సంక్రాంతి పండగకు సెలవులలో ఇంటికి వచ్చి ఈనెల 21న హాస్టల్ కి వెళ్ళొస్తానని చెప్పి వెళ్ళాడు. హాస్టల్ కు వెళుతున్నానని చెప్పి వెళ్లిన కొడుకు తిరిగి చేరుకున్నానని ఫోన్ చేయకపోవడంతో కుటుంబీకులు ఆందోళనలో పడ్డారు. హాస్టల్ కి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లిన కొడుకు ఆచూకీ రెండు రోజులైనా దొరకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసుల సమాచారం మేరకు అదే రోజు రాత్రి మంచిర్యాల పెద్దంపేట మధ్యలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు శనివారం రోజున పోలీసులు కుటుంబీకులకు సమాచారం తెలియజేశారు. హాస్టల్ కి వెళ్తున్నాను అమ్మానాన్న అని చెప్పివెళ్లినా కోడుకు ఇంతలోనే తిరిగిరాని అనంత లోకాలకు చేరుకున్నాడని విషయం తెలియడంతో కుటుంబీకులు విలపిస్తున్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న న్యాయమూర్తులు



**వరంగల్ ఈస్ట్, జనవరి 24 (జనం సాక్షి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శనివారం ఉదయం మనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, మహబూబాబాద్ మరియు భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం దేవాలయ స్నపన మండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాదాయ శాఖ ఉపకమీషనర్గా అదనపు బాధ్యతలు స్వీకరించిన రామల సునీత ని దేవాలయ చైర్మన్ డాక్టర్ బి.శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, నార్ల సుగుణ, అనంతుల శ్రీనివాస్, వీరన్న, బింగి సతీష్, అనంతుల శ్రీనివాస్, అర్చకులు శ్రీ భద్రకాళి శేషులు పుష్పగుచ్చాలు అందజేసి దుశ్శాలువలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు.

# భక్తులు, ప్రజలకు శాశ్వత రవాణా సౌకర్యాలే లక్ష్యం

- రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- మేడారంలో తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభం



**ములుగు బ్యూరో,జనవరి24(జనం సాక్షి):** మహాజాతర-2026 ఏర్పాట్లలో భాగంగా మేడారంలో రవాణా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను ప్రకటిస్తూ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మేడారాన్ని సందర్శించి తాత్కాలిక ఆర్టిసి బస్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మేడారం జాతరకు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో 4,000 ఆర్టిసి బస్సులను ప్రణాళికబద్ధంగా నడుపుతున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులు కూడా వెంటనే పెంచే విధంగా శాఖ సిద్ధంగా ఉందన్నారు. ఈ ఏర్పాట్ల కోసం రవాణా శాఖ తరపున వందలాది మంది అధికారులు,సిబ్బందిని ప్రత్యేకంగా నియమించి, జాతర ప్రయాణ సేవలను అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపారు.

జాతర ప్రయాణ సేవలు జనవరి 20 నుంచి ఫిబ్రవరి 1 వరకు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కాలవ్యవధిలో ప్రయాణికులకు రవాణా సేవలతో పాటు భద్రత,ఆరోగ్య సహాయం వంటి అంశాల్లో కూడా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సహా ఆర్టీసీ ఉన్నతాధికారులు జాతర విజయవంతానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భక్తులు తమ ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా పూర్తి చేసుకోవాలంటే తప్పనిసరిగా ఆర్టీసీ బస్సులనే వినియోగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. స్వంత వాహనాలతో వస్తే దూరంగా పార్కింగ్, ఎక్కువ నడక వంటి ఇబ్బందులు తప్పవని, ఆర్టీసీ బస్సులు గద్దెలకు సమీపంలోనే దించుతాయని తెలిపారు. ఆర్టీసీ ప్రయాణం భద్రతాపరంగా మరింత నమ్మదగినదని అన్నారు. జాతర సమయంలో చిన్న పిల్లలు తప్పిపోయే ఘటనలను నివారించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న చైల్డ్ ట్రాకింగ్ సిస్టమ్‌ను ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని మంత్రులు కోరారు. ఈ విధానం ద్వారా తప్పిపోయిన పిల్లలను వేగంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 2024లోనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం జాతరకు రవాణా మౌలిక వసతులు కల్పించాలనే దూరదృష్టితో ముందడుగు వేశారని గుర్తు చేశారు. ప్రతి జాతర సమయంలో తాత్కాలిక ఏర్పాట్లతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, దీర్ఘకాలిక పరిష్కారంగా శాశ్వత ఆర్టీసీ బస్టాండ్‌ను ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఏడాది జాతర సందర్భంగా అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడమే కాకుండా ఈసారి మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా మేడారానికి వచ్చి రవాణా ఏర్పాట్లను పరిశీలించారని ఇందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులు,ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ములుగు జిల్లాలో సంవత్సరాల తరబడి బస్ డిపో లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వెంటనే స్పందించి దాదాపు రూ.5 కోట్ల వ్యయంతో శాశ్వత బస్‌డిపోను మంజూరు చేసినందుకు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బస్‌డిపో అంశంపై మంత్రి సీతక్క వివరిస్తూ రూ.7 కోట్ల వ్యయంతో ఏటూరునాగారంలో ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏటూరునాగారంలో డిపో ఏర్పాటు చేస్తే అటవీ ప్రాంతాలు, భద్రాచలం, మంగపేట,వాజేడు,వెంకటాపురం వంటి ప్రాంతాలన్నీ సమగ్రంగా కవర్ అవుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ, ఏటూరు నాగారం ప్రాంతంలో ఆర్టీసీ డిపో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అటవీ ప్రాంతం కావడంతో ఇక్కడి నుంచి భద్రాచలం సహా ఇతర ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు పరిమితంగా ఉండేవని, ఆర్టీసీ డిపో ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు, భక్తులకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. అలాగే మేడారం ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం రాష్ట్రంలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొంటూ, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలకు, గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇడి ఓ.మునిషేకర్ ఎడ్ కరీంనగర్, సోలోమన్ ఇడి ఇంజనీరింగ్ వెంకన్న, ఆర్ఎం వరంగల్ శ్రీధర్,డిప్యూటీ ఆర్ఎం వరంగల్ విజయభనువు, బానుకిరన్,బృందం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి స్వాగతం తోరణం ఏర్పాటు

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 24 (జనంసాక్షి) :** మున్సిపాలిటీలోకి ప్రవేశ ప్రాంతం వద్ద స్వాగత తోరణం ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురలీకృష్ణలతో కలిసి 50 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో చేపట్టిన కమాన్ నిర్మాణం, కోటి రూపాయల నగరాభివృద్ధి నిధులతో వివిధ వార్డులలో కల్వర్టుల నిర్మాణం, 50 లక్షల రూపాయలతో పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ పట్టణంలో దాదాపు 50 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామని, 50 లక్షల రూపాయలతో కమాన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మున్సిపాలిటీలో ప్రజల సౌకర్యార్థం స్మశాన వాటిక ఏర్పాటులో భాగంగా 1 ఎకరం విస్తీర్ణం గల భూమిని సేకరించి 1 కోటి 20 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో పనులు చేపట్టామని తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రాంతాన్ని పార్క్ గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కోటి రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల అభీష్టం మేరకు చెన్నూర్ పట్టణంలో ఆర్టిసి డిపో ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, పట్టణ ప్రజలకు చెన్నూర్ నుండి హైదరాబాద్ కు బస్సు నడిపించడం జరుగుతుందని, ఉదయం 5 గంటలకు బస్సు ఏర్పాటు ప్రతిపాదన పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2 కోట్ల రూపాయలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కోటి 50 లక్షల రూపాయలతో పనులు కొనసాగుతున్నాయని, 50 లక్షల రూపాయలతో ముదిరాజ్, 30 లక్షల రూపాయలతో మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, 15 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో మెరుగు సంఘ భవనం ఏర్పాటుకు ప్రతిపాదనలు పరిశీలించామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజా ప్రయోజనార్ధం అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

# అభివృద్ధి పనులే పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ధీమా

- 150 కోట్లతో అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- 600 పడకలతో ప్రభుత్వ కార్పోరేట్ ఆస్పత్రి
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 24 (జనంసాక్షి) :** గతంలో ఎన్నడు లేని విధంగా మంచిర్యాల నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకువచ్చి ప్రజా సంక్షేమం ,అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక హాల్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ నుండి దాదాపు 200 వందల మంది కార్యకర్తలు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు, వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ సిస్టమ్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. 75 సంవత్సరాల కాలంలో మంచిర్యాల నియోజకవర్గాన్ని పాలించిన 7 గురు ఎమ్మెల్యేలు చేయని అభివృద్ధిని నేను ఈ ఐదు సంవత్సరాల కాలంలో చేసి చూపెడతానని తెలిపారు. సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న కార్మిక కుటుంబాలకు రెండు నెలల్లో శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. మంచిర్యాల నియోజకవర్గంలోని 282 పాఠశాలల్లో విద్య వ్యవస్థను ఆధునికరిస్తున్నామని, కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి కోసం 150 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించానని తెలిపారు. త్వరలోనే ఆమోదం వస్తాయని ఆధునీకరణ పనులు కొనసాగుతాయనని తెలిపారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ , బిజెపి పార్టీల నాయకులు ప్రజలను ఓటు అడిగే అర్హత లేదని విమర్శించారు. రాబోయే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 సీట్ల గాని 60 సీట్లు సాధించి కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు , నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి రంగంలోనూ ఆడపిల్లల ప్రతిభే వెలుగు

- ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ఆకాశమే హద్దుగా ఎదగాలి
- ఏ ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించే బాధ్యత నాది
- కష్టపడి చదివే బాధ్యత మీది.
- విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హామీ



**హన్మకొండ ప్రతినిధి జనవరి 24 (జనం సాక్షి) :** హన్మకొండ జిల్లా వేలేరు మండలం గొల్లకిష్టంపల్లి కస్తూరిభా గాంధీ పాఠశాలలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి మౌలిక వసతుల కల్పనకు కోటి 28 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. విద్యార్థినిలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడపిల్లలు మగ పిల్లల కంటే ఏమాత్రం తక్కువ కాదని, ఏ రంగంలో చుసిన అగ్ర భాగం ఆడపిల్లలదే ఉందని తెలిపారు. ఆడపిల్లల విద్యను ప్రోత్సహిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారు అనడానికి ఉదాహరణ మన కలెక్టర్ స్నేహ శబరీషేనని అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల విద్య, ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయన్నారు. ఈ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొని కల్పిస్తున్నారని అన్నారు. జిల్లాలో వేలేరు మండలం బాలబాలికల లింగ నిష్పత్తిలో అతి తక్కువ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో గిరి రాజ్ గౌడ్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సృజన, తహసీల్దార్ కొమి , ఎంపిడివో లక్ష్మీ ప్రసన్న , స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, ఇతర సర్పంచులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మ విశ్వాసంతో చదవండి

- ఉత్తమ ఫలితాలను సాధిస్తారు
- రక్షణ మంత్రిత్వ శాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ బాలలత

**రామకృష్ణాపూర్, జనవరి 24 (జనంసాక్షి):** ఆత్మ విశ్వాసంతో చదివితే ఉత్తమ ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ధనిక్ భారత్ విద్యా సంస్థల డైరెక్టర్ బాలలత మల్లవరపు అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్విఆర్ గార్డెన్ లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా విజయమే లక్ష్యంగా పెట్టుకున్నప్పుడే ఉత్తమ ఫలితాలను సాధిస్తారని పేర్కొన్నారు. పరీక్షలపై భయం వదిలి పుస్తక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకున్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనిక్ భారత్ డైరెక్టర్లు విక్రమ్ అజయ్, విక్రమ్ సురేంద్ర బాబు, గిరిబాబు, ట్రస్మ జిల్లా ఉపాధ్యక్షులు ఉస్మాన్ పాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న సీపీ దంపతులు



**ములుగు(మేడారం), జనవరి 24 (జనంసాక్షి):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో శనివారం మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని మొక్కులను చెల్లించుక్కున్నారు. అనంతరం ఆలయ పూజారులు సీపీ దంపతులకు సత్కరించి అమ్మవార్ల పసుపు, కుంకుమలు, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ములుగు ఎస్పీ కేకన్ తో పాటు ఇతర పోలీస్ అధికారులతో జాతర బందోబస్త్ ఏర్పాట్లపై ముచ్చటించారు.

# ఆన్లైన్ బెట్టింగ్‌లో మోసపోయి యువకుడి ఆత్మహత్య

**సారంగాపూర్, జనవరి 24 (జనం సాక్షి) :** ఆన్లైన్ బెట్టింగ్ లో మోసపోయి యువకుడు మృతి చెందిన సంఘటన సారంగాపూర్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రానాపూర్ తండా కు చెందిన జాదవ్ ప్రేమ్ కుమార్ (39) ఫర్టిలైజర్ వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగుతున్న క్రమంలో ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడి 70 లక్షలు పోగొట్టుకున్నాడు అప్పులు ఎక్కువ వ్యాపారం దివాలు తీసింది. దీంతో మనస్థాపం చెంది శుక్రవారం మధ్యాహ్నం చించోలి బి మైనార్టీ స్కూల్ వెనుక భాగంలో ఆత్మహత్య పాల్పడి శవమై కనిపించాడు. మృతుడి చేయి మణకట్టు కోసినట్టు ప్రక్కన పురుగుల మందు ఉన్నట్లు దృశ్యాలు కనిపించాయి మృతుడి తండ్రి తారా చంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
25 జనవరి 2026

# ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను చూసి ఓటెయ్యండి

- ముని్సపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించండి
- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**కల్లూరు, జనవరి 24 (జనం సాక్షి) :** ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పరిగణలోకి తీసుకొని త్వరలో జరగనున్న ముని్సపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమై దయానంద్ అన్నారు. శనివారం కల్లూరు ముని్సపాలిటీ పరిధిలోని పడమర లోకవరం, కప్పల బంధం కల్లూరు లోనిపుల్లయ్య బంజర రోడ్డు, బొడ్రాయి వీధి, కప్పల బంధం రోడ్డు,హనుమ తండా, కిష్టయ్య బంజారా ఖాన్ ఖాన్ పేట, ఎన్ఎస్పీ తిరువూరు క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజాదేవి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలతో కలిసి సుమారు నాలుగు కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం అభివృద్ధి పనులకు ఉత్సాహంగా శంకుస్థాపనలు చేశారు. .ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజలతో నేరుగా కలుసుకొని వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు మహిళలకు ఫ్రీ బస్సు, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం రైతులకు, 500 రూపాయల బోనస్, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు మంజూరి చేయటం జరిగిందన్నారు. ముని్సపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాలకు మౌలిక సౌకర్యాలు కల్పించడంతోపాటు సిసి రహదారులు డ్రైనేజీలు పూర్తిస్థాయిలో నిర్మించి ఆదర్శమైన ముని్సపాలిటీగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యేగా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అత్యధికంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో నెంబర్ వన్ గా చేసేందుకు సహకారాన్ని అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ త్వరలో జరగనున్న ముని్సపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరుఏఎంసీ చైర్మన్ భాగం నీరజా దేవి, సంతాన వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ, తాసిల్దార్ పులి సాంబశివుడు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, ప్రముఖ కాంట్రాక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లపురెడ్డి అనిమిరెడ్డి, లక్కినేని కృష్ణ,భాగం ప్రభాకర్ చౌదరి, పొట్రూ అర్జున్ రావు, ఆళ్లకుంట నరసింహారావు, బొల్లం రామారావుగౌడ్, బీరవెల్లి మాధవ్, జిల్లెల్ల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, ఎక్కిరాల వీరయ్య, తెల్లూరి చుక్క, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, షేక్ యూసుఫ్, ఎస్కె తురాబు అలీ, బైర్లకాంతారావు ,బొల్లం శంకర్ గౌడ్, బొడ్డు కృష్ణ,కుంచాల గురవయ్య, ధరావత్ మోహన్ ,ధరావత్ శివాజీ,, భూక్య శివకుమార్, జంగం నరసింహారావు, ఉబ్బన రాంబాబు, పసుపులేటి శ్రీనివాసరావు,, కుసునూరు బాల, ఆమ్మిక జానకి రామారావు, అమ్మిక సత్యం,వివిధ గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాజ్‌పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**భువనగిరి రూరల్, జనవరి 24 (జనం సాక్షి) :** భువనగిరి మండలం తాజ్?పూర్ గ్రామంలో తాజ్‌పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ – 2026 ను గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి రూరల్ సిఐ చంద్రబాబు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" గ్రామ స్థాయిలో ఇలాంటి క్రీడా టోర్నమెంట్లు నిర్వహించడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ను అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత యువత మద్యానికి, డ్రగ్స్‌కు బానిసలు కాకుండా క్రీడల వైపు మొగ్గు చూపితే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నైపుణ్యం మరియు ఫిట్?నెస్?ను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. తాజ్‌పూర్ ప్రీమియర్ లీగ్?లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడూ విన్నర్?లాంటివారేనని పేర్కొన్నారు. సీఐ చంద్రబాబు గెలిచినా, ఓడినా మన గ్రామ యువతే కావడంతో గ్రామ గెలుపే ముఖ్యమన్నారు. క్రికెట్ టీమ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 24 (జనం సాక్షి) :** అన్నపురెడ్డిపల్లి మండలం లోని మండల విద్యా వనరుల కేంద్రం నందు జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. మండలములోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.పదాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు షబానా మరియు షకీల్ లు విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని తెలియజేశారు. పోటీల అనంతరం బాలికల సమస్యలు వాటిని ఎలా అధిగమించాలి అనే అంశంపై షబానా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎ. వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే బాలికల బంగారు భవిష్యత్తు

- అదనపు ఎస్పీ మహేందర్
- మెదక్‌లో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 24 (జనం సాక్షి) :** జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ రెసిడెన్షియల్ స్కూల్ & కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడిన అదనపు ఎస్పీ , నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందంజలో ఉన్నారని తెలిపారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ప్రతిభతో పాటు ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్య అనేది బాలికలకు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అది భవిష్యత్తును మార్చే శక్తిని ఇస్తుందని అన్నారు. బాలికల రక్షణ, భద్రత అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించిన ఆయన, అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకూడదని, ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతూ మహిళలు, బాలికల భద్రత కోసం పనిచేస్తున్నాయని, అవసరమైన సందర్భాల్లో వెంటనే 100 డయల్ చేయాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినుల తల్లిదండ్రులను సత్కరించి, నాటకాలు, క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. చివరగా బాలికల రక్షణ, విద్య, అభివృద్ధి కోసం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయ, డీడబ్ల్యూఓ హేమ భార్గవి, ప్రిన్సిపాల్ తార సింగ్, భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత, సీడీపీఓ వెంకటరమణమ్మ, ఐసీపీయస్ కోఆర్డినేటర్ రాహుల్, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతే లక్ష్యం



**జడ్చర్ల, జనవరి 24 (జనంసాక్షి) :** బీసీల ఐక్యత కోసం, వారి సామాజిక, రాజకీయ సమస్యల పరిష్కారం కోసం బీసీ జాగృతి సేన నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు స్పష్టం చేశారు. శనివారం జడ్చర్ల పోలీస్ స్టేషన్?లో సి.ఐ కమలాకర్ చేతుల మీదుగా బీసీ జాగృతి సేన నూతన సంవత్సర క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొడుగు నర్సిములు మాట్లాడుతూ క్యాలెండర్ ఆవిష్కరణకు సహకరించిన సిఐ కమలాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో వెన్నెముకగా ఉన్న బీసీ కులాలు ఐక్యంగా ఉన్నప్పుడే తమ హక్కులను సాధించుకోగలమని అన్నారు. క్షేత్రస్థాయిలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో వారికి అండగా నిలవడంలో బీసీ జాగృతి సేన ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. బీసీలను చైతన్యవంతులను చేసేందుకు వచ్చే నెల నుండి మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ బీసీ జాగృతి సేన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి బీసీ కుటుంబానికి చేరువయ్యి, సంఘం యొక్క ఆశయాలను వివరిస్తూ.. సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్, నియోజకవర్గం అధ్యక్షులు నిరంజన్, ఉమ్మడి జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్, జానీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసమే పోరాటం

- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి



**ఖమ్మం, జనవరి 24 (జనంసాక్షి) :** జర్నలిస్టుల ఇంటి జాగా సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్?లో టీడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సన్నాహ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కులు సాధన సాధ్యమని అన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జర్నలిస్టుల ఇంటి జాగాల విషయంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే వరకు టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అదనపు సభ్యుల నియామకం చేపట్టారు. అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనవరి 26 ఉదయం 7:45 గంటలకు ప్రెస్ క్లబ్?లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజేపీ జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, జిల్లా కార్యదర్శి నాగబాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేపీ జిల్లా కోశాధికారి శ్రీధర్?తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు

## గంజాయి పట్టివేత



**బూర్గంపహాడ్, జనవరి 24 (జనంసాక్షి) :** ద్విచక్రవాహనం పై గంజాయి తరలిస్తూ ముగ్గురు వ్యక్తులు పట్టుబడిన సంఘటన సారపాకలో శనివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని సారపాక పుష్పవనం వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ద్విచక్రవాహనంపై వస్తున్న వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఆ వ్యక్తులను విచారించగా ఖమ్మానికి చెందిన షేక్ సాధిక్, బోనకల్ మండలం జానకీపురం గ్రామానికి చెందిన సయ్యద్ మౌలాలి, బెజవాడ గోపీలుగా చెబుతూ గంజాయిని దొంకరాయి నుంచి ఖమ్మానికి అక్రమంగా తరలిస్తున్నట్లు చెప్పడంతో వారిని అదుపులోకి తీసుకోవడంతో పాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ ముగ్గురితో పాటు ఉన్న మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి 3.2కిలోలు ఉంటుందని దీని విలువ రూ.1.63లక్షలు అని తెలిపారు. గంజాయి నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై నాగభిక్షం, కానిస్టేబుళ్లను ఎస్సై మేడా ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజా సమస్యలను వెలికితీయడంలో ముందంజలో జనంసాక్షి దినపత్రిక

- జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణలో పలువురు ప్రముఖులు

**మధిర, జనవరి 24 (జనంసాక్షి) :** నేడు ప్రజాస్వామ్యంలో ఎన్నో సమస్యలను వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వం అందుబాటులో ఉండే విధంగా జనం సాక్షి దినపత్రిక కృషి చేస్తుందని రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, విద్యావేత్త కరివేద వెంకటేశ్వరరావు లు అన్నారు. స్థానిక రిక్రియేషన్ క్లబ్లో 2026 జనంసాక్షి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో వారు మాట్లాడుతూ జనం సాక్షి పత్రికఎడిటర్ రెహమాన్ సారథ్యంలో ఈ దినపత్రిక సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను వెలుగులోకి తీసుకొచ్చి ప్రజలకు ఉపయోగపడే విధంగా వార్తలను అందిస్తుందని తెలిపారు. మధిర లో ఈ పత్రిక ఆర్ సి ఇంచార్జ్ మువ్వా రామకృష్ణ ప్రతిరోజు ప్రజలకు ఉపయోగపడే విధంగా వార్తలు అందిస్తున్నారని, దీనితో మధిర ప్రాంత ప్రజలు అభిమానాన్ని ఈ పత్రిక చూరగొంటున్నదని తెలిపారు.అంతేకాక ప్రభుత్వపరంగా సామాజికపరంగా జరిగే అనేక సమస్యలను ఈ పత్రిక వెలికితీయడం లో ముందంజలో ఉందన్నారు.ఎన్నికల్లో ఖచ్చిత సర్వేలు ఇవ్వటంలో జనం సాక్షి దినపత్రిక ప్రజల్లో అభిమానం చొరగొన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రముఖులు మొండితోక సుధాకర్, చేకూరి శేఖర్ బాబు , వేమూరి సునీల్, మాదల రామారావు, చెరుకూరి వెంకటేశ్వర్ రావు, గద్దం రమేష్, గద్దం సుబ్బారావు, చెరుకూరి కృష్ణారావు, సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు, చెరుకూరి నాగార్జున, శ్రీను, కొంకా రమేష్,జర్నలిస్టులు పల్లపోతుల ప్రసాదరావు, వేముల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## హోలియాలో ఎన్నికల శిక్షణా సమావేశం



**హాలియా, జనవరి 24 (జనం సాక్షి) :** జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాబోయే పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హాలియా మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఎన్నికల శిక్షణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, శిక్షకుల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల నిర్వహణలో పాటించవలసిన విధానాలు, బాధ్యతలు, నిబంధనలు గురించి వివరంగా అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా, సమర్థవంతంగా సాగించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయుక్తమైందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తా..

- మృతుల కుటుంబాలకు లక్ష రూపాయలు, గాయపడ్డ వారికి 50 వేలు అందిస్తా..
- ఉపాధ్యాయునుల సంతాప సభలో ఎమ్మెల్యే మందుల సామేలు



**తుంగతుర్తి, జనవరి 24 (జనం సాక్షి) :** కాంట్రాక్టు ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు, శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అధ్యక్షతన ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుల సంతాప సభలో పాల్గొని మాట్లాడారు, ఉపాధ్యాయులు సమాజంలో ఉన్న చెడులు తొలగించి బావి భారత పౌరుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు అని పోవడం బాధాకరం అని అన్నారు, ఈ మేరకు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కస్తూరిబా ప్రిన్సిపాల్ కల్పన, రావుల పెల్లి మస్తర్ గీతారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానని అన్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయులు మరణిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి బెనిఫిట్స్ ఉండవని వాటిపై చర్చించి కాంట్రాక్టు ఉద్యోగుల కు మేలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు ఉపాధ్యాయుల సేవలు సమాజానికి అమూల్యమని, వారి అకాల మరణం విద్యారంగానికి తీరని లోటని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతులకు చేరో రూ.లక్ష ఆర్థిక సాయం తో పాటు గాయపడిన ఉపాధ్యాయులకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తిరుమలగిరి సింగిల్ విండో చైర్మన్ పాలెపు చంద్రశేఖర్,కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ వసంత, వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల బాధ్యులు పోతరాజు చంద్రశేఖర్, సూర్య ప్రకాష్, నవీన్ ప్రసాద్, కార్తీక్ రెడ్డి, రవిశంకర్, చిలక శ్రీనివాస్, గుజ్జ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, జిల్లా నాయకులు దాసరి శ్రీను, దాయం రూప్సీ రాజిరెడ్డి, మాచర్ల అనిల్,సంగెం గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మృతుల కుటుంబ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఏజెంటిక్ ఏఐ నైపుణ్యాలకు అధిక గిరాకీ

## అన్ని అవసరాలకూ ఒకటే కార్డ్..

### డెబిట్ కమ్ క్రెడిట్ కార్డు తేనున్న వీసా

**జనంసాక్షి:**రవి ఏటీఎంకి వెళ్లి తన డెబిట్ కార్డుతో కొంత నగదు విత్‌డ్రా చేశాడు. ఆపై షాపింగ్‌కు వెళ్లాడు. అక్కడ రూ.10వేలు విలువైన వస్తువులను కొనుగోలు చేశాడు. పెద్ద మొత్తం కావడంతో తన పర్సులో ఉన్న క్రెడిట్ కార్డును వినియోగించాడు. అలా తనకు నాలుగైదు బ్యాంకులకు సంబంధించి క్రెడిట్, డెబిట్ కార్డులున్నాయి. దీంతో పర్సు మొత్తం వాటితోనే నిండిపోయింది. ఇలాంటి సందర్భంలో రెండింటికీ ఒకటే కార్డు ఉంటే ఎంత బాగుణ్ణో అనుకున్నాడు. ఒక్క రవికే కాదు.. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి. అలాంటి వారి కోసమే ప్రముఖ కార్డు నెట్‌వర్క్ సంస్థ వీసా.. క్రెడిట్ అండ్ డెబిట్ కార్డును తీసుకురాబోతోంది. ఈ తరహా కార్డు జపాన్‌లో విజయవంతం కావడంతో భారత్‌కూ తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.




వీసా ఫ్లెక్సిబుల్ క్రెడిన్షియల్ (వీసా ఫ్లెక్స్) పేరుతో వీసా తీసుకురాబోయే ఈ కార్డును క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులా వినియోగించుకోవచ్చు. లావాదేవీ విలువను బట్టి, మర్చంట్ టైప్‌ను బట్టి, వ్యక్తుల అవసరాలను బట్టి మీకు నచ్చిన విధంగా మార్చుకోవచ్చు. కార్డుపై ఉండే 16 నంబర్ల సంఖ్యలో మాత్రం ఎలాంటి మార్పూ ఉండదు. చిన్న చిన్న లావాదేవీలకు డెబిట్ కార్డు.. పెద్ద లావాదేవీలకు క్రెడిట్ కార్డు అని సంబంధిత మొబైల్ బ్యాంక్ యాప్‌లో సెట్ చేసుకోవచ్చు. అవసరమైతే దీన్నో ప్రీపెయిడ్, ఫారెక్స్ కార్డు గానూ వినియోగించుకోవచ్చు. దీనివల్ల వేర్వేరు అవసరాల కోసం వేర్వేరు కార్డులు వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండబోదని ఉండబోదని వీసా ఇండియా అండ్ సౌత్ ఏషియా కంట్రీ మేనేజర్ సందీప్ ఘోష్ 'బిజినెస్ స్టాండర్డ్'తో పేర్కొన్నారు. జపాన్‌లో సుమిటోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్, సుమిటోమో మిత్సుయి కార్డ్ కంపెనీతో కలిసి వీసా సంస్థ ఆలివ్ పేరిట ఈ తరహా కార్డును లాంచ్ చేసింది. దీనిద్వారా డెబిట్, క్రెడిట్, రివార్డు పాయింట్స్‌ను యాక్సెస్ చేసుకునే వెసులుబాటును కల్పిస్తోంది. సుమారు 50 లక్షల మంది కస్టమర్లు దీన్ని వినియోగిస్తున్నారు. వియత్నాంలోనూ ఇలాంటి సేవలనే వీసా నెట్‌వర్క్ ప్రారంభించింది. భారత్‌లోనూ ఈ కార్డును తీసుకొచ్చేందుకు నియంత్రణ సంస్థల ఆమోదం కోసం వేచి చూస్తోంది. వివిధ బ్యాంకులతో కలిసి ఈ కార్డును తీసుకొచ్చే అవకాశం ఉంటుంది. గతంలో ఇండస్‌ఇండ్ బ్యాంక్ డెబిట్ కమ్ క్రెడిట్ కార్డును లాంచ్ చేసింది. ఇందులో రెండు చిప్‌లు, రెండు వేర్వేరు నంబర్లు ఉంటాయి. ఒకవైపు డెబిట్ కార్డులా, ఇంకోవైపు క్రెడిట్‌కార్డులా ఉపయోగించుకోవచ్చు.

## నిపుణుల కొరత 50% పైనే

### క్వెస్‌కార్ప్ నివేదిక

**జనంసాక్షి:**ఏజెంటిక్ ఏఐ (కృత్రిమ మేధ), స్పెషలైజ్డ్ జెన్‌ఏఐ ఉద్యోగాలకు గిరాకీ గణనీయంగా పెరుగుతోంది. 'ఏటా ఈ కొలువుల సంఖ్య 35-40% పెరిగే అవకాశం ఉందని, అయితే ఆయా నైపుణ్యాలున్న అభ్యర్థుల కొరత 50% పైగా ఉంటుందని', అంతర్జాతీయ వర్క్‌ఫోర్స్ సొల్యూషన్ల సంస్థ క్వెస్‌కార్ప్ తాజా నివేదికలో వెల్లడించింది. కృత్రిమ మేధ అధునాతన రూపమే ఏజెంటిక్ ఏఐ. స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకోవడం, చర్యలు చేపట్టడంపై ఇది దృష్టి పెడుతుంది. ప్రస్తుతం సంస్థల నియామకాల్లో ఏజెంటిక్ ఏఐ కొలువులను కలుపుతున్నారు. జెన్ ఏఐ పైలట్‌ల నుంచి ఉత్పత్తి- గ్రేడ్ స్వయంప్రతిపత్తి పనులకు వ్యవస్థలు మారడం ఇందుకు దోహదం చేస్తోందని నివేదిక తెలిపింది. 'ఈజ్ ఇండియాస్ వర్క్‌ఫోర్స్ రెడీ ఫర్ ది ఏజెంటిక్ ఏఐ ఎరా?' పేరిట క్వెస్‌కార్ప్ ఈ నివేదిక వెలువరించింది. 28,000కు పైగా ఉద్యోగ పోస్టింగ్‌లను విశ్లేషించి, దీన్ని రూపొందించింది. 2024లో భారత ఏజెంటిక్ ఏఐ మార్కెట్ విలువ దాదాపు 276 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.2500 కోట్లు)గా ఉంది. 2030కు ఇది 3.5 బిలియన్ డాలర్ల (రూ.31,500 కోట్ల)కు చేరే అవకాశం ఉందని అంచనా. సీనియర్ ఆర్కిటెక్చర్, సేఫ్టీ స్థానాల్లో పనిచేస్తున్న వారి వేతనాలు 20- 28% వరకు పెరుగుతున్నాయి. అధునాతన ఏఐ కొలువుల్లో 30-35 శాతాన్ని అంతర్గత నియామకాల ద్వారా భర్తీ చేస్తున్నారు. ఇందుకోసం 70- 75% జీసీసీలు, పెద్ద కంపెనీలు సొంతంగా ఏఐ శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నాయి. మొత్తం అధునాతన ఏఐ నియామకాల్లో 15-20% మందికి 'ఇంటి నుంచే పని చేసే' సౌలభ్యాన్ని




కంపెనీలు కల్పిస్తున్నాయి. ఏజెంటిక్ ఏఐ నియామకాల గిరాకీలో 54% గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాల (జీసీసీ) నుంచే వస్తోంది. జీసీసీ వ్యవస్థల్లో వస్తున్న మార్పులను ఇది సూచిస్తోంది. ఉత్పత్తులు, వినియోగదారు సేవలకు ఏజెంట్లను కలపడం ద్వారా, ఏజెంటిక్ ఏఐను 68% టెక్, ఎస్‌ఏఏఎస్ సంస్థలు అందిపుచ్చుకుంటున్నాయి. ఏజెంటిక్ ఏఐ నియామకాల్లో 70 శాతానికి పైగా మధ్య-స్థాయి సీనియర్ నిపుణులు ఉంటున్నారు. ప్రారంభ స్థాయి నియామకాల వాటా 20%. పరిపాలన, భద్రత, ప్రోడక్ట్ వ్యూహాల్లో నాయకత్వ పదవులు ఉంటున్నాయి.

**ఈ పోస్టుల భర్తీ వేగవంతం**

మూడేళ్ల క్రితం పెద్దగా గుర్తింపు లేని ఏఐ ఆర్కెస్ట్రేషన్ ఇంజినీర్లు, ఏజెంట్ బిహేవియర్ అనలిస్ట్‌లు, ఏజెంట్ సేఫ్టీ, గవర్నెన్స్ స్పెషలిస్ట్‌లు, వెక్టర్ డేటాబేస్ ఆర్కిటెక్ట్‌లు, ఏజెంట్ లైఫ్‌సైకిల్ మేనేజర్లు, ఏజెంటిక్ ఏఐ ప్రోడక్ట్ మేనేజర్లు లాంటి స్థానాలకు అధిక గిరాకీ ఉంది.

**అగ్రస్థానాల్లో హైదరాబాద్, బెంగళూరు**

ఏజెంటిక్ ఏఐ నియామకాల్లో 62% బెంగళూరు, హైదరాబాద్‌ల్లోనే జరుగుతున్నాయి. కోచి, కోయంబత్తూర్, జయపుర, అహ్మదాబాద్ వంటి ద్వితీయ శ్రేణి నగరాల వాటా 10 శాతంగా ఉంది. పరిపాలన, విస్తరణ, వర్క్‌ఫ్లో నిర్వహణ కేంద్రాలుగా దిల్లీ-ఎన్‌సీఆర్, పుణె, చెన్నై విస్తరిస్తున్నాయి. టెక్నాలజీ నిపుణులకు ఏజెంటిక్ ఏఐ ఒక కొత్త నైపుణ్యమే కాదని, కెరీర్ కూడా అని క్వెస్‌కార్ప్ ఐటీ స్టాఫింగ్ సీఈఓ కపిల్ జోషి తెలిపారు.

## 57% క్షీణించిన సిప్లా లాభం

**సిప్లా,జనంసాక్షి:** డిసెంబరు త్రైమాసికంలో రూ.676 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. 2024-25 ఇదే కాల లాభం రూ.1,571 కోట్లతో పోలిస్తే ఇది 57% తక్కువ. అమెరికా మార్కెట్‌లో అమ్మకాలు తగ్గడం ఇందుకు కారణమని కంపెనీ తెలిపింది. మొత్తం కార్యకలాపాల ఆదాయం రూ.7,073 కోట్ల నుంచి రూ.7,074 కోట్లకు చేరింది. ఉత్తర అమెరికాలో విక్రయాలు రూ.1,906 కోట్ల నుంచి 22% క్షీణించి రూ.1,485 కోట్లకు పరిమితమయ్యాయి. 'మా భాగస్వామిపై యూఎస్‌ఎఫ్‌డీఏ ఆడిట్ తర్వాత, అమెరికాలో లాన్రియోటైడ్ ఔషధానికి సరఫరా సవాళ్లు ఎదురయ్యాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు కలిసి పనిచేస్తున్నాం. 2026-27 ప్రథమార్థంలో ఔషధ సరఫరాలు పునరుద్ధరించే అవకాశం ఉంది' అని అచిన్ గుప్తా పేర్కొన్నారు.

## 90% తగ్గిన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లాభం

**జనంసాక్షి:**ఇండస్‌ఇండ్ బ్యాంక్, డిసెంబరు త్రైమాసికంలో రూ.127.98 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 2024-25 ఇదే కాల లాభం రూ.437 కోట్లతో పోలిస్తే, ఇది 90% తక్కువ. సూక్ష్మరుణ వ్యాపారంలో ఒత్తిడి పెరగడం ఇందుకు కారణం. నికర వడ్డీ ఆదాయం కూడా 13% తగ్గి రూ.4562 కోట్లుగా నమోదైంది. స్థూల నిరర్థక ఆస్తులు సెప్టెంబరు త్రైమాసికం నాటి 3.60% నుంచి 3.56 శాతానికి మెరుగైనా, 2024-25 డిసెంబరు త్రైమాసికం నాటి 2.25 శాతంతో పోలిస్తే పెరిగాయి. సాంకేతికంగా రద్దు చేసిన రుణాల మొత్తం రూ.983 కోట్ల నుంచి రూ.2612 కోట్లకు; కేటాయింపులు రూ.1744 కోట్ల నుంచి రూ.2096 కోట్లకు చేరాయి.



## కొత్త పన్ను విధానంలో ఏటికేడు కొత్త మార్పులు!

**జనంసాక్షి:**ఆదాయపు పన్నుకు సంబంధించి కొత్త విధానం అనే కాన్సెప్టును తీసుకొచ్చింది ప్రధాని మోదీ సర్కారు. మినహాయింపులను పూర్తిగా తొలగిస్తూ సరళంగా రిటర్నులు ఫైల్ చేయడం కోసం తొలుత దీన్ని ఆప్షనల్‌గా తీసుకొచ్చారు. తర్వాత డిఫాల్ట్‌గా మార్చారు. గతేడాది (2025-26) ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో పన్ను మినహాయింపు పరిమితిని రూ.12 లక్షలకు పెంచుతూ మధ్యతరగతికి ఊరటనిచ్చారు. ఇది కొత్త పన్ను విధానంవైపు మళ్లేందుకు దోహదపడింది. ఈ పన్ను విధానం తీసుకొచ్చినప్పటి నుంచి కాలక్రమంలో జరిగిన మార్పులేంటో ఓసారి చూద్దాం..దేశంలో 2020-21 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కొత్త పన్ను విధానాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీన్ని తొలుత ఐచ్ఛికంగా పేర్కొన్నారు. రూ.5 లక్షల వరకు సున్నా, రూ.5- 7.5 లక్షల వరకు 10%; రూ.7.5 -10 లక్షల వరకు 15%; రూ.10- 12.5 లక్షల వరకు 20%; రూ.12.5- 15 లక్షల వరకు 25%; రూ.15 లక్షలు దాటితే 30% శాతం పన్ను వర్తి స్తుందని పేర్కొన్నారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.00 | ₹ 5.02 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 1,41,450 (22 క్యారెట్లు) | ₹ 1,54,310 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్

₹ 3,40,000





# అమెరికాపై మంచు తుపాను

### 8 వేల విమాన సర్వీసులు రద్దు

అమెరికాను భారీ మంచు తుపాను తాకింది. దీంతో పలు రాష్ట్రాల్లో భారీస్థాయిలో మంచు, వర్షంతోపాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రస్తుతం టెక్సాస్, ఓక్లహోమాపై మంచు తుపాను పంజా విసురుతోంది. ఈ భీకర తుపాను కారణంగా పలు రాష్ట్రాల్లో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. శనివారం నాటి 3,200 విమాన సర్వీసులు, ఆదివారం నాటి 4,800 విమాన సర్వీసులు రద్దయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌అవేర్ వెల్లడించింది. మున్ముందు ఈ పరిస్థితి మరింత తీవ్రతరమయ్యే అవకాశం ఉండడంతో పెద్దసంఖ్యలో రవాణా సర్వీసులకు అంతరాయం కలగొచ్చని అంచనా వేసింది. మంచు తుపాను కారణంగా అమెరికాలోని 20 కోట్ల మందికి పైగా ప్రజలు ప్రభావితం కానున్నట్లు అధికారులు వెల్లడించారు. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు.

**అప్రమత్తం.. ఎమర్జెన్సీ విధింపు**

వాతావరణ హెచ్చరికలతో అమెరికాలోని రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సస్, ఆర్కాన్సాస్, జార్జియా, మిసిసిపి సహా పలు రాష్ట్రాలు ఎమర్జెన్సీ విధించాయి. మిసిసిపి, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాల్లోనూ ప్రమాదకర చలి వాతావరణం ఉంటుందని.. మిస్సోరి, ఇల్లినోయిాలలోనూ భారీ మంచు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రతికూల వాతావరణం కారణంగా అనేక ప్రాంతాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడనుందని, వాహనదారులు మంచులో చిక్కుకుపోయే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఇది ఈ దశాబ్దిలోనే అతి తీవ్రమైనదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇదీ చదవండి: జమ్మూకశ్మీర్‌లో భారీ హిమపాతండాలస్: అమెరికాను భీకర మంచు తుపాను భయపెడుతోంది. దేశంలో దాదాపు మూడింట రెండొంతుల రాష్ట్రాలపై (ప్రధానంగా తూర్పు వైపున) ఈ తుపాను శుక్రవారం సాయంత్రం (అమెరికా కాలమానం ప్రకారం) నుంచి పంజా విసరనుంది! దీని ప్రభావంతో టెక్సాస్, ఓక్లహోమా తదితర రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా, రోడ్డు రవాణాకు తీవ్ర అంతరాయం కలిగే ముప్పుంది. తుపాను నేపథ్యంలో శుక్రవారం డాలస్, అట్లాంటా, ఓక్లహోమా సహా పలు విమానాశ్రయాల్లో 800కు పైగా విమానాల రాకపోకలు ఆలస్యమవడం, రద్దవడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. వారాంతంలో తుపాను ఉద్ధృతి మరింత ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మిన్నెసోటా, నార్త్ డకోటా రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ 46 డిగ్రీల సెల్సియస్ వరకూ పడిపోతాయని చెబుతున్నారు. మంచు బీభత్సం సృష్టించే ముప్పుండటంతో జార్జియా, మిసిసిపీ రాష్ట్రాల్లో ఇప్పటికే ఆత్యయిక స్థితి ప్రకటించారు. అమెరికాలో దాదాపు 16 కోట్లమందిపై ఈ తుపాను ప్రభావం ఉంటుందని అంచనా.

## అమెరికాలో దారుణం

- భార్య, బంధువులను చంపిన భారత సంతతి వ్యక్తి
- భయంతో దాక్కొన్న పిల్లలు

న్యూయార్క్:అమెరికాలో భారత సంతతికి చెందిన నలుగురు వ్యక్తులు హత్యకు గురయ్యారు కుటుంబ తగాదాల వల్ల ఓ వ్యక్తి తన భార్యతో పాటు బంధువులను కాల్చి చంపాడు. జార్జియాలోని లారెన్స్‌విల్లే నగరంలో శుక్రవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) జరిగిన ఈ ఘటనకు సంబంధించి విజయ్ కుమార్ (51)ను పోలీసులు అరెస్టు చేశారు. మీడియా కథనాల ప్రకారం.. కాల్పుల విషయం పోలీసులకు ఫోన్‌కాల్ ద్వారా సమాచారం అందింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా.. అక్కడ నలుగురు భారత సంతతి వ్యక్తులు విగత జీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. కుటుంబ తగాదాల వల్లే విజయ్‌కుమార్ వారిని కాల్చి చంపాడని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. మృతులను కుమార్ భార్య మీను డోగ్రా (43), బంధువులు గౌరవ్ కుమార్ (33), నిధి చందర్ (37), హరీష్ చందర్(38)గా గుర్తించారు. కాల్పుల సమయంలో ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉన్నారని, ఆత్మరక్షణ కోసం వారు ఒక గదిలో దాక్కున్నారని పోలీసులు తెలిపారు. వారిలో ఒకరు తమకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతోనే.. విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. పిల్లలను సురక్షితంగా వారి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు వివరించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామన్నారు.

## గగనతలంలో ఆత్మాహుతి దాడి..

### అయినా ప్రయాణికులంతా సేఫ్..!

విమానాన్ని పేల్చేయాలని.. భద్రతాసిబ్బందికి చిక్కకుండా విమానం ఎక్కేశాడో సూసైడ్ బాంబర్. ఎక్కడ కూర్చుంటే అందరూ టార్గెట్ అవుతారో చూసుకొని మరీ కూర్చున్నాడు. విమానం గాల్లోకి లేవగానే వెంట తెచ్చుకున్న బాంబులతో తనను తాను పేల్చుకున్నాడు అక్కడే సీన్ మొత్తం రివర్స్ అయి.. అద్భుతం చోటుచేసుకుంది. పదేళ్ల క్రితం సోమాలియాలో జరిగిన సంచలన ఘటన తాజాగా వైరల్ అవుతోంది. ఆంగ్ల మీడియా కథనాల ప్రకారం 2016, ఫిబ్రవరి 2న సోమాలియా జాతీయుడైన అబ్దులాహి అబ్దిసలామ్ బోర్లే.. దాల్లో ఎయిర్‌లైన్స్ విమానం (ఒతితీఎబీబ ం321) ఎక్కాడు. విమానం సోమాలియా రాజధాని మొగదిషు నుంచి జిబౌటీకి బయల్దేరింది. విమానంలో ఎక్కడ కూర్చుంటే ఎక్కువ నష్టం వాటిల్లుతుందో అని గమనించిన బాంబర్.. పేలుడు పదార్థాలున్న ల్యాప్‌టాప్‌తో మధ్యభాగంలోని సీటులో కూర్చున్నాడు. విమానంలో 70 మందికిపైగా ప్రయాణికులు.. ఏడుగురు సిబ్బంది ఉన్నారు. సమయం కోసం ఎదురుచూస్తున్న అతడు.. టేకాఫ్ అయిన 15 నిమిషాలకు..11,000 అడుగుల ఎత్తులో బటన్ నొక్కేశాడు. అప్పుడు అద్భుతమే జరిగింది. పేలుడు ధాటికి అతడి సీటు పక్కన ఒక మీటర్ సైజులో రంధ్రం పడింది. బాంబర్ చనిపోయాడు. విమాన రంధ్రం నుంచి భూమిమీద పడిపోయాడు.

అమెరికాలో భార్య, బంధువులను చంపిన భర్త.. భయంతో దాక్కొన్న పిల్లలు

ప్రయాణికులకు ఏం జరుగుతుందో అర్థంకాలేదు. అందరూ ప్రాణాలు అరచేత పట్టుకొని ఉండిపోయారు. మరోవైపు పేలుడు జరిగిన ప్రదేశం ఇంధన ట్యాంకులకు అతి సమీపంలో ఉంది. అప్పుడే విమాన సిబ్బంది చాకచక్యంగా స్పందించారు. ఫ్లైట్ అటెండెన్స్ ముందుజాగ్రత్తగా ప్రయాణికులను విమానం వెనకవైపుగా తీసుకెళ్లారు. తాము పీడన సమస్యను ఎదుర్కొంటున్నామని చెప్పి.. మొగదిషు టవర్‌ను పైలట్లు అప్రమత్తం చేశారు. అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ పేలుడులో ముగ్గురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇక విమానం నుంచి పడిపోయిన బాంబర్ మృతదేహం సోమాలియాలోని బలాద్ ప్రాంతంలో దొరికింది. ఆ ఘటనకు సోమాలియా గ్రూప్ అల్ షబాబ్ బాధ్యత ప్రకటించుకుంది. పాశ్చాత్యదేశాల అధికారులను లక్ష్యంగా చేసుకొని ఆ బాంబుదాడి చేసినట్లు అప్పట్లో వెల్లడించింది. ఈ అంశంపై దాల్లో ఎయిర్‌లైన్స్ అధిపతి మొహమ్మద్ ఇబ్రహీం యాసిన్ ఒలాద్ స్పందించారు. "వాస్తవంగా ఆ ఉగ్రవాది, ఇతర ప్రయాణికులు టర్కిష్ ఎయిర్‌లైన్స్ విమానం ఎక్కాల్సింది. కానీ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆ సర్వీసు రద్దయింది. టర్కిష్ ఎయిర్‌లైన్స్ అభ్యర్థన మేరకు వారిని జిబౌటీకి తీసుకెళ్లేందుకు అంగీకరించాం" అని పేర్కొన్నారు. ఈ దాల్లో విమానం కూడా 20 నిమిషాలు ఆలస్యంగా బయల్దేరడంతో అప్పటికీ తగినంత ఎత్తుకు ఎగరలేదు. దాంతో ప్లేన్‌లో పూర్తిస్థాయిలో పీడనం లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని అప్పట్లో పైలట్లు వెల్లడించారు. ఈ సంచలన ఘటనపై 2016లో విచారణ జరిపిన సోమాలియన్ మిలిటరీ కోర్టు.. ఇద్దరికి జీవిత ఖైదు విధించింది. మరో ఎనిమిది మందిని కూడా దోషులుగా తేల్చింది.



## సాధారణ బీమా కంపెనీల్లో వేతన సవరణకు ప్రభుత్వ ఆమోదం

### నాబార్డ్ ఉద్యోగులు, ఆర్‌బీఐ పింఛనుదార్లకూ

దిల్లీ,జనంసాక్షి: ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీలతో పాటు నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్)లోని ఉద్యోగుల వేతన సవరణ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ), నాబార్డ్‌లో పదవీ విరమణ చేసిన వారికి పింఛను సవరణకూ అనుమతులు ఇచ్చింది. దీంతో మొత్తం 46,322 మంది ఉద్యోగులు; 23,570 మంది పింఛనుదారులు; 23,260 మంది కుటుంబ పింఛనుదార్లకు ప్రయోజనం కలగనుందని శుక్రవారం ఆర్థిక శాఖ పేర్కొంది. పీఎస్‌యూ సాధారణ బీమా కంపెనీలకు 2022 ఆగస్టు 1 నుంచి వేతన సవరణ అమల్లోకి వస్తుంది. ఇందుకోసం రూ.8,170.30 కోట్లు వెచ్చించనున్నారు. నాబార్డ్‌లో వేతన సవరణ 2022 నవంబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. అదనపు వార్షిక వేతనం కింద రూ.170 కోట్లతో పాటు, మొత్తం రూ.510 కోట్ల బకాయిలను చెల్లిస్తారు. ఆర్‌బీఐ పింఛనుదార్లు, కుటుంబ పింఛనుదార్లకు బేసిక్, డీఏపై 10% పెంపు ఉంటుంది. దీనిని 2022 నవంబరు 1 నుంచి అమలు చేస్తారు.

## టెకీలూ.. భారత్‌కొచ్చేయండి

### జోహో సహవ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు పిలుపు



**కుంభకోణం,జనంసాక్షి:**ఇతర దేశాల్లో పనిచేస్తున్న భారత వృత్తి నిపుణులు మాతృ దేశానికి రావాలని, ఇక్కడి భారీ అవకాశాలను అందిపుచ్చుకోవాలని జోహో సహ వ్యవస్థాపకుడు, చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్ వెంబు పిలుపునిచ్చారు. అంతర్జాతీయంగా వాణిజ్య, టారిఫ్, వీసా అనిశ్చితులు నెలకొన్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాన అంతర్జాతీయ కంపెనీలు విస్తరణ నిమిత్తం మనదేశంలోనే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) ఏర్పాటు చేస్తున్నాయని గుర్తుచేశారు. 'భారత్‌లో నిపుణులకు మంచి అవకాశాలు ఉన్నాయి. భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుంది. మన విద్యా వ్యవస్థ, మౌలిక వసతులు, విధానాలు.. ఇలా అన్నీ కలిసి మనకు గొప్ప శక్తినిచ్చాయ'ని శ్రీధర్ పేర్కొన్నారు. హెచ్1బీ కొత్త వీసా ఫీజు భారీగా పెంచడంతో పాటు, మన ఉత్పత్తులపై అమెరికా విధించిన టారిఫ్‌లపై ప్రశ్నించగా.. భారత వృత్తినిపుణులు ఇక్కడే పనిచేసి, ఇక్కడే పన్నులు కట్టాలని ఆయన సూచించారు. ఐపీఓకు వెళ్లే ఆలోచన లేదు: ప్రస్తుతానికి తమ సంస్థను పబ్లిక్ ఇష్యూకు తెచ్చే ఆలోచనేమీ లేదని శ్రీధర్ తెలిపారు. దేశీయ కంపెనీల కోసం ఎంటర్‌ప్రైజ్ రీసోర్స్ ప్లానింగ్ (ఈఆర్‌పీ) సొల్యూషన్‌ను ఆయన ఇక్కడ ఆవిష్కరించారు. అంతర్జాతీయ ఈఆర్‌పీ సొల్యూషన్లకు ప్రత్యామ్నాయంగా జోహో ఈఆర్‌పీని తీసుకొచ్చినట్లు కంపెనీ సీఈఓ శైలేశ్ దవే పేర్కొన్నారు. అమెరికా ఇ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్, మరో విడత భారీ లేఆఫ్‌లకు సిద్ధమవుతోందని వార్తలొస్తున్నాయి. 14,000 మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించే యత్నాల్లో సంస్థ ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే వారం నుంచి ఈ ప్రక్రియను సంస్థ ప్రారంభించొచ్చనీ చెబుతున్నారు. 2025 అక్టోబరులోనూ ఇంతే స్థాయిలో సిబ్బంది కోతను సంస్థ విధించిన సంగతి విదితమే. తాజా ప్రతిపాదనతో కలిపి, ఈ కంపెనీ మొత్తం లేఆఫ్‌ల సంఖ్యను 30,000 వరకు తీసుకెళ్లొచ్చని ఆంగ్ల వార్తా సంస్థ 'రాయిటర్స్' తెలిపింది. సంస్థ 3 దశాబ్దాల చరిత్రలోనే ఇంతమందిని తొలగించడం ఇప్పుడే.





# నిజామాబాద్‌లో గంజాయి ముఠా దాడి

- ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు కలెక్టర్ పరామర్శ
- ఎక్సైజ్ కార్యాలయం ఎదుట సిబ్బంది ధర్నా

**నిజామాబాద్ బ్యూరో, జనవరి 24 (జనం సాక్షి):** నిజామాబాద్ నగర శివారులో గంజాయి రవాణా తనిఖీల సమయంలో ముఠా సభ్యులు కారుతో ఢీకొట్టడం తో తీవ్ర గాయాలపాలైన ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ గాజుల సౌమ్యను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం ఆసుపత్రిలో పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి వివరంగా తెలుసుకున్నారు. సౌమ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌమ్య ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉన్నారని, ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ 48 గంటల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు సూచించారని కలెక్టర్ తెలిపారు. ఆమె ఆరోగ్యం సహకరిస్తే హైదరాబాద్‌లోని ఉన్నత చికిత్స కోసం తరలించే ఏర్పాట్లు చేశామని, వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని వెల్లడించారు. ఈ ఘటనను హత్యాయత్నంగా పరిగణిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీస్ కమిషనర్‌ను కోరుతామని చెప్పారు. ఘటనా స్థలంలో తక్షణం స్పందించి సౌమ్యకు సీపీఆర్ చేసిన ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ స్వప్నను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి తదితరులు వెంట ఉన్నారు. విధి నిర్వహణలో స్వీయ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అభివృద్ధి పనుల సమీక్ష సందర్భంగా ఈ ఘటనను ప్రస్తావిస్తూ, ఉద్యోగులు తగిన జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ఈ సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఈ కేసులో కొత్త మలుపు చోటుచేసుకుంది. సౌమ్యకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ ఎక్సైజ్ జిల్లా కార్యాలయం ఎదుట ఎక్సైజ్ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. విధులు బహిష్కరించి ధర్నా చేపట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గంజాయి కేసుల్లో కింది స్థాయి ఉద్యోగులను వేధిస్తున్నారని, ఉన్నతాధికారుల పదోన్నతుల కోసం వారిని బలి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లో గంజాయి రవాణా లేకున్నా పక్క జిల్లాల కేసుల చేదనలో ఒత్తిడి పెంచుతున్నారని మండిపడ్డారు. ఎక్సైజ్ సీఐలపై ఆరోపణలు ఉన్నప్పటికీ ఉన్నతాధికారులు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు సోమిరెడ్డి, మల్లారెడ్డిలు ఆందోళనకారులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు కానీ ససేమిరా అనడంతో వాతావరణం మరింత ఉద్రిక్తమైంది. సౌమ్యకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఉద్యోగులు హెచ్చరించారు.

# ప్రతిభ చాటి ఉన్నత శిఖరం అధిరోహించాలి





- ఆత్మవిశ్వాసంతో నిరంతర కృషి చేయాలి
- బాలికలకు విద్య శక్తివంతమైన ఆభరణం
- అవరోధాలను అధిగమించి విజేతగా నిలవాలి
- వికారాబాద్ ఎస్పీ స్నేహమేహ్రా

**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 24 (జనం సాక్షి):** ధైర్యం త్యాగం పట్టుదల నిబద్ధత రాటుదేలిన మనస్సు నైపుణ్యం వంటి వాటితో బాలికలు జీవితాన్ని అలవర్చుకోవాలని వికారాబాద్ ఎస్పీ స్నేహమేహ్రా అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పాల్గొన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ కొత్తగాడి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ ముందంజలో ఉన్నారన్నారు, ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే కేవలం ప్రతిభ మాత్రమే కాకుండా ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి, పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్య అనేది మీరు ధరించే అత్యంత శక్తివంతమైన ఆభరణం ఆయుధం. అది మీ భవిష్యత్తును మార్చడమే కాకుండా సమాజంలో మీకు గౌరవప్రదమైన స్థానాన్ని కల్పిస్తుంది అని ఆమె తెలిపారు. ప్రతి బాలిక తనకు తాను ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా అధిగమిస్తూ విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. బాలికలు తమపై తాము నమ్మకం పెంచుకోవాలని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా వెనకడుగు వేయకుండా ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా బాలికల రక్షణ మరియు భద్రత అంశాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అన్యాయం జరిగినప్పుడు భయపడి మౌనంగా ఉండటం నేరస్తులకు మరింత ధైర్యాన్ని ఇస్తుందని, కాబట్టి ప్రతి బాలిక తన గళాన్ని విప్పి ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతూ బాలికలు, మహిళల భద్రత కోసం పనిచేస్తున్నాయని తెలిపారు. ఎలాంటి ఆపదలో ఉన్నా లేదా వేధింపులకు గురైన సందర్భాల్లో సంకోచించకుండా వెంటనే 100 డయల్ చేయాలని లేదా షీ టీమ్ వాట్సాప్ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థినులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ అధికారులు మరియు కళాజాత బృందం వారు తమ ఆటపాటలు, ప్రదర్శనల ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మహిళా భద్రతకు సంబంధించిన చట్టాలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలి అనే అంశాలపై విద్యార్థినులకు ఎంతో ఆకట్టుకునే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సరోజా, ఏహెచ్‌టియు ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎం.వి.ఎఫ్ ఫౌండేషన్ అధికారులు, జిల్లా షీ టీమ్ సిబ్బంది, కళాజాత బృందం అధికారులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్రాలు

### తిరుపతి రెడ్డి చేతుల మీదుగా అందజేత

**కొడంగల్, జనవరి 24 (జనం సాక్షి):** ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వ్యవసాయ యంత్రాలను కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఎ. తిరుపతి రెడ్డి చేతుల మీదుగా 12 మంది రైతులకు అందజేశారు. కడ ఆఫీసులో నిర్వహించిన కార్యక్రమంలో రోటోవేటర్, విత్తనాలు వేసే గొర్రు, స్ట్రా బేలర్, పవర్ స్ప్రేయర్లను కొడంగల్, బొమ్రాస్పేట్, దౌల్తాబాద్, దుద్యాల మండలాలకు చెందిన రైతులకు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాలు, పిచికారీ యంత్రాలను అందిస్తోందని తిరుపతి రెడ్డి తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ యంత్రాలు ఉపయోగించడం వల్ల శ్రమ తగ్గి, ఉత్పాదకత పెరుగుతుందని, రైతుల ఆదాయం పెరిగేలా చూడాలని ఆయన అన్నారు.

జిల్లా వ్యవసాయ అధికారి టి. రాజారత్నం మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5,678 వ్యవసాయ పరికరాలు (రూ.3.79 కోట్ల విలువ) అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. వీటిలో ప్రస్తుతం 227 పరికరాలను (రూ.52.55 లక్షల విలువ) రైతులకు అందజేసినట్లు తెలిపారు. సన్నకారు, చిన్న, పెద్ద రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలని, దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో కాడా స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, ఎడిఏ శంకర్ రాథోడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, పీఏసిఎస్ మాజీ చైర్మన్ శివకుమార్ గుప్తా, మండల వ్యవసాయ అధికారులు శ్రీలత, లావణ్య, నాగరాజు, పోలప్ప, ఎఈఓలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మహిళల స్వశక్తి సంఘాల సభ్యులకు వడ్డీ లేని ఋణాలు పంపిణీ

- మహిళలు కుటుంబ ఆర్థిక వ్యవస్థకు పునాది లాంటివారు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**రాయికల్, జనవరి 24 (జనం సాక్షి):** రాయికల్ మండలంలోని స్థానిక పద్మశాలి సేవా సంఘం లో ఏర్పాటు చేసిన ఇందిర మహిళ శక్తి సంబరాలు రాయికల్ పట్టణ మహిళల స్వశక్తి సంఘాల సభ్యులకు వడ్డీ లేని ఋణాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 42 సంఘాలకు సుమారు 11 లక్షల రూపాయల వడ్డీలేని రుణాల జంబో చెక్కును మహిళలకు అందజేసి మరియు 7 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...పేద మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళ శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. మహిళా స్వశక్తి సంఘాల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి, చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించుకునేలా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని చెప్పారు. మహిళలు కుటుంబ ఆర్థిక వ్యవస్థకు పునాది లాంటివారని, వారు బలపడితే



గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలకంటే భిన్నంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యతగా తీసుకుని అనేక పథకాలను అమలు చేస్తోందని అన్నారు. రాయికల్ పట్టణ మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, స్వయం ఉపాధితో పాటు ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి సూచించారు. మహిళల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని స్పష్టం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కలెక్టర్ బి. సత్య ప్రసాద్, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా సిసి రోడ్డు పనులు

### రోడ్డు వేయడమే నా పని ఏఈ నవీన్



**మల్కాజిగిరి జనవరి 24(జనంసాక్షి) :** ఒక పని పూర్తి కావడానికి ముందే మరో పని కోసం దాన్ని ధ్వంసం చేయడం మన అధికారులకు అలవాటుగా మారింది. తాజాగా మౌలాలి సర్కిల్ ఆకుల నారాయణ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులే ఇందుకు నిదర్శనం. డ్రైనేజీ సమస్యను పరిష్కరించకుండానే రోడ్డు వేయడానికి అధికారులు సిద్ధమవడంతో స్థానికులు మండిపడుతున్నారు. డ్రైనేజీ పైపులు వేయకుండానే రోడ్డు వేస్తున్నారని ఏఈ నవీన్ ను వివరణ కోరగా సిసి రోడ్డు వేయాలని స్థానికులు ఎమ్మెల్యేని కోరగా ఎమ్మెల్యే ఆదేశానుసారం రోడ్డు వేస్తున్నాము, డ్రైనేజీ పైపుల గురించి వేసిన రోడ్డును మళ్లీ తవ్వాల్సిందేనని చెప్పడం విడ్డూరం. డ్రైనేజీ పైపులు వేసిన తర్వాతనే సీసీ రోడ్డు వేయాలి, కనీస అవగాహన లేకుండా ప్రజాధనాన్ని వృథా చేస్తున్నట్లు ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. కాలనీలో ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ లైన్లు ఎన్నో సంవత్సరాల క్రితం నాటివి. పెరిగిన జనాభాకు అవి చాలక తరచూ మురుగు రోడ్లపైకి చేరుతోంది. రోడ్డు వేసే ముందే పెద్ద పైపులతో కొత్త డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాల్సి ఉండగా, ఆ ఊసే ఎత్తకుండా కాంట్రాక్టర్ కు అధికారులు రోడ్డు పనులు అప్పగించారు. పాత సిసి రోడ్డును జెసిబి తో తవ్వుతుండగా పక్కనే ఉన్న పాత డ్రైనేజీ మ్యాన్ హోల్స్ ధ్వంసం అయ్యాయి. ఇదేమీ పట్టించుకోకుండా కాంట్రాక్టర్ తన పని తాను చేసుకుంటూ పోతున్నాడు. ఇప్పుడు రోడ్డు వేస్తారు, నెలలు తిరక్క ముందే డ్రైనేజీ పైపుల కోసం మళ్ళీ తవ్వుతారు. రోడ్డు వేసిన తర్వాత డ్రైనేజీ పైపుల కొరకు తవ్వితే రోడ్డు పటిష్టత దెబ్బతింటుంది. ఇదంతా ప్రజాధనాన్ని వృథా చేయడం కాదా అని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అటు రోడ్డు సరిగ్గా ఉండక, ఇటు డ్రైనేజీ సమస్య తీరక జనం ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. తూతూ మంత్రంగా సీసీ రోడ్డు వేయకుండా శాశ్వత పరిష్కారం దిశగా, డ్రైనేజీ లైన్లు వేసిన తర్వాతే సీసీ రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## నేడు ఓటర్ల జాతీయ దినోత్సవ వేడుకలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు జిల్లా వ్యాప్తంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు జిల్లా కేంద్రంతో పాటు అన్ని అసెంబ్లీ నియోజక వర్గలతో పాటు మండల కార్యాలయాలు మరియు పోలింగ్ బూత్ స్థాయిలో నిర్వహించబడుతుందన్నరు ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రతి కార్యాలయంలో మరియు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందినీ కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇటీవల కొత్తగా ఓటరుగా నమోదైన యువతకు ఈ సందర్భంగా ఓటరు గుర్తింపు కార్డులను ఈపిఐసి కార్డ్స్ పంపిణీ చేస్తారన్నారు. ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములవుతున్న సీనియర్ సిటిజన్లను (వృద్ధ ఓటర్లను) గౌరవ పూర్వకంగా సన్మానించడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఈ వేడుకల్లో ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు..

# రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, (జనంసాక్షి):** 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా "అరైవ్ - అలైవ్" అవగాహనా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీజీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అరైవ్ - అలైవ్' కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలవుతోందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా భారతదేశంలో 22 కోట్ల 10 లక్షల బైక్‌లు ఉన్నాయని, ప్రమాదాల సమయంలో తలకు గాయం కాకుండా ఉంటే ప్రాణాపాయం తప్పుతుందని గుర్తుచేశారు. వాహనదారులు తమ వ్యక్తిగత భద్రత పాటిస్తూనే ఇతరులను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పాల్గొన్న వారికి పోలీస్ శాఖ తరపున హెల్మెట్లను పంపిణీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ గత ఏడాది కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల్లో 200 మంది మరణించగా, వారిలో 40 శాతం (80 మంది) టూ వీలర్ వాహనదారులే అని వివరించారు. మరణించిన వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతా నియమాలను తూచాతప్పకుండా పాటిస్తే 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోట, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, కమాన్ చౌరస్తా మీదుగా సాగి తిరిగి పరేడ్ గ్రౌండ్‌లో ముగిసింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్‌స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్ తదితరులు పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బందితో పాటు పాల్గొన్నారు.



## బాలికల అభ్యున్నతికి కృషి చేయాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ బ్యూరో, (జనం సాక్షి):** బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ నగరంలో చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుండి ప్రధాన వీధుల మీదుగా న్యూ అంబేద్కర్ భవన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. బేటీ బచావో - బేటీ పడావో, బాలికలను రక్షిద్దాం అని నినాదాలు చేస్తూ విద్యార్థినులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రసూల్ బీ, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

# కెల్విన్ ఆసుపత్రిలో అరుదైన 'మెడ నరాల' సర్జరీ

- కరీంనగర్‌లో తొలిసారిగా అత్యంత క్లిష్టమైన బ్రేకియల్ ఫ్లెక్సస్ ప్లాస్టిక్ సర్జరీ విజయవంతం:
- 8 గంటల పాటు శ్రమించి సూక్ష్మ శస్త్రచికిత్స చేసిన నిపుణుల బృందం
- గతంలో హైదరాబాద్ నిమ్స్ వంటి సంస్థలకే పరిమితమైన చికిత్స
- కెల్విన్ హాస్పిటల్ చైర్మన్ డా. చింత సురేష్ కుమార్



**కరీంనగర్, జనవరి 24 (జనం సాక్షి):** కరీంనగర్ జిల్లా వైద్య రంగంలో అరుదైన మైలురాయి నమోదైంది. నగరంలోని కెల్విన్ హాస్పిటల్ వైద్యులు అత్యంత క్లిష్టమైన బ్రేకియల్ ఫ్లెక్సస్ (మెడ నరాల) ప్లాస్టిక్ సర్జరీని తొలిసారిగా విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని నిమ్స్ వంటి అగ్రశ్రేణి సంస్థలకే పరిమితమైన ఈ అత్యాధునిక చికిత్సను స్థానికంగా అందుబాటులోకి తెచ్చి కరీంనగర్ వైద్యులు తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బొప్పాపూర్ గ్రామానికి చెందిన నర్సింహులు గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలయ్యారు. మెడ నుంచి చేతికి వెళ్లే ప్రధాన నరాలు తెగిపోవడంతో ఆయన కుడి చేయి పూర్తిగా స్పర్శ కోల్పోయి నిర్జీవంగా మారింది.

ఇటువంటి సంక్లిష్ట సమస్యలకు సాధారణంగా హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రులకే వెళ్లాల్సి ఉండేది. అయితే బాధితుడి ఆర్థిక పరిస్థితిని గమనించిన కెల్విన్ హాస్పిటల్ వైద్య బృందం ఈ సవాలును స్వీకరించి విజయవంతంగా చికిత్స అందించింది. ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డా. అశోక్ రెడ్డి నేతృత్వంలో డా. రామ్ ప్రభు, డా. చింత సురేష్ కుమార్, డా. త్రివిక్రమ్ బందం సహా నిపుణుల బృందం సుమారు 8 గంటల పాటు నిరంతరాయంగా శ్రమించి సూక్ష్మ శస్త్రచికిత్స (మైక్రో సర్జరీ) నిర్వహించింది. దెబ్బతిన్న నరాలను సూక్ష్మ పద్ధతిలో పునర్నిర్మించడం ద్వారా చేయిని మళ్లీ సాధారణ స్థితికి తీసుకొచ్చేలా చేశారు. ప్రస్తుతం రోగి కోలుకుంటున్నారని, ఫిజియోథెరపీతో త్వరలోనే చేయిని పూర్తిస్థాయిలో ఉపయోగించగలుగుతారని వైద్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ అత్యంత ఖరీదైన, సంక్లిష్ట శస్త్రచికిత్సను అతి తక్కువ ఖర్చుతో జిల్లా కేంద్రంలోనే అందుబాటులోకి తెచ్చడం పట్ల సర్వత్ర ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. "హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండానే మాకు అద్భుతమైన చికిత్స అందించారు" అంటూ రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కరీంనగర్ వైద్య రంగానికి కొత్త ఊపిరి పోసినట్లయింది. భవిష్యత్తులో మరిన్ని సూపర్ స్పెషాలిటీ సేవలు జిల్లాలోనే అందుబాటులోకి రావడానికి ఇది మార్గం సుగమం చేసింది.

### వైద్య రంగంలో ఇది ఒక కీలకమైన ముందడుగు

**కెల్విన్ హాస్పిటల్ చైర్మన్ డా. చింత సురేష్ కుమార్**

"ఉత్తర తెలంగాణలోనే కాకుండా ఇది కీలక ముందడుగు. హైదరాబాద్‌లోని నిమ్స్ వంటి సంస్థలకే పరిమితమైన బ్రేకియల్ ఫ్లెక్సస్ సర్జరీని మా ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించడం గర్వకారణం. ఆధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య బృందం, రోగి కేంద్రిత సేవలతో సామాన్యులకు భారంగా మారకుండా తక్కువ వ్యయంతో సూపర్ స్పెషాలిటీ చికిత్సలు అందిస్తాం. భవిష్యత్తులోనూ ఇలాంటి క్లిష్ట శస్త్రచికిత్సలను కరీంనగర్‌లోనే అందుబాటులోకి తెచ్చి ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చేస్తాం" అని తెలిపారు.



# చేజారిన ఆర్‌డీఓ కార్యాలయం

- మల్కాజిగిరి ప్రజల కష్టాలు మళ్లీ మొదటికే.
- గత ఎమ్మెల్యే కృషికి,ప్రస్తుత ఎమ్మెల్యే నిర్లక్ష్యం తోడైందా?

**మల్కాజిగిరి జనవరి 24 (జనంసాక్షి) :** నియోజకవర్గ ప్రజల చెంతకే పాలనను తీసుకురావాలన్న లక్ష్యంతో గతంలో ఎంతో కష్టపడి సాధించుకున్న రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ (ఆర్‌డీఓ) కార్యాలయం ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. రాజేంద్రనగర్‌లో ఉన్న కార్యాలయాన్ని మల్కాజిగిరికి తరలించేందుకు గతంలో ఉన్న ఎమ్మెల్యే చేసిన శ్రమను, ప్రస్తుత ఎమ్మెల్యే నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు చిన్న రెవెన్యూ పని ఉన్నా కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజేంద్రనగర్‌కు వెళ్లాల్సి వచ్చేది. సమయం, ధనం వృథా కావడంతో పాటు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన అప్పటి ఎమ్మెల్యే, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మల్కాజిగిరి లో ఆర్‌డీఓ కార్యాలయం ఏర్పాటు చేసేలా విజయం సాధించారు. దీనివల్ల నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఎంతో ఊరట లభించింది. అయితే, ఎంతో ప్రతిష్టాత్మకంగా వచ్చిన ఈ కార్యాలయాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే కాపాడుకోలేకపోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మల్కాజిగిరి సర్కిల్ లో ఆర్డీవో కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు ఎన్నో ఉన్నాయి, వాజ్పేయి నగర్ లోని పాత కోర్టును మరమ్మతులు చేయించి ఆర్డిఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయిస్తే ప్రజలకు అందుబాటులో ఉండేదని, స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వలన ఆర్డీవో కార్యాలయం మల్కాజిగిరి నుండి చేజారిపోయిందని స్థానికులు మండిపడుతున్నారు, కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వ కార్యాలయాలను ప్రస్తుత ప్రజాప్రతినిధి చేజేతులా జారవిడుస్తున్నారని, దీనివల్ల మల్కాజిగిరి ప్రజలకు మళ్లీ పాత రోజులే పునరావృతమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాత కోర్టును మరమ్మతులు చేయించి మల్కాజిగిరి ప్రజల సౌకర్యార్థం ఆర్‌డీఓ కార్యాలయం పూర్తిస్థాయిలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా కార్యాలయాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రస్తుత ఎమ్మెల్యేపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## బొగ్గు గనులపై.. 2014 నుంచి
# ఎంక్వయిరీ కమిషన్ వేస్తాం

- జీతాలు చెల్లించలేని స్థితిలోకి నెట్టింది కేసీఆర్
- సింగరేణి సంస్థను దోచుకున్నది ఎవరో తేల్చుకుందాం
- అభివృద్ధిని ఓర్వలేకనే టీఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి సంస్థను అధోగతి పాలు చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కార్మికులకు జీతాలు చెల్లించలేని స్థితికి నెట్టిన ఘనత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్దేనని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 నుంచి సింగరేణిలో జరిగిన అవకతవకలపై ఎన్క్వైరీ కమిషన్ వేసి దోపిడీ చేసినవారెవరో తేల్చుకుందామని బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. గోదావరిఖని గాంధీనగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్.. భూగర్భ గనులను పక్కనపెట్టి రామగుండం ఊరు మధ్యలో ఉపరితల గనులను తెరిచి ఊరిని బొందల గడ్డగా మార్చారని అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు అబద్ధాల ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.
నియోజకవర్గానికి కొత్త విద్యుత్ పరిశ్రమలు, సోలార్ ప్రాజెక్టులు తీసుకొస్తుంటే జీర్ణించుకోలేక రేట్ల పేరుతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు రామగుండం మీద కక్ష కట్టినట్లు ప్రవర్తిస్తున్నారని, సోలార్ ప్రాజెక్టు పేరుతో 500 కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని ఆరోపించడం తప్పుపట్టారు. రామగుండం ప్రజలు ఏం చేశారని హరీష్ రావును ప్రశ్నించారు. బిఆర్ఎస్ 10 ఏళ్ల అరాచక పాలనలో దాదాపు పది లక్షల కోట్ల రూపాయల అప్పులు మిగిల్చిందని, ఫోన్ టాపింగ్ వంటి అక్రమాలు చేసిందని ఆరోపించారు. ప్రజలను బానిసలుగా చూసే విధంగా బిఆర్ఎస్ ప్రవర్తిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంటే బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.
సింగరేణి కార్మికులు, లక్షలాది కుటుంబాలపై నిందలు వేయడం సరికాదని, డిపెండెంట్ ఉద్యోగాలు పారదర్శకంగా జరుగుతున్నాయని, మారుపేర్ల సమస్యలు తీరుస్తున్నామని తెలిపారు. కాంటాక్ట్ కార్మికులను గుర్తించి రూ.5 వేల బోనస్ ఇచ్చామని పేర్కొన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బిఆర్ఎస్ పతనం మొదలైందని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ స్పష్టం చేశారు.

# పోలీస్ ఫిట్‌గా ఉన్నప్పుడే సమాజం ఫిట్‌గా ఉంటుంది

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం కృషి : జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ ముఖ్య అతిధులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, సూర్యాపేట పట్టణానికి చెందిన హెల్త్‌ఫై హాస్పటల్ యాజమాన్య సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని,పోలీస్ ఫిట్‌గా ఉన్నప్పుడే సమాజం ఫిట్ గా ఉంటుందని అన్నారు.పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల సంక్షేమంలో జిల్లా ఎస్పి నరసింహ చొరవ ప్రశంసనీయమని తెలిపారు.పోలీసు సిబ్బంది విరామం లేకుండా విధులు నిర్వర్తిస్తూ కుటుంబాల ఆరోగ్యం పట్ల, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేస్తుంటారని,పని భారం కారణంగా సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోలేక పోతున్నారని అన్నారు. జిల్లా పోలీసు సంక్షేమం కోసం ఎస్పీ ఆధ్వర్యంలో అత్యాధునిక సదుపాయా లతో జిమ్ సెంటర్, సెంట్రల్ ప్రోవిజినల్ క్యాంటీన్ కూడా ఏర్పాటు చేశారని,క్రీడా మైదానాలు అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తానని తెలిపారు. పని ఒత్తిడి, పని భారంతో సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోక చాలామంది సిబ్బంది అనారోగ్యాలతో బాధపడుతున్నారని అన్నారు.విధులు నిర్వహిస్తూనే కుటుంబ బాధ్యతలను, వ్యక్తిగత ఆరోగ్యాన్ని శ్రద్ధ వహించాలని తెలిపారు. సరైన సమయంలో దూరప్రాంతాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోలేక పోతున్నారని, దీనిలో భాగంగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బంది సంక్షేమం దృష్ట్యా కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సిబ్బంది,సిబ్బంది కుటుంబాలకు వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందని అన్నారు. గడచిన కొద్ది రోజులుగా పోలీసు సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారని అభినందించారు. దీర్ఘకాలిక వ్యాధులకు సైతం ఈ వైద్య శిబిరం ద్వారా చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. పరీక్షల అనంతరం అవసరమైన మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరం నిర్వహించడం కోసం సూర్యాపేట పట్టణానికి చెందిన హెల్త్‌ఫై హాస్పిటల్ యాజమాన్యం, సూర్యాపేట జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యులు కృషి చేశారని,వారందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఆసుపత్రి వైద్యులు గీతాలక్ష్మి, డిఎస్పీ లు ప్రసన్న కుమార్, నర్సింహా చారి, సిఐలు వెంకటయ్య, రాజశేఖర్ ఆర్ఐలు ప్రవీణ్ కుమార్, జానయ్య, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, సురేష్, అశోక్, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సభ్యులు వెంకన్న, అంజన్ రెడ్డి, వెంకయ్య, సైదాబి, హెల్త్ ఫై హాస్పటల్ నిర్వాహకులు చలపతి రావు, జిల్లా, సూర్యాపేట పట్టణ కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్, ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ యామా ప్రభాకర్, పెండెం విజయ్, ముషం హరి, శ్రీనివాస్, వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో
# క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం

**ముఖ్య అతిథిగా లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**సభాధ్యక్షత వహించిన అల్ఫోర్స్ డిగ్రీ కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 24 (జనంసాక్షి) :**
ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండడం వల్ల ప్రాణాపాయం దుస్థితులను తప్పించి ఆరోగ్య సౌభాగ్యాలను కల్పించవచ్చని ప్రముఖ ఆంకాలజిస్టు డాక్టర్ వంశీ చేతన అన్నారు. శనివారం రోజు స్థానిక ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో లియో క్లబ్ ఆఫ్ ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన "క్యాన్సర్ అవగాహన కార్యక్రమం"లో ప్రముఖ వక్తగా హాజరై మాట్లాడుతూ... క్యాన్సర్ వ్యాధి ప్రపంచ మానవాళిని కబలింపజూస్తున్న నిశ్శబ్ద విపత్తు అని అంటూ, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. పొగాకు దురలవాటు, ఆల్కహాల్ సేవనం, ఫాస్ట్ ఫుడ్స్‌కు దూరంగా ఉంటూ శారీరక వ్యాయామం చేయడం, అధిక బరువును తగ్గించుకోవడం, ఏడాదికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మన శరీరంలో ఎలాంటి గడ్డలు ఏర్పడినా వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదని సూచించారు. తొలి దశలో గుర్తించడం ద్వారా పూర్తి చికిత్స చేయవచ్చని భరోసా ఇచ్చారు. శరీరంలోని ఏ అవయవానికైనా క్యావన్సర్ వ్యాధి సోకవచ్చని, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.
ఈ కార్యక్రమ ముఖ్య అతిథి లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... దాదాపు 100 రకాలకు పైగా క్యాన్సర్ వ్యాధులు ఉన్నాయని, వీటిలో మహిళలకు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వస్తాయని, పురుషులకు నోటి క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సభాధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ...కళాశాల విద్యార్థినులకు క్యాలన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండడానికి ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన కళాశాల లియో క్లబ్బు సభ్యులను అభినందించారు. కార్యక్రమ అనంతరం డాక్టర్ చేతనను లియో సభ్యులు సముచితంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లియో క్లబ్ అధ్యక్షురాలు సహశ్రీ, లియో అసీఫా, లియో తపస్విభూ, లియో శ్రీ విద్యలతో పాటు 150 మంది లియో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జనవరి 24 (జనం సాక్షి) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని నియోజకవర్గ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ శనివారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా హాజరవుతున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆలయ అధికారులకు సూచించారు. మానసిక ప్రశాంతతకు ఆలయాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వేణు యాదవ్, బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, దేవాలయ కమిటీ డైరెక్టర్లు, నాయకులు వేణు గౌడ్, రవీందర్, సంజీవరెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, మహిళా నాయకురాలు ఇందిరా గౌడ్, సీనియర్ నాయకులు విట్టల్, దాసు, బాబు గౌడ్, బ్రహ్మానంద చారి,మల్లేశ్ గౌడ్, పాపులు గౌడ్, జయకృష్ణ, మనోజ్, నాని, సాజిద్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## సమ్మక్క జాతరకు
# పటిష్టమైన బందోబస్త్

- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వొద్దు
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో సమ్మక్కసారలమ్మ జాతరలలో ఎలాంటి అవాం చనీయ సంఘ టనలు జరగకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రం గోదావరి బ్రిడ్జ్ వద్ద సమ్మక్క, సారలమ్మ జాతర ప్రదేశాలని పోలీస్ అధికారులతో సందర్శించారు. జాతర పరిసరాలు, ప్రాంగణం అంతా ఆయన తిరిగి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.సమ్మక్క సారల మ్మ గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ జాతర విశేషాలను స్థానికులను అధికారులు అడిగి తెలుసుకున్నా రు. ముఖ్యంగా భక్తుల భద్రత రక్షణ చర్యలతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. జాతరకు ఎంత మంది భక్తులు వచ్చేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతరప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీకెట్స్ నీ చెక్ చేయాలనీ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది కావున ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాటిని మరొక సారి తనిఖీ చేయాలనీ సూచించారు. సీసీ కెమెరా లను ఏర్పాటు, భక్తులు, ముఖ్యంగా మహిళల భద్రత, రక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకో వాలని, పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు. జాతర సందర్భంగా వాహనాలను పోలీసులు నిర్ణయించిన స్థలాల్లో పార్కింగ్ చేయాలని సూచించారు. సీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టెంపుల్ ఏ ఓ కాంతరెడ్డి, ఫౌండేషన్ బంగారి రాజయ్య, సింగరేణి శ్రీనివాస్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.6 కోట్లతో 565 ఇందిరా మహిళా శక్తి స్టాల్స్







### మంత్రి సీతక్క చొరవతో ఎస్‌హెచ్‌జి మహిళలకు లబ్ది

**ములుగు బ్యూరో, జనవరి 24, (జనంసాక్షి):** మహిళాభ్యున్నతికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. ప్రతి సందర్భాన్ని మహిళల ఆర్థిక చేకూర్పుకు అవకాశంగా మార్చాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంకల్పించారు.మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు అవసరమైన నిత్యావసర వస్తువులు,ఆహార పదార్థాలు విక్రయించుటకు ఇందిరా మహిళా శక్తి ద్వారా రూ.6 కోట్ల వ్యయంతో 565 షాపులను ప్రభుత్వం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 37 లొకేషన్లలో 27 రకాల వ్యాపారాలను మహిళలు నిర్వహించనున్నారు. అందులో మేడారం చుట్టుపక్కల ప్రాంతాల్లో 464 యూనిట్స్, మేడారం రాకపోకలు జరిగే మార్గంలో 63 యూనిట్స్ ఏర్పాటు చేశారు. మిగిలిన యూనిట్స్ ఇతర చోట్ల నెలకొల్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఎస్ఇఆర్పి బ్యాంకు లింకేజ్ రూ. 341.30 లక్షలతో 315 యూనిట్స్, ఎస్ఇఆర్పి సిఐఎఫ్ నిధులు రూ. 86.50 కోట్లతో 80 యూనిట్లు, స్త్రీనిధి రూ. 92 లక్షలతో 90 యూనిట్లు, మండల సమాఖ్య సిఐఎఫ్ రూ. 64 లక్షలతో 60 యూనిట్లు, గ్రామ సమాఖ్య నిధులు రూ. 19.50 లక్షలతో 20 యూనిట్లు ను ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్, ఉమెన్స్ అండ్ చిల్డ్ వెల్ఫేర్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చొరవతో మేడారం జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ద్వారా ఈ ప్రాంత సంఘాల మహిళలు లబ్ది పొందనున్నారు.
ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇప్ప పువ్వు లడ్డులు, మిల్లెట్ లడ్డులు, రాగి లడ్డులు, పల్లీ లడ్డులు విక్రయ స్టాల్స్,ఇప్ప నూనె,కోల్డ్ ప్రెస్ఆయిల్, కారం, పసుపు,మసాలా యూనిట్స్, రాగి జావ టిఫిన్,రొట్టెల యూనిట్, మిల్లెట్ షేక్, స్వీట్ కార్న్, పాప్ కార్న్,టీ స్టాల్స్,స్నాక్స్ స్టాల్స్, తెలంగాణ పిండి వంటలు, పచ్చళ్ళు, పూజా సామాగ్రి విక్రయ స్టాల్స్‌తో పాటు బేకరీ, బ్యాంబు చికెన్, చికెన్, క్లాత్ రెడీ మేడ్ డ్రెస్సెస్, గాజులు, బెల్లం, కొబ్బరికాయలు, పూలు, భోజన, అల్పాహర,కిరాణ జనరల్ స్టోర్, కూల్ డ్రింక్స్, పాలు, ఫాస్ట్ ఫుడ్, మొబైల్ ఫిష్ ఒ కర్రీ అవుట్ లెట్,కోళ్ల విక్రయ అవుట్ లెట్, కోడి గుడ్ల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికముగా అభివృద్ధి చెందనున్నాయి. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది.

## జెవి కాలనీలో అక్రమ నిర్మాణం
# స్లాబుల కూల్చివేత




**శేరిలింగంపల్లి, జనవరి 24 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి డివిజన్ పరిధి జెవి కాలనీలో శనివారం జిహెచ్ఎంసి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అక్రమ నిర్మాణం కూల్చివేతలను నిర్వహించారు. జెవి కాలనీ సర్వేనెంబర్ 99 లో గత కొంతకాలంగా ఎనిమిది వందల గజాల స్థలంలో డబుల్ రిజిస్ట్రేషన్ ముసుగులో రూపుదిద్దుకున్న స్టీల్ ప్లేస్ 7 అంతస్తుల అక్రమ నిర్మాణం విషయంలో అధికారులు తమ ఉదాసీనవైఖరికి స్వస్తి చెప్పి సిబ్బందితో తరలివచ్చి భవనం యొక్క పలు శ్లాబులను, భవనం గోడలను ధ్వంసం చేయడంతో పాటు కూల్చివేయడం జరిగింది.

**అక్రమ భవనాన్ని నేలమట్టం చేయాల్సిందే స్థానికుల డిమాండ్**
కాగా శేరిలింగంపల్లి సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల తీరుతెన్నులతో విసిగిపోయిన స్థానికులు శనివారం నిర్వహించిన కూల్చివేతల పట్ల నిరాసక్తతను వ్యక్తం చేయడంతోపాటు ఇది కేవలం కంటి తడుపు చర్యగా వారు అభివర్ణించారు. ఎనిమిది వందల గజాల ప్లాటును 2 వందల గజాల చొప్పున అక్రమ మార్గంలో డబుల్ రిజిస్ట్రేషన్ చేయించిన బిల్డరు భవనాన్ని మాత్రం కలిపి కట్టడం, అందులోనూ అనుమతి తీసుకున్న దానికంటే ఎన్నో అంతస్తులు అధికంగా నిర్మించడం కేవలం అధికారుల నిర్లక్ష్యంతోపాటు లోపాయి గారి ఒప్పందమే ప్రధాన కారణమని, మీడియా ఒత్తిళ్లు, కాలనీవాసుల ఆరోపణలమేరకే మొక్కుబడి కూల్చివేతలను చేపట్టడం జరిగిందని, అధికారులకు చిత్తశుద్ధి ఉంటే తప్పకుండా పూర్తి భవనాన్ని నేలమట్టం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.


సోమవారం
29 డిసెంబర్ 2025
జనంసాక్షి
www.janamsakshi.org
జెవి కాలనీ సర్వే నెంబర్ 99 అక్రమ నిర్మాణాన్ని కూల్చండి
శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం డిమాండ్!
జనంసాక్షి
29 Dec 2025 - Page 10
https://epaper.janamsakshi.org/clip/435086








## ప్రజాస్వామ్యంపై
# ముసురుకుంటున్న ఫాసిజం

- పాసింజంపై ఉదాసినతను పౌర సమాజ వదలాలి
- ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్

**ఖమ్మం, జనవరి 24, (జనంసాక్షి):** ప్రసిద్ధ రాజకీయ విశ్లేషకుడు పరకాల ప్రభాకర్ శనివారం ఖమ్మం పట్టణంలో పి డి ఎస్ యు 23వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహించిన సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశంలో పెరుగుతున్న ఫాసిజంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశం ప్రమాదకర దశలోకి అడుగుపెడు తోందని ఆయన హెచ్చరించారు. ఎర్రకోటపై త్రివర్ణ పతాకం ఇంకా ఎన్నాళ్లు ఎగురుతుందన్న ప్రశ్న ప్రజాస్వామ్యాన్ని నమ్మే ప్రతి ఒక్కరినీ కలవరపెడుతోందన్నారు. ఫాసిజం ఒక్కసారిగా ప్రజల్లోకి రాదని, ముందుగా మేధావులలోనే అది పాతుకుపోతుందని తెలిపారు.
ఫాసిజాన్ని బలపరిచే ప్రధాన వర్గాలుగా మేధావులు, విద్యార్థులే మారతారన్నది చరిత్ర స్పష్టంగా నిరూపించిందన్నారు. జర్మనీలో ఫాసిజం అధికారంలోకి వచ్చిన సమయంలో ఆ దేశంలో ప్రపంచంలోనే అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న వారిలో తొంభై శాతం మందికి పైగా నాజీ పార్టీ సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఆ కాలంలో నాజీ పార్టీ సభ్యత్వం ఎనభై లక్షలకు చేరిందని, కార్మిక సభ్యత్వం రెండు కోట్లకు పెరిగిందని వివరించారు. ఒక రాజకీయ శక్తి మొత్తం సమాజాన్ని ఎలా కబళించగలదో జర్మనీ చరిత్ర చెబుతోందన్నారు. నాజీ పార్టీ చేస్తున్నది తప్పు అని ప్రశ్నించిన పది లక్షల మందిని జైళ్లలో బంధించారని, నలభై వేల మందిని హతమార్చారని గుర్తు చేశారు. అత్యంత దుర్మార్గమైన విషయం ఏంటంటే నాజీ పార్టీకి ఫాసిజానికి అండగా నిలిచింది మేధావి వర్గమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించాల్సిన వారు మౌనం వహించారని, విజ్ఞానం ప్రజలను కాపాడాల్సిన బదులు నియంతృత్వానికి ఆయుధంగా మారిందన్నారు. నేటి పరిస్థితులు కూడా ఇదే దిశలో వెళ్తున్నాయన్న హెచ్చరికను ప్రజలు గమనించాలన్నారు. ఫాసిజం ఎప్పుడూ జాతీయత పేరుతో, భద్రత పేరుతో, క్రమశిక్షణ పేరుతో వస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని స్పష్టం చేశారు. ఈ సదస్సులో పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు కే పృథ్వీ కార్యదర్శి అనిల్ నరేందర్ నాయకులు అఖిల్ నరసింహారావు వెంకటేష్ లక్ష్మణ్ రాకేష్ నరేందర్ నరసింహారావు సాయి వెంకటేష్ సాయి కావ్య దీక్షిత అనూష తదితరులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకున్న మంత్రి పొన్నం

- నిలువెత్తు బంగారం సమర్పణ



**ములుగు బ్యూరో, జనవరి 24 (జనంసాక్షి):** సమ్మక్క-సారలమ్మ గద్దెలను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం దర్శించుకున్నారు. మంత్రి పొన్నం నేరుగా గద్దెలను దర్శించుకుని అమ్మవార్లకు దండం పెట్టుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇప్పటికే ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. తాజాగా మేడారం జాతర పరిసరాలకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు విడుదలయ్యాయి.

# నాంపల్లి ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

- తక్షణమే మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది
- భారీగా పొగ, మంటలు చెలరేగడంతో ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలోని రద్దీ ప్రాంతమైన నాంపల్లిలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక ఫర్నిచర్ షోరూమ్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తానికి వ్యాపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నాంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఒక నాలుగు అంతస్తుల కమర్షియల్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. భవనం కింద ఉన్న సెల్లార్‌లోని హోల్‌సేల్ ఫర్నిచర్ షాపులో మొదట మంటలు ప్రారంభమయ్యాయి. లోపల ఫర్నిచర్ సామాగ్రి అధికంగా ఉండటంతో మంటలు వేగంగా పై అంతస్తుల వరకు వ్యాపించాయి. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో జనం పరుగులు తీశారు. ప్రమాద సమయంలో భవనంలో ఇద్దరు నుండి నలుగురు పిల్లలు చిక్కుకున్నట్లు వార్తలు రావడంతో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. అయితే, అగ్నిమాపక సిబ్బంది రాకముందే స్థానిక యువకులు సాహసించి భవనంలోకి వెళ్లి పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. భవనంలోని మిగిలిన కుటుంబాలను , పక్కనే ఉన్న రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని నివాసితులను అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. మంటలను అదుపు చేసేందుకు నాలుగు ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే, భవనం ఇరుకైన సందులో ఉండటం, చుట్టూ సెట్‌బ్యాక్స్ లేకపోవడంతో అగ్నిమాపక యంత్రాలు లోపలికి వెళ్లడానికి వీలు పడలేదు. దీంతో సిబ్బంది పక్కనే ఉన్న భవనాల గోడలపైకి ఎక్కి ప్రాణాలకు తెగించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ప్రధాన రహదారిపైనే ఈ ప్రమాదం జరగడంతో నాంపల్లి నుంచి అబిడ్స్ వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పరిస్థితిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు వెంటనే వాహనాల రాకపోకలను ఇతర మార్గాల్లోకి మళ్లించారు. గంటల తరబడి శ్రమించిన అనంతరం అగ్నిమాపక సిబ్బంది మంటలను ప్రాథమికంగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం భారీగానే ఉన్నప్పటికీ, ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నగరంలోని ఇరుకైన ప్రాంతాల్లో అగ్నిమాపక నిబంధనలు పాటించకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# సాయిబాబాపై అనుచిత వ్యాఖ్యలు

- బిజెపి నేత మాధవీలతపై ఫిర్యాదు

**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** సినీనటి, ఏపీ బీజేపీ నేత మాధవిలతపై తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుకు శిరిడి సాయి భక్తుల ఐక్య వేదిక ఫిర్యాదు చేసింది. ఈ వ్యవహారంపై రామ చందర్ రావు మాట్లాడుతూ.. షిరిడి సాయి బాబాపై అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదని అన్నారు. మనోభావాలు దెబ్బ తీయడం సరికాదు.. బాబాపై వాఖ్యలకు బీజేపీకి సంబంధం లేదని తెలిపారు. సాయి బాబాపై చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మాధవీ లతకు సూచించారు. ఎవరు ఇలాంటి వాఖ్యలు చేసిన వారికి బీజేపీమద్దతు ఉండదు.. ఏకీభవించదని స్పష్టం చేశారు. ఎవరైనా సరే భక్తుల మనోభావాలు దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. సాయి బాబాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి శిరిడి సాయి బాబా ఐక్య వేదిక హెచ్చరికలు జారీ చేసింది. మంచికంటి ధనుంజయ,శిరిడి సాయి భక్త ఐక్య వేదిక అధ్యక్షుడు మాట్లాడుతూ.. సాయి బాబాపై లేనిపోని మాటలు మాట్లాడితే సహించేది లేదన్నారు. సాయి బాబాపై దుష్ప్రచారం చేస్తున్నారు. అది సరికాదు.. సాయి బాబా ఆలయంలో జరిగేవి హిందూ పూజలే.. ఇంకేదో పూజలు కాదన్నారు. హిందువులను విడదీసే కుట్రలు చేయకండి.. బాబాను, బాబా భక్తులను హేళన చేయకండి అని కోరారు.

# అన్నవరం ప్రసాదం బుట్టలో ఎలుకలు

- బాధ్యులైన ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై వేటు

**కాకినాడ, జనవరి 24 (జనంసాక్షి) :** అన్నవరం ప్రసాదం బుట్టలో ఎలుకల వ్యవహారంపై వచ్చిన ఆరోపణలపై స్పందించిన ఉన్నతాధికారులు ఈ వ్యవహారానికి సంబంధించి ఇద్దరు దేవస్థానం ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ప్రసాదం బుట్టలపై ఎలుకలు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు త్రిమూర్తులు, రాజు అనే ఇద్దరినీ విధుల నుంచి తొలగించారు. అంతేకాకుండా ప్రసాదం కౌంటర్లోకి ఎలుకలు చొరబడకుండా ఉండేందుకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు అధికారులు. కౌంటర్‌పై నుంచీ ఎలుకలు ప్రవేశించకుండా సీలింగ్ కూడా నిర్మించాలని నిర్ణయించారు. అన్నవరం దేవస్థానంలో భక్తులకు విక్రయించే ప్రసాదాల విషయమై ఇటీవల తీవ్ర కలకలం రేపింది. ప్రసాదాలు విక్రయించే బుట్టల్లో యథేచ్ఛగా ఎలుకలు తిరుగుతున్నా.. ఆలయ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోని పరిస్థితి ఉందని భక్తులు ఆరోపించారు.. ఇటీవల కొందరు భక్తులు అన్నవరం హైవేపై ప్రసాదాలు కొనుగోలు చేస్తూ.. ఈ విషయమై ప్రశ్నించగా సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రతిస్పందించారు. ఈ వ్యవహారంపై అధికారులు నష్ట నివారణ చర్యలు చేపట్టారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో హైదరాబాదీలు

- మయన్మార్-థాయి సరిహద్దుల్లో ముగ్గురు వ్యక్తులు
- వ్యవహారాన్ని విదేశాంగ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన అసద్



**హైదరాబాద్, జనవరి24 (జనంసాక్షి) :** విదేశాల్లో మంచి ఉద్యోగం ఇప్పిస్తామన్న సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి, హైదరాబాద్ కు చెందిన ముగ్గురు యువకులు థాయ్‌ల్యాండ్-మయన్మార్ సరిహద్దులో చిక్కుకుపోయారు. యువకుల్లో ఒకరు ఉస్మాన్‌నగర్‌కు చెందిన వారు కాగా మరో ఇద్దరు మౌలాలీ, బంజారాహిల్స్‌లకు చెందిన వారు. బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం.. ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని నమ్మించిన సైబర్ ముఠా.. వీరిని 15 రోజుల క్రితం థాయ్‌లాండ్‌కు రప్పించుకుంది. అక్కడకు వెళ్లిన తర్వాత ఉద్యోగం ఇవ్వకుండా, మయన్మార్ సరిహద్దుల్లోని నిర్బంధ శిబిరాల్లో ఉంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇదే విషయాన్ని బాధితులు తమ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బాధితుల్లో ఓ యువకుని తల్లి రెండు రోజుల క్రితం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి తన కుమారుడిని రక్షించాలని వేడుకుంది. దీనిపై స్పందించిన ఎంపీ.. విషయాన్ని విదేశాంగ మంత్రి జయశంకర్ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌తో పాటు దక్షిణ భారత దేశం నుంచి మొత్తం 16 మంది ఇలాగే సైబర్ మోసగాళ్లు చేతిలో మోసపోయి అక్కడే చిక్కుకున్నారని, వారందరనీ సురక్షితంగా భారత్‌కు రప్పించాలని కోరారు.

# బీసీల హక్కుల సాధనకు కలాలను పదును పెట్టాలి

- 'జననాయక', 'కర్పూరీ ఠాకూర' పుస్తకాల ఆవిష్కరణ సభలో బీసీ సాహితీవేత్తల ప్రతిజ్ఞ
- హైదరాబాద్‌లో బీసీ కవులు, రచయితల మహాసమ్మేళనం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఎన్నెన్నో మహోద్యమాలకు పాదువేసిన కొండా లక్ష్మణ్‌బాపూజీ జలదృశ్యం ప్రదేశం నుంచి బీసీల ఉద్యమకొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం సాక్షిగా బీసీ కవులు, రచయితలు, విద్యావేత్తలు బీసీల హక్కుల సాధన ఉద్యమానికి తమ కలాలను పదునెక్కిస్తామని ప్రతిజ్ఞ చేశారు. హైదరాబాద్‌లో త్వరలో బీసీ కవులు, రచయితల మహాసమ్మేళనాన్ని నిర్వహించి బీసీ సాహిత్య, సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని బీసీ సాహితీవేత్తలు నిర్ణయించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకు సాహిత్య, సాంస్కృతిక రంగం క్రియాశీలక పాత్ర పోషించాలని తీర్మానించారు. కర్పూరీ ఠాకూర్ 102వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై గల కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద శనివారం జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువడిన 'జననాయక' కర్పూరీ ఠాకూర్‌పై కవితా సంకలనం, 'జన నాయక్ కర్పూరీ ఠాకూర'పై వ్యాససంకలనం రెండు పుస్తకాలను రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్, లాల్‌నీల్ రూపకర్త, సామాజిక ఉద్యమకారుడు జి.రాములు ఆవిష్కరించారు.

**కర్పూరీ స్ఫూర్తిగా కవులు కదలాలి**
**- సంగిశెట్టి శ్రీనివాస్**

ప్రఖ్యాత సాహిత్య విమర్శకులు సంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జన నాయకుడు కర్పూరీ ఠాకూర్ జ్ఞాపకంలో కవితాసంకలనం వెలువరించడం సంతోషకరమన్నారు. ఉత్తరాది బీసీ నాయకులు, లాలుప్రసాద్ యాదవ్, ములాయిం సింగ్‌లను ఆధిపత్య కులవ్యవస్థ అవినీతి నాయకులుగా ముద్రవేసి తప్పుడు ప్రచారాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రథయాత్రను అడ్డుకున్నందువల్లనే లల్లూ, ములాయంలపై విషప్రచారం చేశారని తెలిపారు. దేశంలోని బీసీలందరూ ఒక్కటే అని తెలుగు సమాజం నినదిస్తుందని చెప్పారు.

**బీసీలు ప్రత్యామ్నాయ శక్తిని సృష్టించాలి**
**- రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్**

రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ బీసీల హక్కుల రిజర్వేషన్లు తొలిసారిగా అమలు చేయడం వల్లనే కర్పూరీ ఠాకూర్ పదవి కోల్పోవలసి వచ్చిందన్నారు. బీహార్ ప్రజల మనస్సుల్లో అట్టడుగు వర్గాల ప్రజల మదిలో కర్పూరీ మచ్చలేని నాయకుడిగా నిలిచిపోయార న్నారు. పదవికోసం తన ఆలోచనల్ని ఏనాడు మార్చుకోలేదన్నారు. తెలంగాణ సమాజంలో ప్రత్యామ్నాయం కోసం బీసీలు, ప్రగతిశీలవాదులంతా ఏకం కావాలన్నారు. ఒక విధాన ప్రాతిపదికన పనిచేస్తే బీసీలందర్నీ ఏకంచేయవచ్చునన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రగతిశీల శక్తులు పిడికిళ్ళు బిగిస్తే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని సృష్టించవచ్చునన్నారు.

బీసీల అభ్యున్నతికోసం అహర్నిషలు కృషి చేయడమే కాకుండా నిజాయితీగా, నిఖార్సుగా ధిక్కార గొంతుక వినిపించిన కర్పూరీ ఠాకూర్ స్ఫూర్తిగా బీసీ కవులు, రచయితలు కదలడం రేపటి బహుజన ఉద్యమానికి ఊపిరి అవుతుందన్నారు. కర్పూరీ ఠాకూర్ సేవలను, సామాజిక మార్పు కోసం ఆయన చేసిన కృషిపై ఒక రోజంతా ప్రత్యేక సెమినార్‌ను బీసీ రచయితలు ఏర్పాటు చేయాలన్నారు.

**బీసీయోధుల చరిత్రలను ఈ తరానికి చెప్పాలి**
**- జి.రాములు**

లాల్‌నీల్ సృష్టికర్త, సామాజిక ఉద్యమకారుడు జి.రాములు మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుల చరిత్రను వెలికితీసేందుకు బీసీ కవులు, రచయితలు కీలకపాత్ర పోషించాలన్నారు. బుద్ధుడు, ఫూలే, కబీరు, వేమన, పెరియార్, పోతులూరి, నారాయణగురు, కర్పూరీ ఠాకూర్‌ల జీవితాలను కొత్తతరంకు తెలియజేయాల్సిన బాధ్యత బీసీ కవులు, రచయితలపై ఉందని ఆయన పేర్కొన్నారు.

**బీసీల హక్కుల సాధనకై త్వరలో కవులు, రచయితల సమ్మేళనం**
**- జూలూరు గౌరీశంకర్**

జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ బీసీ కవులు, రచయితలు, కళాకారులు ముక్తకంఠంతో గర్జిస్తూ తమ హక్కుల కోసం సాగవలసిన సమయం ఆసన్నమైం దన్నారు. తెలంగాణ మహాసభకు సంబంధించిన కార్యాక్రమాలను, ఎన్నెన్నో అస్తిత్వ ఉద్యమాల చర్చలు జరిపిన ప్రదేశం, కేసీఆర్ తన డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి తెలంగాణ అస్తిత్వ జెండా ఎత్తిన ప్రదేశం జలదశ్యం ప్రాంగణంలోనే బీసీ సాహితీవేత్తలు ప్రతిజ్ఞ చేయడం బీసీ సాహిత్య ఉద్యమానికి మలుపు అవుతుందన్నారు. త్వరలోనే హైదరాబాద్ నగరంలో 33 జిల్లాల బీసీ కవులు, రచయితలతో మహాసమ్మేళనాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు.

**ఆడంబరాలు లేని అసమాన నేత**
**- వనపట్ల సుబ్బయ్య**

ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య మాట్లాడుతూ బుద్ధుడి పుట్టిన నేలలో మంగలి కులంలో జన్మించిన ఠాకూర్ దేశంలో తొలిసారిగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసారని తెలిపారు. ఆడంబరాలులేని సాధారణ జీవితం, అసమానతలులేని సమాజ స్థాపన కోసం కర్పూరీ జీవితాంతం కృషి చేసిన యోధుడని తెలిపారు.

**బీసీ మహిళారిజర్వేషన్లకై పోరాటం: జ్వలిత**

ప్రఖ్యాత రచయిత జ్వలిత మాట్లాడుతూ మేమెంతో మాకంత నినాదంతో విరివిగా సాహిత్య సృష్టి జరగాలన్నారు. బోధించడం, సమీకరించటం ద్వారా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. చట్టసభల్లో బీసీ మహిళలను రిజర్వేషన్లు ఇవ్వాలని తెలియజేశారు.

**ఎంబీసీలంతా ఏకం కావాలి**
**- రాపోలు సుదర్శన్**

అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాపోలు సుదర్శన్ మాట్లాడుతూ కర్పూరీ ఠాకూర్ సామాజిక వర్గానికి చెందిన మంగళి కులం నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకూ ఒక ఎమ్మెల్సీ కానీ ఒక ఎమ్మెల్యే కాని చట్టసభల్లోకి రాకపోవడం విచారకరమన్నారు. ఎంబీసీలంతా ఏకంకావాలన్నారు. ప్రధాన పార్టీల ఎంబీసీలు సీట్లు సంపాదించి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఎదగాలన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**బీసీ రాజకీయ ఉద్యమానికి దిశానిర్దేశం**
**- కటకం నర్సింహారావు**

బీసీ ఆలోచనావేదిక వ్యవస్థాపకులు కటకం నర్సింహారావు మాట్లాడుతూ ఠాకూర్‌పై కవితాస్వరాలు తేవటం బీసీ భావజాల వ్యాప్తి లో కీలక మలుపు అన్నారు. బీసీ రాజకీయ ఉద్యమానికి బీసీ కవులు, రచయి తలు, తమ భావజాలంతో దిశానిర్దేశం చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయ వాది జెల్లి సిద్ధయ్య, సాహిత్య విమర్శ కుడు హెచ్.రమేష్ బాబు, తెలంగాణ పబ్లికేషన్స్ అధినేత కోయ చంద్రమోహన్, రచయిత ఎదిరేపల్లి కాశన్న, అడ్వకేట్ అన్నభీమోజు నాగార్జునాచారి, కవులు, రచయి తలు బాణాల శ్రీనివాస్, షహబాజ్, రామ్‌దాస్, గం ధం బంగారు, జంపాల ప్రవీణ్, గింజల ర్యా మ్, విశ్వకర్మల ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ వైస్ ఛైర్మన్ మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పంటల ధర నిర్ణయాధికారం రైతులకు ఉండాలి

- మార్కెట్ లో మోసాల నియంత్రణ బాధ్యత ప్రభుత్వానిదే
- ఖర్చులు తగ్గించి అధిక ఉత్పత్తి సాధించాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి
- వ్యవసాయ శాఖ రిటైర్డ్ అధికారుల సంఘం రాష్ట్ర స్థాయి సదస్సు
- పాల్గొన్న రైతు, వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** పంట ధరల నిర్ణయ అధికారం రైతులకు ఉండాలని, మార్కెట్ లో మోసాల నియంత్రణ బాధ్యత ప్రభుత్వాలదేనని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన వ్యవసాయ శాఖ రిటైర్డ్ అధికారుల సంఘం రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎంత చేసిన తక్కువేనని, రైతుల సంక్షేమం కోసం ఇతోధికంగా ప్రభుత్వం చేయూతను అందించాలని పేర్కొన్నారు. వ్యవసాయం లాభసాటిగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని, దళారులు, వ్యాపారుల పాత్ర తగ్గాలని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో 68 లక్షల మంది రైతులు, 75 లక్షల కమతాలు ఉన్నాయని, ఖరీఫ్ సీజన్‌కు నెల రోజులు వ్యవసాయ శాఖ అధికారులు విధిగా భూసార పరీక్షలు చేసి రైతులకు సూచనలు చేయాలి. ఎరువులు ఏ మోతాధులో వాడాలి, ఏ పంటలు వేయాలి అన్న సూచనలు ఇవ్వాలి అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. భూమితోపాటు విత్తనం, నీరు ముఖ్యం అని అన్నారు. కొన్ని పంటలు కనుమరుగు అవుతున్నాయి. ఆముదం, చెరుకు, పసుపు, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి పంటల సాగు తగ్గుతున్నాయని చిన్నారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పత్తి ధర దారుణంగా పడిపోతోందని, కాటన్ టూ క్లోత్ పద్ధతి అవాలంభించాలని, వడ్ల నుంచి బియ్యం చేసి రైతులు లాభం గడించాలని, వ్యవసాయంలో పూర్వ వైభవం రావాలి అని అన్నారు. వ్యవసాయం అధికారి అటవీ అధికారి, మహిళా సంఘాలతో కలిసి చెట్లు పెంచాలన్నారు. విశ్రాంత వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, వారి సేవలు ప్రభుత్వం ఉపగించుకోవాలని చిన్నారెడ్డి అన్నారు. వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ విశ్రాంత అధికారులు తమ సూచనలు, సలహాలు ప్రభుత్వానికి ఇవ్వాలి. రాష్ట్రంలో పంటల మార్పిడి అవసరం. సాంప్రదాయ వ్యవసాయం అవసరమన్నారు. వ్యవసాయ రంగం గాడి తప్పుతోంది. విత్తనం రైతుహక్కు కోల్పోతు న్నారన్నారు. ఈ సదస్సులో వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ బొమిరెడ్డి కృపాకర్ రెడ్డి, రిటైర్డ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రంగారెడ్డి, రైతు కమిషన్ సభ్యులు గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి ఐటీ హబ్ నిర్మాణానికి టెండర్లు పిలిచిన ప్రభుత్వం**
**- హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి**

వనపర్తి పట్టణ శివారులోని నాగారం గ్రామంలో రూ. 11.35 కోట్ల వ్యయంతో ఐటీ హబ్ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలవడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఐటీ హబ్ నిర్మాణంతో వనపర్తి జిల్లా యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఆసక్తి ఉన్న వనపర్తి ప్రాంత ఔత్సాహకులు ఫిబ్రవరి 9వ తేదీలోగా టెండర్ బిడ్ లో పాల్గొని ఐటి హబ్ నిర్మాణానికి కృషి చేయాలని చిన్నారెడ్డి కోరారు.

# మావోయిస్టులకు ఆశ్రయం

- సోదాలు చేపట్టిన పోలీసులు

**నాగర్‌కర్నూల్, జనవరి 24 (జనంసాక్షి) :** అమ్రాబాద్ ప్రాంతంలో శనివారం పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. మావోయిస్టు సభ్యులకు ఆశ్రయం ఇచ్చినట్టు ఆరోపణల నేపథ్యంలో ప్రజా సంఘాల నాయకుల ఇళ్లలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో అడ్ల అంబయ్య, జక్క బాలయ్య నివాసాల్లో తనిఖీలు చేశారు. ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మావోయిస్టులకు షెల్టర్ ఇచ్చినట్టు పోలీసులకు నిఘా సమాచారం అందిన నేపథ్యంలో ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో సల్మాన్, ఆయన భార్య సుకుమ సహా మొత్తం ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు ఇంకా అధికారిక వివరాలు వెల్లడించాల్సి ఉంది. కాగా, ఈ సోదాల సమయంలో పోలీసులు కొన్ని డాక్యుమెంట్లు, మొబైల్ ఫోన్లు, సామాజిక సంఘాల సంబంధిత మెటీరియల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న వారిని విచారిస్తున్నారు. మావోయిస్టు కనెక్షన్లు, ఆర్థిక సహాయం, లాజిస్టిక్స్ సపోర్ట్ వంటి అంశాలపై పోలీసులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. అమ్రాబాద్ ప్రాంతం తెలంగాణలో మావోయిస్టు ప్రభావం ఉన్న ఏరియాల్లో ఒకటిగా పోలీసులు భావిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇక్కడ పోలీసులు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అప్రమత్తంగా ఉన్నాయి. ఈ దాడులు మావోయిస్టు నెట్‌వర్క్‌ను బలహీనపరచడానికి, సపోర్టర్లను గుర్తించడంలో భాగమేనని పోలీస్ అధికారులు అంటున్నారు. ఇవి సమీప భవిష్యత్ లోనూ కొనసాగుతాయని పోలీసులు చెబుతున్నారు. అయితే, ప్రజా సంఘాల నేతల్ని అదుపులోకి తీసుకున్నా.. వారి బంధువులు, సహచరులు ఇది రాజకీయ హింస, ప్రజా ఉద్యమాలపై దాడి అని ఆరోపిస్తున్నారు.



# నుమాయిష్‌కు రాకండి

- అగ్నిప్రమాదంతో సజ్జన్నార్ సూచన

**హైదరాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** నాంపల్లిలోని ఫర్నిచర్ షాపులో జరిగిన అగ్నిప్రమాదం కారణంగా నుమాయిష్ ను ఒకరోజు నాంపల్లి నుమాయిష్‌ను సందర్శకులు వాయిదా వేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. అగ్నిప్రమాదం కారణంగా ఘటనా ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిందని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సందర్శకులు తమ ఎగ్జిబిషన్ పర్యటనను ఆదివారానికి వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాంపల్లిలో బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. నాలుగు అంతస్తుల భవనంలో ఇద్దరు చిన్నారులతో సహా ఆరుగురు చిక్కుకున్నట్లు సమాచారం . ఫైరిరజన్లు రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గ్రౌండ్ ఫలోర్ నుంచి దట్టమైన పొగలు రావడంతో వారు బయటకు రాలేక పై అంతస్తుల్లోనే ఉండిపోయారు. జేసీబీలు, భారీ క్రేన్ల సహాయంతో భవనం పైభాగంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది.

# మార్బుల్స్ దింపుతుండగా ప్రమాదం

- ఇద్దరు కూలీల మృత్యువాత

**మహబూబాబాద్, జనవరి 24 (జనంసాక్షి) :** ట్రాలీ నుంచి మార్బుల్ స్టోన్స్ దించుతుండగా మీద పడి ఇద్దరు మృతి చెందారు. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం బంగ్లా తండాలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను బంగ్లా తండాకు చెందిన బోద తరుణ్ (25), ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం నెమలిపురి గ్రామానికి చెందిన ట్రాలీ డ్రైవర్ గుగులోత్ అవినాష్ (27)గా గుర్తించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం మార్బుల్ స్టోన్స్‌ను బంగ్లా తండాకు తీసుకువచ్చిన సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370